PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 207 | విజయవాడ, శనివారం 2 మార్చి 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 2 March 2024 | Rs

సిటీ◆

మున్సిపల్ వర్కర్ల వేతనం పెంపు

- జిఓ విడుదల
- అమలు తేదీని పేర్కొనలేదని సిఐటియు అనుబంధ సంఘం అభ్యంతరం

లోపలి పేజీలో..

తొలిరోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ పరీక్షలు తొలిరోజు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 10,52,221 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో జనరల్ విద్యార్థులు 4,89,714 మంది దరఖాస్తు చేసుకోగా, 4,67,002 మంది హాజరయ్యారు. వొకేషనల్‌కు 46,662 మంది దరఖాస్తు చేసుకోగా, 39,003 మంది హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,559 కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరిగింది. రాష్ట్రంలో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీసులు జరగలేదని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి సౌరబ్ గౌర్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

కృష్ణాజిల్లా పామర్రులో విద్యా దీవెన నిధుల నమూనా చెక్కును లబ్ధిదారులకు అందిస్తున్న ముఖ్యమంత్రి

చదువనే సంపదతో పిల్లలు ఎదగాలి

- చదువుల కోసం ఏ పేదవాడు అప్పులపాలు కాకూడదు
- 'జగనన్న విద్యా దీవెన' నిధుల విడుదల కార్యక్రమంలో సిఎం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

చదువు అనే సంపదతో ఆకాశమే హద్దుగా పేదింటి పిల్లలు ఎదగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. విద్యారంగంలో పెత్తందారులకు, పేదలకు మధ్య క్లాస్‌వార్ జరుగుతోందన్నారు. విద్యా రంగంలో మార్పులు తీసుకురాలేకపోతే కూలీల పిల్లలు కూలీలుగా, పేదల పిల్లలు పేదలుగానే మిగిలిపోయే ప్రమాదం ఉందన్నారు. పేద పిల్లల కోసమే జగన్నాథ రథం కదులుతోందన్నారు. కృష్ణా జిల్లా పామర్రులో 'జగనన్న విద్యాదీవెన' నిధులను శుక్రవారం సిఎం విడుదల చేశారు. రూ.708.68 కోట్ల నిధులను బటన్ నొక్కి పిల్లలు, తల్లుల జాయింట్ ఖాతాల్లోకి వేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో పెద్ద చదువులు చదువుతున్న 9,44,666 మంది విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజులు కడుతోంది. ఏ పేదవాడూ చదువుల కోసం అప్పులపాలు కాకూడదని మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్‌సిలతో పాటు మిగిలిన సామాజిక వర్గాల వారిని కూడా ఈ పథకానికి అర్హులుగా చేసేందుకు ఆదాయ పరిమితిని రూ.రెండు లక్షల వరకు పెంచాం. దీంతో లబ్ధిదారుల సంఖ్య పెరిగింది. 93 శాతం మందికి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా మంచి చేయగలుగుతున్నాం' అని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 57 నెలలుగా విద్యాదీవెన, వసతి దీవెన అందిస్తున్నామన్నారు. ఒక్క విద్యారంగంలో గత ఐదేళ్లలో రూ.73 వేల కోట్లు వెచ్చించామని తెలిపారు. పేదరికం నుంచి బయటికి రావడానికి చదువొక్కటే అస్త్రమని నమ్మి మానవ వనరులపై పెట్టుబడి పెడుతున్నామన్నారు. తమ ప్రభుత్వం చేసిన మార్పుల వల్ల విద్యావిధానంలో ఎలాంటి ఫలితాలు వస్తాయో ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. పిల్లలకు మంచి భవిష్యత్తు ఉండేలా పోటీ ప్రపంచంలో నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించి ఒకటో తరగతి నుంచే కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలను ప్రక్షాళన చేశామన్నారు. ఇంగ్లీష్ మీడియంతో పాటు సిబిఎస్ఇ, ఐబి సిలబస్ తీసుకువచ్చామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీరుగార్చారని, కార్పొరేట్ సంస్థలైన నారాయణ, చైతన్యలను పోషించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా మంత్రి జోగి రమేష్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

ఒపిఎస్ అమలుచేయకుంటే మే 1 నుంచి రైళ్ల బంద్

- రైల్వే యూనియన్ల ఐక్యవేదిక హెచ్చరిక

న్యూఢిల్లీ : పాత పెన్షన్ పథకం (ఒపిఎస్)ను పునరుద్ధరించకపోతే మే 1 నుంచి అన్ని రైళ్ల సర్వీసులనూ నిలిపివేస్తామని వివిధ రైల్వే ఉద్యోగుల, కార్మికుల సంఘాల ఐక్య వేదిక జాయింట్ ఫోరం ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (జెఎఫ్ఆర్ఒపిఎస్) హెచ్చరించింది. 'నూతన పెన్షన్ స్కీమ్ (ఎన్‌పిఎస్) స్థానంలో 'నిర్వచించబడిన హామీతో కూడిన పాత పెన్షన్ స్కీమ్'ను పునరుద్ధరించాలని మేము ఎంతో కాలంగా కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దీంతో ఇప్పుడు ప్రత్యక్ష చర్యకు దిగడం మినహా మరో మార్గం లేదు' అని జెఎఫ్ఆర్ఒపిఎస్ కన్వీనర్, ఆల్ ఇండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శివ గోపాల్ మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. 'జెఎఫ్ఆర్ఒపిఎస్ ఆధ్వర్యాన వివిధ ఫెడరేషన్ల ప్రతినిధులు సంయుక్తంగా ఈ నెల 19న అధికారికంగా రైల్వే మంత్రిత్వ శాఖకు సమ్మె నోటీసు అందజేస్తారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన మేడే నాటి నుంచి దేశవ్యాప్త సమ్మెకు వెళ్తామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని అన్నారు.

ఈ సమ్మెలో రైల్వే ఉద్యోగులు, కార్మికులతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాల ఉద్యోగులు, సంఘాలు కూడా పాల్గొంటాయని మిశ్రా తెలిపారు. సమ్మె నోటీసును ఇవ్వడానికి అన్ని రాజ్యాంగ సంస్థలు తగు చర్యలు తీసుకోవాలని, అన్ని రకాల సన్నాహాలు చేయాలని జెఎఫ్ఆర్ఒపిఎస్ కోరింది. ఒపిఎస్ కార్మికుల ప్రయోజనాల కోసం ఉద్దేశించిందని, నూతన పెన్షన్ పథకం ఉద్యోగుల, కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోదని మిశ్రా విమర్శించారు.

తిరుపతి న్యాయ సాధన సభలో సంఘీభావం ప్రకటిస్తున్న కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ఆప్ అధినేతలు

కాంగ్రెస్‌తోనే 'హోదా'

- రాహుల్ తొలి సంతకం దానిపైనే
- తిరుపతి న్యాయసాధన సభలో వైఎస్ షర్మిల
- బిజెపిని, దానికి మద్దతిచ్చే వారిని ఓడించాలి: నారాయణ
- మోడీ, బాబు, జగన్, పవన్‌లతో పోరాడాలి : గఫూర్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా ఇస్తుందని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించారు. తిరుపతి ఎస్ వి మైదానంలో శుక్రవారం న్యాయ సాధన సభలో షర్మిల మాట్లాడుతూ రాహుల్ గాంధీ తొలి సంతకం ప్రత్యేక హోదా ఫైలుపైనే చేస్తారని చెప్పారు. ప్రత్యేక హోదా రాష్ట్ర ప్రజల హక్కు అని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కానీ, ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడుకానీ హోదా కోసం నామమాత్రపు పోరాటం కూడా చేయలేదని చెప్పారు. 'ప్రత్యేక హోదా కోసం పోరాడే వాళ్లు కావాలా? తాకట్టు పెట్టే వాళ్లు కావాలా?' అని ప్రశ్నించారు. ప్రత్యేకహోదా విషయంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిలో ఉందన్నారు. 'ప్రధాని మోడీ రాష్ట్ర విభజన సందర్భంగా ఇదే తిరుపతిలో ఏడుకొండలవాడి సాక్షిగా విభజన చట్టం హామీలను అమలు చేస్తామని, ప్రత్యేకహోదా ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేశారు. మోడీని కేడీ అనక ఇంకేమనాలి' అని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ఢిల్లీని తలపించే రాజధానిని తీసుకొస్తానని, రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం పూర్తి, గోదావరి జిల్లాలో పెట్రోల్, కెమికల్ యూనివర్సిటీ, కడపకు ఉక్కు పరిశ్రమ తీసుకువస్తామని 2014లో ఇదే స్టేడియంలో మోడీ ఇచ్చిన హామీలను ఆమె గుర్తుచేశారు. ఆ హామీలన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. ఆంధ్రాలో బిజెపికి ఒక ఎమ్మెల్యే, ఒక ఎంపి స్థానం కూడా లేదని, అయినా రాజ్యమేలుతోందన్నారు. మోడికి జగనన్న, చంద్రబాబు బానిసలుగా మారిపోవడం వల్లే ఆంధ్రరాష్ట్ర ప్రజలకు ఈ గతి పట్టిందన్నారు. జగనన్న మూడు రాజధానులంటూ నాటకాలాడుతున్నారని, ఒక్క రాజధానినైనా అభివృద్ధి చేశారా? అని ప్రశ్నించారు. ఉత్తరఖాండ్‌కు ప్రత్యేక హోదా రావడంతో రెండువేల పరిశ్రమలు వచ్చాయని, అక్కడి యువతకు ఆర్థిక భరోసా లభించిందని తెలిపారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి సచిన్ పైలెట్ మాట్లాడుతూ.. సంపన్నుల కోసమే మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని, ఎస్‌సి, ఎస్‌టిలకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. ప్రత్యేక హోదా కోసం ఢిల్లీలో చంద్రబాబుగాని, జగన్ గాని ఆందోళనలు చేసిన సందర్భాలు లేవని విమర్శించారు. కర్ణాటక, కేరళ ముఖ్యమంత్రులు ఆ రాష్ట్రాలకు కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం ఆందోళనలు చేసిన ఘటనలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆంధ్రాకు ప్రత్యేక హోదా ఇస్తామన్నారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ మాట్లాడుతూ, టిడిపి పాలనలో అమరావతి రాజధాని ఏర్పాటు సందర్భంగా మోడీ రూ. పదివేల కోట్లు ఇస్తారని అందరూ ఊహించారని, అయితే మట్టి, నీళ్లు మోహం మీద కొట్టారన్నారు. బిజెపితో పాటు దానికి మద్దతిచ్చే వారినీ రాష్ట్రంలో ఓడించాలని చెప్పారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ మాట్లాడుతూ.. ప్రత్యేక హోదా కోసం నికరంగా నిలబడిన పార్టీ సిపిఎం అని అన్నారు. ప్రత్యేక హోదా సాధించాలని కాంగ్రెస్ చేస్తున్న న్యాయ సాధన పోరాటం విజయవంతం కావాలని కాంక్షించారు. 25 ఎంపిలను ఇస్తే ప్రత్యేక హోదాపై కేంద్రాన్ని నిలదీస్తామన్న జగన్‌మోహన్‌రెడ్డి, ఢిల్లీ వెళ్లి మోడీ కాళ్లు పట్టుకుంటున్నారని విమర్శించారు. కేంద్రంలోని మోడీతోనూ, రాష్ట్రంలోని బాబు, జగన్, పవన్‌తోనూ ఆంధ్రప్రజలు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మోడీ హఠావో పిలుపుతో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ఆప్ పార్టీలు పనిచేస్తున్నాయన్నారు. ఆప్ జాతీయ నాయకులు మణి నాయుడు మాట్లాడుతూ.. ప్రత్యేక హోదా కోసం చేసే పోరాటంలో తమ పార్టీ సైతం భాగస్వామ్యం అవుతుందన్నారు. ఈ బహిరంగసభలో కేంద్ర మాజీ మంత్రులు చింతామోహన్, జేడీ శీలం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గిడుగు రుద్రరాజు, కెవిపి రామచంద్రరావు, ఎన్.రఘువీరారెడ్డి, తులసిరెడ్డి, కాంగ్రెస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, చిత్తూరు జిల్లా అధ్యక్షులు భాస్కర్, సిపిఎం చిత్తూరు, తిరుపతి జిల్లా కార్యదర్శులు వాడా గంగరాజు, వందవాసి నాగరాజు, సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళి పాల్గొన్నారు.

కదురువేలు

యశ్వంత్

కృష్ణపట్నం పోర్టులో విషాదం

- ఊపిరాడక ఇద్దరు కార్మికులు మృతి

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం కృష్ణపట్నం పోర్టులో శుక్రవారం ఇద్దరు కార్మికులు మరణించారు. నెల్లూరుకు చెందిన కదురువేలు (34), యశ్వంత్‌కుమార్ (22) శుక్రవారం ఉదయం పోర్టులోని ఇండోనేషియాకు చెందిన బొగ్గునౌక ట్యాంకర్‌ను శుభ్రం చేసేందుకు ట్యాంకులోకి దిగారు. అయితే కొద్దిసేపటికే ఆక్సిజన్ అందక వారు అపస్మారక స్థితికి చేరుకున్నారు. గమనించిన సహచర కార్మికులు ట్యాంకులోకి దిగి చూడగ వారు అచేతనంగా పడి ఉన్నారు. వెంటనే వారిని నెల్లూరులోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే వారు చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు గోగుల శ్రీనివాసులు, గడ్డం అంకయ్య డిమాండ్ చేశారు.

హసన్ ఇల్లు కూల్చివేత దారుణం

- డిడిఎ అవినీతికి, అధికార దుర్వినియోగానికి నిదర్శనం
- బాధిత కుటుంబానికి బృందాకరత్ పరామర్శ

ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారుల కూల్చివేసిన హసన్ ఇల్లు

హసన్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బృందాకరత్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం శుక్రవారం ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ (డిడిఎ) కూల్చివేసిన 'ర్యాట్ హోల్ మైనర్ల బృందం నాయకుడు వకీల్ హసన్ ఇంటిని సందర్శించి కలుసుకుని ఆయన కుటుంబానికి సంఘీభావం తెలిపింది. డిడిఎ చర్యను బృందాకరత్ తీవ్రంగా ఖండించారు. కచ్చా కాలనీలో వేలాది ఇళ్లు ఉన్నాయి, అయితే ఉత్తరాఖండ్‌లో 41 మంది మైనర్లను రక్షించడంలో వీరోచిత పాత్ర పోషించిన వకీల్ హసన్ ఇంటిని మాత్రమే కూల్చివేశారు. ఈ చర్య డిడిఎ నిర్లక్ష్యానికి, అవినీతికి ఒక తిరుగులేని నిదర్శనం. డిడిఎ కేంద్ర ప్రభుత్వం కింద పనిచేస్తుంది. లెఫ్టినెంట్ గవర్నర్ దీనికి చైర్మన్. అందరి అభివృద్ధి గురించి మోడీ ప్రభుత్వం చెప్పే మాటలు ఎంత బూటకమో ఈ ఉదంతం తెలియజేస్తోంది. బిజెపి రాజకీయాలు, విధానాలు పేదలకు, దళితులకు, మైనారిటీలకు వ్యతిరేకం. నిరుపేదలకు ఇళ్లు ఇవ్వడానికి బదులు వారి ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేయడంలో మోడీ ప్రభుత్వం ఎక్కువ ఆనందం పొందుతున్నట్టుంది" అని ఆమె విమర్శించారు. "కూల్చివేసిన చోటే వకీల్ హసన్‌కు ఇల్లు తిరిగి నిర్మించి ఇవ్వాలని సిపిఎం ఢిల్లీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. నిర్మాణం పూర్తయ్యేవరకు ఆయన బస చేసేందుకు తక్షణమే ఏర్పాట్లు చేయాలని కోరింది. ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా లక్షలాది మంది పేదలను తొలగించే చర్యలను డిడిఎ తక్షణమే విడనాడాలని కోరింది.

వకీల్ హసన్‌కు, ఆయన కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు వారికి మిగతా 7లో

తెలుగు రాష్ట్రాలకు వడగాల్పుల ముప్పు

- కర్ణాటక, తమిళనాడు, కేరళలోనూ ఉధృతి
- ఈ నెల నుంచే అప్రమత్తంగా ఉండాలి : వాతావరణ శాఖ



న్యూఢిల్లీ : తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణ భారతదేశమంతా మార్చి నెలలో అధిక ఉష్ణోగ్రతలతో పాటు, వడగాడ్పుల బారిన పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఐఎండి డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్రో శుక్రవారం ఆన్‌లైన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. రానున్న మూడు, నాలుగు రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వడగాల్పుల ప్రభావం కనపడే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఆ తరువాత రెండు మూడు రోజుల్లో తమిళనాడు, కర్నాటకలకు విస్తరిస్తాయని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. కేరళలో ఇప్పటికే తీవ్ర ఉక్కపోత వాతావరణం నెలకొని ఉందని, ఇది కొనసాగుతుందని, వడగాల్పుల ప్రభావం కూడా ఉంటుందని ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. మహారాష్ట్ర, ఒడిషాలలో కూడా వడగాల్పుల ప్రభావం ఉంటుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వడగాల్పుల ప్రభావం మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే తీవ్రంగా ఉండే అవకాశం ఉందని మరో ప్రశ్నకు జవాబుగా చెప్పారు. ఈ రెండు రాష్ట్రాల్లో మార్చి నెలలోనే 40 సెల్సియస్ డిగ్రీలను దాటి ఉష్ణో గ్రత నమోదయ్యే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మార్చి నెల తరువాత ఎల్‌నినో ప్రభావం తగ్గడం కారణంగా వడగాల్పుల తీవ్రత తగ్గే అవకాశం ఉందని, ఉష్ణోగ్రతలు కూడా కొంత తగ్గుతాయని అంచనా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. అయితే, వివిధ ప్రైవేటు వాతావరణ పరిశోధన సంస్థలు మాత్రం మే నెలాఖరు వరకు వడగాల్పులు, అధిక ఉష్ణోగ్రతలు కొనసాగే అవకాశం ఉన్నాయని అంచనా వేశారు.

రెండో అర్ధభాగంలో లా-నినా

మార్చిలోనే ఎల్-నినో పరిస్థితులు బలహీనమవుతాయని, సంవత్సరం రెండో అర్ధభాగంలో లా-నినా నెలకొంటుందని చెప్పారు. ఫలితంగా వర్షాలు బాగా కురియవచ్చునిమృత్యుంజయ్ మహాపాత్రో తెలిపారు.

సాగర్ కుడికాలువకు నీళ్లు

- రోజుకు 6వేల క్యూసెక్కులు చొప్పున విడుదల

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

తాగునీటి అవసరాల నిమిత్తం నాగార్జునసాగర్ కుడి కాలువకు కెఆర్ఎంబి అధికారులు శుక్రవారం నీటిని విడుదల చేశారు. సాగర్ జలాశయం నుంచి రోజుకు ఆరు వేల క్యూసెక్కుల చొప్పున తొమ్మిది రోజులు నీటిని విడుదల చేయనున్నట్టు అధికారులు తెలిపారు. తొమ్మిది రోజుల వ్యవధిలో మొత్తం మూడు టిఎంసిల నీటిని దిగువకు విడుదల చేయనున్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో చెరువులకు నీటి సదుపాయం కల్పించేందుకు తొలి విడతగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం సాగర్ ఆయకట్టు పరిధిలో పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోని దాదాపు రెండున్నర లక్షల ఎకరాల్లో మిర్చి పంటకు ఒక తడి నీటి అవసరం ఉంది. అయినా సాగునీటికి నీరు ఇవ్వలేమని చెబుతున్నారు. చెరువులకు నీరు అవసరమని ప్రభుత్వం చేసిన విజ్ఞాపన మేరకు కెఆర్ఎంబి పరిమితంగా నీటి విడుదలకు అంగీకారం తెలిపింది.

న్యాయ పోరాటం కొనసాగిస్తా

- వివేకా కుమార్తె సునీతా నర్రెడ్డి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో : 'నాది న్యాయ పోరాటం. అది కొనసాగుతుంది' అని మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీతా నర్రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తన సోదరుడు వైఎస్ జగన్‌కు, వైసిపికి ఓటు వేయొద్దని కోరారు. తన అనుకునే వాళ్లకు కాకుండా అందరికీ సహాయం చేసే వాళ్లకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. తాను ఎక్కడికి వెళ్లినా వివేకా హత్య కేసు గురించి అడుగుతున్నారని, ఈ పోరాటంలో అండగా నిలిచిన టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్, ఎంపి రఘురామ కృష్ణరాజుకు ధన్యవాదాలని అన్నారు. 'వివేకా కేసు విచారణలో అందరి సహకారం కావాలి. రాష్ట్ర ప్రజల మద్దతు, తీర్పు నాకు అవసరం. సాధారణంగా హత్య కేసు 4, 5 రోజుల్లో తేలితే, మా నాన్న హత్య కేసు దర్యాప్తు ఏళ్ల తరబడి కొనసాగుతోంది. ఈ కేసులో ప్రమేయం ఉన్న భాస్కర్‌రెడ్డి, అవినాష్ రెడ్డిలను జగన్ రక్షిస్తున్నారు. తిరిగి మాపైనే కేసులు పెడుతున్నారు. షర్మిల నాకు మొదటి నుంచి అండగా నిలిచారు. దస్తగిరి తనను ప్రలోభ పెట్టడానికి ప్రయత్నం చేశారని చెపుతున్నారు. దీన్ని కోర్టులు పరిగణనలోకి తీసుకోవాలి. సిబిఐ మీద తీవ్రమైన ప్రభావం ఉంది. జాతీయ మీడియాపై కూడా ఎంత ప్రభావం ఉందో ఇక్కడ చూస్తే అర్థమవుతుంది. ఈ కేసులో ఎంపి విజయసాయిని సిబిఐ ఎందుకు విచారణ చేయడం లేదు?' అని సునీత ప్రశ్నించారు.

ఉద్రిక్తంగా 'హోదా' నిరసన

- సిఎం ఇంటి ముట్టడిని అడ్డుకున్న పోలీసులు
- చలసాని, లక్ష్మీనారాయణ అరెస్టు
- విద్యార్థి, యువజన నేతలు నిర్బంధం

అరెస్టు అనంతరం మంగళగిరి పోలీసు స్టేషన్‌లో ఆందోళన కొనసాగిస్తున్న చలసాని, లక్ష్మీ నారాయణ తదిరులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రత్యేకహోదా సాధనలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం, ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి యువజన సంఘాలు, ప్రత్యేకహోదా సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన నిరసన కార్యక్రమం ఉద్రిక్తంగా సాగింది. కార్యక్రమంలో భాగంగా సిఎం ఇంటి ముట్టడికి బయలుదేరిన వారిని పోలీసులు ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు. ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు వి.వి.లక్ష్మీనారాయణ, రాము తదితరులు కుంచనపల్లి నుండి సిఎం ఇంటికెళ్లే మార్గంలో పోలీసు ఔట్‌పోస్టు వద్దకు చేరుకున్నారు. అక్కడ భద్రతా సిబ్బంది వారిని అడ్డుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాయకులు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. అప్పటికే పెద్దఎత్తున మోహరించిన పోలీసులు వారిని అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా లక్ష్మీనారాయణ తదితరులు ప్రతిఘటించారు. స్వల్పతోపులాట అనంతరం వారిని పోలీసులు అరెస్టు చేసి మంగళగిరి పోలీసుస్టేషన్‌కు తరలించారు. విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఉన్నారనే ఉద్దేశంతో హనుమాన్‌పేటలోని దాసరిభవన్ వద్ద పోలీసులు మోహరించి నాయకులను బయటకు రానీయకుండా అడ్డుకున్నారు. అయినా వారు తోసుకుని బయటకురావడంతో అక్కడే పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి వ్యానుల్లో వేర్వేరు ప్రాంతాలకు తరలించారు.గురువారం రాత్రి నుండే పలువురు నాయకులు, కార్యకర్తలను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణను గృహ నిర్బంధంలో ఉంచారు. సిఎం ఇంటి ముట్టడి పిలుపునేపథ్యంలో తాడేపల్లి, కుంచనపల్లి, వారధి, మణిపాల్ ఆస్పత్రి, పాత చెక్‌పోస్టు ప్రాంతాల్లో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మంగళగిరి పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లిన అనంతరం లక్ష్మీనారాయణ తదితరులు ప్రభుత్వ తీరును నిరసిస్తూ పోలీసు స్టేషన్ పరిసరాల్లో చెత్తను ఎత్తేశారు. ప్రభుత్వం పోలీసులతో దౌర్జన్యం చేయిస్తే తాము గాంధీగిరీ చేస్తామని లక్ష్మీనారాయణ ప్రకటించారు. దాసరిభవన్ వద్ద అరెస్టు చేసిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈశ్వరయ్య, ఎఐవైఎఫ్ నాయకులు పరుచూరి రాజేంద్ర, జాన్సన్‌బాబు, మిగతా 7లో

మంగళగిరికి లావణ్య

- మళ్లీ మారిన వైసిపి ఇన్‌ఛార్జి
- నెల్లూరు లోక్‌సభ స్థానానికి విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మంగళగిరి అసెంబ్లీ స్థానానికి ఇన్‌చార్జిని వైసిపి మరోమారు మార్చింది. శుక్రవారం రాత్రి విడుదల చేసిన తొమ్మిదవ జాబితాలో మురుగుడు లావణ్య పేరును తాజాగా ప్రకటించింది. ఈ నియోజవర్గపు ఇన్‌చార్జిని వైసిపి మార్చడం ఇది మూడోసారి. ఈ నిర్ణయంతో ప్రస్తుతం ఇన్‌ఛార్జిగా ఉన్న గంజి చిరంజీవికి షాక్ ఇచ్చినట్టైంది. ఆయన స్థానంలో ఎంఎల్‌సి మురుగుడు హనుమంతరావు కోడలు, మాజీ ఎంఎల్‌ఎ కాండ్రు కమల కుమార్తె యైన మురుగుడు లావణ్యను తాజా ఇన్‌ఛార్జిగా నియమించారు. శుక్రవారం మధ్యాహ్నం మురుగుడు హనుమంతరావు, కాండ్రు కమలతో పాటు ఎంఎల్‌ఎ ఆర్‌కెలతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమైనారు. ఈ సమావేశంలో మురుగుడు హనుమంతరావు కుమారుడు సత్యం, కోడలు లావణ్య కూడా పాల్గొన్నారు. ఈ భేటీలోనే లావణ్యను ఇన్‌ఛార్జిగా ప్రకటించాలని నిర్ణయించినట్లు సమాచారం. కీలకమైన ఈ సమావేశానికి గంజి చిరంజీవి గైర్హాజరయ్యారు. మంగళగిరి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ లోకేశ్‌ను అభ్యర్థిగా ప్రకటించిన సంగతి తెలిసిందే. వైసిపికి ప్రతిష్టగా మారిన నెల్లూరు లోక్‌సభ స్థానానికి ఇన్‌ఛార్జిగా విజయసాయిరెడ్డిని నియమిస్తున్నట్లు తాజా జాబితాలో పేర్కొన్నారు. గత ఈ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో వైసిపి గెలుపొందింది. ఆ ఎంఎల్‌ఎల్లో పలువురు తిరుగుబాటు బావుటా ఎగురవేయడంతో వైసిపి అధిష్టానం ఇక్కడి ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కర్నూలు అసెంబ్లీ స్థానానికి ఎఎండి ఇంతియాజ్‌ను ఇన్‌ఛార్జిగా ప్రకటించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

షార్ కాంట్రాక్టర్ ఆత్మహత్య

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట షార్ కాంట్రాక్టర్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. రాజమండ్రికి చెందిన కాంట్రాక్టర్ నాగేశ్వరావు శ్రీహరికోటలోని షార్ కేంద్రంలో 30 సంవత్సరములుగా కాంట్రాక్టర్‌గా పని చేస్తున్నారు. శుక్రవారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులే కారణమని తెలుస్తోంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెగ్యులరైజ్ చేయాలి

- సిఎస్‌కు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ జెఎసి వినతి
- రేపు విశాఖలో మహాగర్జన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, పథకాలు, సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి ఇతర సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ కాంట్రా క్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్, టీచర్స్ అండ్ వర్కర్స్ జెఎసి కోరింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డికి జెఎసి ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, కో-ఛైర్మన్ బి కాంతారావు, కోశాధికారి డి దయామణి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఆప్కాస్‌తో సహా అన్ని శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, సొసైటీ, యూనివర్సిటీ, టిటిడిలోని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు చేయాలని కోరారు. సమగ్రశిక్ష, నేషనల్ హెల్త్ మిషన్, ఉపాధి హామీ, వెలుగు, అర్బన్ హెల్త్ (యుపిహెచ్‌సి), 104, 108, ఆరోగ్యశ్రీ, ఆరోగ్యమిత్ర, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్‌టిఇపి, ఆయూష్, మెప్మా, ఎపిశాక్స్, ఎన్‌ఎంహెచ్‌పి, ఆర్‌బిఎస్‌కె, కెజిబివి తదితర ప్రభుత్వ పథకాల్లోని కాంట్రాక్టు, పార్ట్‌టైం, అవుట్‌సోర్సింగ్, గెస్ట్, కంటింజెంట్, డైలీవేజ్ తదితర అన్ని కేడర్ల ఉద్యోగులకు ఎంటిఎస్, టైమ్‌స్కేల్, డిఎ సౌకర్యం, పిఎఫ్, ఇఎస్‌ఐ, సంక్షేమ పథకాలు, ఆరోగ్యబీమా, హెచ్‌ఆర్ పాలసీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని కోరారు. 2014 జూన్ నాటి నుంచి సర్వీసులో ఉన్న 10,177 మందికి ఎన్నికల నోటిఫికేషన్ లోగా రెగ్యులరైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. రెగ్యులరైజ్ విధానంపై నిర్దిష్ట విధానాన్ని ప్రకటించాలని, సర్వీసు కాలాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఆయూష్, మీసేవ, సాండ్ పాలసీల్లో అక్రమంగా తొలగించిన కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందర్నీ విధుల్లో కొనసాగిస్తూ ఉత్తర్వులివ్వాలని కోరారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 3న విశాఖలో మహాగర్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

మున్సిపల్ వర్కర్ల వేతనం పెంపు

- జిఓ విడుదల
- అమలు తేదీని పేర్కొనలేదని సిఐటియు అనుబంధ సంఘం అభ్యంతరం
- మున్సిపల్ కార్మిక సంఘాలతో ప్రభుత్వం సమావేశం

వెలగపూడిలోని సచివాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు తదితరులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా శానిటేషన్, క్లీనర్స్, మలేరియా, పార్కులు, శానిటరీ వర్కర్లు, సిల్ట్ వర్కర్లు (క్లీన్ ఎన్విరాన్‌మెంట్ వర్కర్స్)కు వేతనం పెంపునకు సంబంధించిన జిఓను ప్రభుత్వం శుక్రవారం కార్మిక సంఘాల నాయకులకు అందజేసింది. దీనికోసం సమ్మెలో పాల్గొన్న మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులతో ప్రభుత్వం వెలగపూడి సెక్రటేరియట్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసింది. దీనికి ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులు బి సోమయ్య, రాష్ట్ర కార్యదర్శులు ముత్యాలరావు, నూకరాజు, శివలక్ష్మి, ఎఐటియుసి అనుబంధ సంఘం నాయకులు సుబ్బారాయుడు, మాల్యాద్రి, స్వతంత్ర సంఘం నాయకులు సోమి శంకర్రావు, ఇ మధుబాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వేతనాలకు సంబంధించిన జిఓ 36ను యూనియన్ నాయకులు ఉమామహేశ్వరరావు తదితరులకు అందజేశారు. జిఓ ప్రకారం రూ.21 వేలు, రూ.24,500 వేతనాలు ఇవ్వనున్నారు.

అయితే జిఓ జారీచేసినా దాని అమలుకు సంబంధించిన తేదీ లేకపోవడంతో సిఐటియు అనుబంధ సంఘం నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సమ్మె నేపథ్యంలో నిర్వహించిన చర్చల్లో మంత్రులు పెంచిన వేతనాలు 2024 జనవరి నుండి అమలు చేస్తామని చెప్పారని, తేదీని జిఓలో పొందుపరచలేదని అధికారుల దృష్టికి ఉమామహేశ్వరరావు తీసుకెళ్లారు. అలాగే సమ్మె కాలంలో అంగీకరించిన రిటైర్మెంట్ బెనిఫిట్స్, దహన సంస్కారాలు, ఎక్స్‌గ్రేషియా, సంక్షేమ పథకాల అమలు, అక్రమ కేసుల ఎత్తివేతతోపాటు తొమ్మిది మంది అధికారుల కమిటీ నివేదికను జిఓ నెంబరు 11తో అనుసంధానం చేసి వేతనాలు నిర్ణయించాలని కోరారు. క్లాప్ డ్రైవర్ల జాయింట్ మీటింగు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పర్మినెంటు కార్మికుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ రూ.20 కోట్లను తక్షణమే విడుదల చేయాలని, జిపిఎఫ్ అకౌంట్లు ప్రారంభించాలని కోరారు. పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ.. వేతనాల చెల్లింపులకు సంబంధించి రూ.348 కోట్ల అదనపు భారం ప్రభుత్వంపై పడుతుందని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉంటుందని పేర్కొన్నారు. పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. 17 రోజుల సమ్మె పోరాటానికి సంబంధించి 18 జిఓలు ఇవ్వాల్సి ఉందని, ఇప్పటికి తొమ్మిది జిఓలు ఇచ్చామని పేర్కొన్నారు. మిగిలిన తొమ్మిది జిఓలు త్వరలోనే ఇస్తామని చెప్పారు. చర్చల్లో డిఎంఎ శ్రీకేష్ లత్కర్, అదనపు సంచాలకులు శివపార్వతి, అసిస్టెంట్ డైరెక్టరు వెంకటరామయ్య పాల్గొన్నారు.

**FORM IV
(Rule 8)**

UNDER THE PRESS AND REGISTRATION OF BOOKS ACT, 1867 STATEMENT ABOUT OWENARSHIP AND OTHER PARTICULARS ABOUT NEWSPAPER PRAJASAKTI

1.	Place of publication	Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi , Rajahmundry, Srikakulam, Ongole , Ananthapuramu
2.	Periodicity of its Publication	Daily
3.	Printer's Name Nationality Address	Mallajosyula Venkata Subrahmanya Sarma Indian D.NO. 27-30-4, M.B.Vignana Kendram Akulavari Street, Governorpet Vijayawada – 520002, Andhra Pradesh.
4.	Publisher's Name Nationality Address	Mallajosyula Venkata Subrahmanya Sarma Indian M.B.Vignana Kendram,D.NO. 27-30-4 Akulavari Street, Governorpet,Vijayawada – 520002, Andhra Pradesh.
5.	Editor's Name Nationality Address	Bendi Tulasi Das Indian D.NO. 24-1-66, Devi towers, Sambamurthy Road, Vijayawada – 520002, Andhra Pradesh.
6.	Names and addresses of individuals Who own the newspaper and Partners or Shareholders holding More than One percent of the total capital	Prajasakti Printers and Publishers Private Limited M.B.Vignana Kendram D.NO. 27-30-4, Akulavari Street, Governorpet, Vijayawada – 520002, Andhra Pradesh.

I, Mallajosyula Venkata Subrahmanya Sarma hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
(**MALLAJOSYULA VENKATA SUBRAHMANYA SARMA**)
Publisher

Date : 29.02.2024

బిఇడిలో ఇడబ్ల్యుఎస్‌కు ఓకే

- హైకోర్టు అనుమతి

ప్రజాశక్తి-అమరావతి

ప్రైవేటు బిఇడి కాలేజీల్లో ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఇడబ్ల్యుఎస్) కోటా కింద 10 శాతం సీట్ల భర్తీ నిలుపుదల ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసింది. పది శాతం సీట్ల భర్తీని నిలిపేస్తూ సదరన్ రీజినల్ కమిటీ నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేసిన కేసులో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని ప్రైవేటు కాలేజీలు అక్రమాలకు పాల్పడ్డాయని చెప్పి ఆ వ్యవహారంపై విచారణ జరుగుతుందనే కారణంతో ఆర్థికంగా వెనుకబడిన వారికి ఇడబ్ల్యుఎస్ కోటా 10 శాతం రిజర్వేషన్ నిలిపివేయడం సరికాదని పేర్కొంది. అవకతవకలకు పాల్పడిన కాలేజీలపై విచారణ చేసేందుకు తమ ఉత్తర్వులు అడ్డంకి కాబోదని స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం న్యాయమూర్తి జస్టిస్ వి సుజాత మధ్యంతర ఆదేశాలు జారీ చేశారు. బిఇడి కాలేజీల్లో ఇడబ్ల్యుఎస్ కోటా కింద 10 శాతం సీట్ల భర్తీని నిలుపుదల చేస్తూ సదరన్ రీజినల్ కమిటీ నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రొసీడింగ్స్‌ను సవాలు చేస్తూ వినుకొండకు చెందిన శ్రీవివేకానంద కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సహా 20 కాలేజీల మేనేజ్‌మెంట్లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటి తరపున సీనియర్ అడ్వకేట్ ఎ సత్యప్రసాద్ వాదనలు వినిపిస్తూ, ఇడబ్ల్యుఎస్ కోటా కింద సీట్ల భర్తీ నిలిపివేత ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందన్నారు. ఇప్పటికే తొలి విడత కౌన్సిలింగ్ పూర్తయిందని, రెండో దశ జరగనుందని, ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ అమలుకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. సీట్ల భర్తీలో ప్రైవేట్ కాలేజీ మేనేజ్‌మెంట్లు అక్రమాలకు పాల్పడినందున, విచారణ జరుగుతున్నందున ఇడబ్ల్యుఎస్ కోటా కింద సీట్ల భర్తీ నిలుపుదల చేయాల్సి వచ్చిందని ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. అక్రమాలపై విచారణ పేరుతో ఆర్థికంగా వెనుకబడినవారికి 10 శాతం రిజర్వేషన్ దక్కకుండా చేస్తే ఎలాగని హైకోర్టు ప్రశ్నించింది. ఎన్‌సిటిఇ సదరన్ రీజినల్ కమిటీ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది.

ఫుడ్ ఫ్యూచర్ ఫౌండేషన్‌తో పాఠశాల విద్య ఒప్పందం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఫుడ్ ఫ్యూచర్ ఫౌండేషన్‌తో పాఠశాల విద్యాశాఖ ఒప్పందం చేసుకుంది. గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా ఈ ఒప్పందం జరిగింది. విజయవాడలో శుక్రవారం జగనన్న గోరుముద్ద-ఫుడ్ లిటరసీ' రాష్ట్రస్థాయి సదస్సులో ఈ ఒప్పందం జరిగింది. జాతీయ విద్యా విధానం ప్రకారం హెల్త్ అండ్ వెల్‌నెస్ ఎడ్యుకేషన్‌ను కరిక్యులమ్‌లో భాగం చేయాల్సి ఉందని పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. ఈ మేరకు ఫుడ్ లిటరసీను ఒక సబ్జెక్టుగా ఎలా చేర్చవచ్చనే అంశంపై ఫుడ్ ఫ్యూచర్ ఫౌండేషన్‌తో అవగాహన ఒప్పందం చేసుకున్నామన్నారు. ఎన్‌రోల్‌మెంట్‌ను పెంచడంతో పాటు విద్యార్థుల్లో సామర్థ్యం పెంచేందుకు ఫుడ్ లిటరసీ దోహదం చేస్తుందన్నారు.

రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులకు వర్కుషాప్

- సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులకు వర్కుషాప్‌లను ఈ నెల 10లోగా నిర్వహించాలని సంబంధిత అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఇఒ) ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు. సచివాలయం నుంచి శుక్రవారం అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఇఒ మాట్లాడుతూ.. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు వీరి సహకారం, భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. ఎన్నికల షెడ్యూల్ ఖరారు కాకముందే ఈ వర్కుషాప్‌లు నిర్వహించాలన్నారు. ఓటర్ గుర్తింపు కార్డులు ముద్రణ పూర్తయిన వెంటనే జిల్లా ఎన్నికల అధికారులకు అందుతున్నాయని, వీటి పంపిణీకి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారులు తప్పనిసరిగా సందర్శించాలన్నారు. మీడియా, సోషల్ మీడియా సెల్, కంట్రోల్ రూమ్‌లను సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళికలు రూపొందించి ఈ నెల 10లోగా తమకు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతోపాటు అదనపు సిఇఒలు పి కోటేశ్వరరావు, ఎమ్ఎన్ హరీందర్ ప్రసాద్, డిప్యూటీ సిఇఒ కె విశ్వేశ్వరరావు, అసిస్టెంట్ సిఇఒ టి తాతబ్బాయ్, సెక్షన్ ఆఫీసరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సిఎం రేవంత్ వ్యాఖ్యలు బాధ్యతారహితం

- వాస్తవాలను విస్మరించి మాట్లాడటం అభ్యంతరకరం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేరళ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధ్యతారహితమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. కేరళ ముఖ్యమంత్రి విజయన్ హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలవడాన్ని, కేంద్రంలోని బిజెపి విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన సభలో కెసిఆర్ ఆహ్వానం మేరకు విజయన్ పాల్గొనడాన్ని రేవంత్‌రెడ్డి తప్పుపట్టారని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కెసిఆర్ అవినీతిపరుడని, ఆయన్ను కలిసిన విజయన్ కూడా అవినీతిపరుడని, అందుకే కెసిఆర్‌ను కలిసారంటూ నోరు పారేసుకున్నారని పేర్కొన్నారు. ఒక ముఖ్యమంత్రి మరొక రాష్ట్రానికి వెళ్లినప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడం సంప్రదాయమన్న విషయం రేవంత్‌రెడ్డికి తెలియదా? అని ప్రశ్నించారు. అంతేకాదు కేంద్ర ప్రభుత్వ విధానాల మీద పోరాడే క్రమంలో కెసిఆర్ ఆహ్వానం మేరకు వచ్చి సభలో పాల్గొని విజయన్ ఏం మాట్లాడారో రేవంత్‌రెడ్డి మరిచిపోవడం ఆశ్చర్యకరమని తెలిపారు. దేశ రాజకీయాల్లో ప్రస్తుతం సిపిఎం పాత్ర ఏంటో కూడా మరిచిపోయి, బాధ్యత మరచి, తప్పుడు ఆరోపణలు చేశారని విమర్శించారు. అభివృద్ధి సూచికల్లో దేశానికే కేరళ ఆదర్శమని వివరించారు. కరోనాను ఎదుర్కోవడంలో, ప్రజలను ఆదుకోవడంలో ఐక్యరాజ్య సమితి అభినందనలను అందుకున్న ప్రభుత్వమని ఆయన గుర్తు చేశారు. విద్య, వైద్యం, అధికార వికేంద్రీకరణ, ప్రజాసంక్షేమం, ప్రజా పంపిణీ వ్యవస్థ, సహకార రంగం అభివృద్ధిలోనూ, మహిళలకు, సామాజికంగా వెనకబడిన తరగతులకు భద్రత కల్పించడంలోనూ కేరళ అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ముందున్నదని పేర్కొన్నారు. రాష్ట్రాల హక్కుల కోసం, అధికారాల కోసం కేంద్రంతో పోరాడటంలో కీలక పాత్ర పోషిస్తున్న దని వివరించారు. లౌకిక విలువల పరిరక్షణ కోసం, బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్‌ల మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేస్తున్నదని తెలిపారు. ఇవి తట్టుకోలేకనే మోడీ ప్రభుత్వం కక్షతో కేరళ ముఖ్యమంత్రి విజయన్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ వాస్తవాలను విస్మరించి రాజకీయ ప్రయోజనాల కోసం రేవంత్‌రెడ్డి మాట్లాడిన తీరు అభ్యంతరకరమని తెలిపారు.

అప్రూవర్‌గా మారేందుకు మాగుంటకు అనుమతి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కేసులో ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు మాగుంట రాఘవ్ అప్రూవర్ అభ్యర్థనకు రౌజ్ అవెన్యూ కోర్టు అనుమతినిచ్చింది. ఈ మేరకు రౌజ్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి నాగ్‌పాల్ శుక్రవారం ఉత్తర్వులు వెలువరించారు.

పలువురు ఐఎఎస్‌లు బదిలీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఆరుగురు ఐఎఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎమ్‌డి కె వెంకట రమణారెడ్డికి (2013 బ్యాచ్) అడిషనల్ సిసిఎల్‌ఎ కమ్ సెక్రటరీగా అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. ఇప్పటి వరకు అడిషనల్ సిసిఎల్‌ఎగా ఉన్న ఇంతియాజ్ గురువారం విఆర్‌ఎస్ తీసుకున్న విషయం తెలిసిందే. పంచాయతీరాజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ (1992 బ్యాచ్)ను సాధారణ పరిపాలనా శాఖకు బదిలీ చేశారు. జలవనరులశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్‌కుమార్ (1996 బ్యాచ్)ను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. మత్స్యశాఖ కమిషనరు కె కన్నబాబు (2006 బ్యాచ్)ను పంచాయతీరాజ్, గ్రామీణభివృద్ధిశాఖ కమిషనరుగా నియమించారు. వీటితోపాటు టూరిజం డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఎమ్‌డిగా, భవానీ ఐలాండ్ సిఇఒగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. పంచాయతీరాజ్ కమిషనరు ఎ సూర్యకుమారి (2008 బ్యాచ్)ని మత్స్యశాఖ కమిషనరుగా నియమించారు. సోషల్ వెల్ఫేర్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె హర్షవర్ధన్ (2005 బ్యాచ్)ను మైనార్టీ వెల్ఫేర్ డిపార్టుమెంటు సెక్రటరీగా అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఎమ్‌డి డి మురళీధర్‌రెడ్డి (2006 బ్యాచ్)కు సెర్ప్ సిఇఒగా అదనపు బాధ్యతలు అప్పజెప్పారు.

'ఆదర్శ' ప్రవేశాలకు 3 నుంచి దరఖాస్తులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్స్)ల్లో ఆరోతరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. 2024-25 విద్యా సంవత్సరానికి ఈ నెల 3 నుంచి 31లోపు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఫీజును శనివారం నుంచి 31వ తేదీ వరకు చెల్లించవచ్చని వెల్లడించారు. దరఖాస్తు, ఫీజు చెల్లింపు www.cse.ap.gov.in/apms.apcfss.in వెబ్‌సైట్ ద్వారా చేసుకోవచ్చునని పేర్కొన్నారు.

నీళ్ల ట్యాంకరు ఢీకొని గిరిజన మహిళ మృతి

ప్రజాశక్తి - రెంటచింతల/మాచర్ల (పల్నాడు జిల్లా)

పల్నాడు జిల్లా రెంటచింతల మండలం మల్లవరం గ్రామంలో తాగునీరు సరఫరా చేసే ట్యాంకరు (ట్రాక్టర్) ఢీకొని గిరిజన మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకున్నది. ఇది ప్రమాదం కాదని హత్య అని టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన బాణావత్ సామునిభాయ్ (50) మంచినీళ్ల కోసం రోడ్డుపై ఉండగా ట్రాక్టర్‌ను డ్రైవర్ రివర్స్ చేసే క్రమంలో ఆమెను ఢీకొట్టింది. కాలు నుజ్జునుజ్జవ్వడంతో చికిత్స నిమిత్తం ఆమెను మాచర్ల ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆస్పత్రిలో మరణించారు. ఆమెకు భర్త ముగ్గురు పిల్లలు ఉన్నారు. మీరు టిడిపి వారు.. మీకు నీరు ఇవ్వమని చెబుతూ ట్రాక్టరుతో ఢీకొట్టించారని టిడిపి నాయకలు ఆరోపిస్తున్నారు. నీరు పట్టుకోవడానికి వీల్లేద్దంటూ ట్రాక్టర్‌ను మీదకు తేవడంతో మహిళ అన్యాయంగా చనిపోయారని టిడిపి ఇన్‌ఛార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి ఆరోపించారు. బాణావత్ సామునిభాయి మృతదేహన్ని ఆస్పత్రిలో బ్రహ్మారెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. నీళ్లు అడిగినందుకు గిరిజన మహిళ ప్రాణాలు తీయడం దారుణమని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. వైసిపి పాలనలో రాష్ట్రం హింసాత్మక దాడులు పెరిగిపోయాయని ఆయన ఆరోపించారు.

కదం తొక్కిన నిర్మాణ కార్మికులు

- కాకినాడలో రెండు గంటలపాటు నిరసన
- అడ్డుకునేందుకు పోలీసుల యత్నం

అరెస్టు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సమస్యల పరిష్కారం కోసం భవన నిర్మాణ కార్మికులు కదం తొక్కారు. సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. తొలుత ధర్నా చౌక్ నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తోన్న అన్యాయంపై నినాదాలు చేశారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా వారిని తోసుకుంటూ కలెక్టరేట్ ముట్టడికి ముందుకు సాగారు. ఈ సందర్భంగా పోలీసులు, సిఐటియు నాయకుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం ఆక్కడే రెండు గంటలపాటు ధర్నా చేశారు. ధర్నానుద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి, సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, జిల్లా కార్యనిర్వహక అధ్యక్షుడు చెక్కల రాజ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడారు. భవన నిర్మాణ రంగంలో పని చేసే 25 లక్షల కుటుంబాలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లుగా అన్యాయం చేస్తున్నారన్నారు. దాచుకున్న సొమ్ము రూ.2500 కోట్లు అక్రమంగా ఇతర సంక్షేమ కార్యక్రమాలకు మళ్లించడం దారుణమన్నారు. సంక్షేమ పథకాలను నిలుపుదల చేస్తూ ఇచ్చిన 1214 సర్కులర్ మెమోను రద్దు చేయాలని, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ పేరుతో బదలాయించిన రూ.500 కోట్లు తిరిగి కార్మికుల సంక్షేమ బోర్డుకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ధర్నాకు జనసేన నాయకులు మద్దతు తెలిపారు.

వైసిపిలో చేరిన సతీష్‌రెడ్డి, సూర్య ప్రకాష్

- కండువా కప్పి ఆహ్వానించిన సిఎం జగన్



జగన్‌తో సతీష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కడప జిల్లా పులివెందులకు చెందిన శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్, టిడిపి నేత ఎస్‌వి సతీష్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి చేగొండి హరిరామజోగయ్య కుమారుడు, జనసేన ఆచంట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చేగొండి సూర్యప్రకాష్ వైసిపిలో చేరారు. తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కండువాలను కప్పి శుక్రవారం పార్టీలోకి ఆహ్వానించారు. పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 1999 నుంచి ఆరు సార్లు జరిగిన ఎన్నికల్లో వైఎస్ కుటుంబానికి రాజకీయ ప్రత్యర్థిగా టిడిపి నుంచి పోటీ చేసి ఓడిపోయారు. సతీష్‌రెడ్డి 2019 ఎన్నికల్లోనూ వైఎస్ జగన్‌పై టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఎన్నికలకు ముందు వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు గురికావడం, 2019లో వైసిపి అధికారంలోకి రావడంతో కేసుల సమస్యలు రాకుండా సతీష్‌రెడ్డి 2020లో టిడిపికి రాజీనామా చేశారు. అప్పటి నుంచి నియోజకవర్గంలో రాజకీయాలకు దూరంగా వున్న సతీష్‌రెడ్డి ఇటీవల టిడిపికి మళ్లీ టచ్‌లోకి వెళ్లారు. అయితే కష్టకాలంలో పార్టీని వీడారని, పులివెందులలో బిటెక్ రవి బాగా పనిచేస్తున్నారనే కారణంతో సతీష్‌రెడ్డికి టిడిపి టికెట్ ఇచ్చేందుకు నిరాకరించింది. దీంతో ఆయన వైసిపి వైపు మొగ్గు చూపినట్లు సమాచారం. కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి, రీజనల్ కో-ఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు తదితరులు సతీష్‌రెడ్డి చేరిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 27 ఏళ్లపాటు టిడిపి కోసం కృషి చేశానని, అలాంటి తనను అనుమానంగా చూడటం బాధించిందని అన్నారు. తాను పోటీ చేసేందుకు పార్టీలో చేరడం లేదని సిఎం జగన్ ఏ పని అప్పజెప్పినా మనస్ఫూర్తిగా పనిచేస్తానని తెలిపారు. కాపులను ముఖ్యమంత్రి గా చూడాలనేది తన తండ్రి హరిరామ జోగయ్య లక్ష్యమని, అందుకే పవన్‌కల్యాణ్ కోసం ఆయన లేఖలు రాశారు తప్ప వైసిపికి కోవర్టుగా కాదని సూర్యప్రకాష్ మీడియాతో అన్నారు. జనసేన కేవలం చంద్రబాబు, నారా లోకేష్ కోసమే పనిచేస్తోందని గుర్తించే బయటకు వచ్చానని తెలిపారు. తన పట్ల, తన తండ్రి పట్ల పవన్‌కల్యాణ్ అమర్యాదగా వ్యవహరించారని విమర్శించారు.

బాబు మాటలనే సునీత మాట్లాడారు

- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చంద్రబాబునాయుడి మాటలనే వైఎస్ సునీత మాట్లాడుతున్నారని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగింది చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడేనని గుర్తుచేశారు. అప్పుడు నిందితులను ఎందుకు అరెస్ట్ చేయలేదని ఏనాడైనా నిలదీశారా అని ప్రశ్నించారు. నాడు వైసిపికి కడపలో పూర్తి మెజారిటీ వున్నా వైఎస్ వివేకానందరెడ్డిని ఎమ్మెల్సీగా ఓడించింది చంద్రబాబునాయుడు, బిటెక్ రవి కాదా అని ప్రశ్నించారు. అలాగే వైఎస్ విజయమ్మను ఓడించేందుకు వివేకానందరెడ్డిని దగ్గరకు తీసుకున్నారని అన్నారు. అలాంటి వారితో సునీత ఇప్పుడు ఎలా జట్టు కడతారని ప్రశ్నించారు. ఢిల్లీలో వైఎస్ సునీత మాట్లాడిన తీరు, కృతజ్ఞతలు చెప్పిన తీరును బట్టి ఆమె ఎవరి ప్రతినిధో అర్థం అవుతోందన్నారు. సునీత మాటల వెనుక పెద్ద కుట్ర వుందని విమర్శించారు. ఆమె చంద్రబాబునాయుడు చేతి పావులా మారారని అన్నారు. ఈ కేసులో వైఎస్ సునీత కుటుంబసభ్యుల మీదనే అనుమానాలు వస్తున్నాయని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి జనసేన అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీగా మారిపోయిందని విమర్శించారు. పవన్‌కల్యాణ్ 24 సీట్లతో ఏమి రాజకీయం చేస్తారో చెప్పాలని అన్నారు.

ఆటోమెటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ అమలు పట్ల : ఇయు హర్షం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసి ఉద్యోగులకు ఉద్యోగోన్నతుల సందర్భంగా కలిసే ఆటోమెటిక్ అడ్వాన్స్‌మెంటు స్కీమ్‌ను అమలు చేసేందుకు ఆర్‌టిసి ఉత్తర్వులివ్వడం పట్ల ఎపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు శుక్రవారం యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పలిశెట్టి దామోదరరావు, జివి నర్సయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగోన్నతులు పొందలేని ఉద్యోగులకు ఈ ఆటోమెటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ విద్యార్హతల మేరకు అమలవుతుందని తెలిపారు. ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు కెఎస్ బ్రహ్మానందరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

జగన్ అక్కున చేర్చుకున్నారు

- ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణులను చంద్రబాబు తోకలు కత్తిరిస్తామని అవమానిస్తే.. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఆలయాల్లోని పాలక మండళ్లలో సభ్యులుగా అవకాశం కల్పించి సిఎం జగన్ అక్కున చేర్చుకున్నారని శాసనమండలి విప్ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ.. టిడిపి, జనసేన కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ టి పుల్లయ్య, నవరత్నాల ప్రోగ్రామ్ వైస్ ఛైర్మన్ నారాయణ మూర్తి, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు కనకారావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు టిడిపిలోకి వేమిరెడ్డి, లావు, వసంత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నరసరావుపేట లోక్‌సభ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయులు, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ టిడిపిలో చేరనున్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ కండువా కప్పుకోనున్నారు.. నెల్లూరు జిల్లా, పల్నాడు జిల్లాలో శనివారం నిర్వహించనున్న 'రా కదలిరా' సభలో చంద్రబాబు పాల్గొంటారు. నెల్లూరు సభలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పల్నాడు జిల్లా దాచేపల్లిలో జరిగే సభలో లావు కృష్ణదేవరాయులు టిడిపి కండువా కప్పుకునేందుకు సిద్ధమయ్యారు.లావుతో పాటు వైసిపి మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కూడా చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా వసంత కృష్ణప్రసాద్ హైదరాబాద్ చంద్రబాబు నివాసంలో శనివారం చేరనున్నారు.

'కృష్ణపట్నం'లో కంటైనర్ టెర్మినల్ కొనసాగించాల్సిందే

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు

ప్రజాశక్తి-నెల్లూరు

అదాని కృష్ణపట్నం పోర్టులోని కంటైనర్ టెర్మినల్‌ను యథావిధిగా కొనసాగించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు డిమాండ్ చేశారు. టెర్మినల్ తరలింపు ప్రక్రియను తక్షణమే నిలిపివేయకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు. కంటైనర్ టెర్మినల్ తరలింపును వ్యతిరేకిస్తూ నెల్లూరులో శుక్రవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. కార్మిక, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన ప్రదర్శన స్వతంత్ర పార్కు సెంటర్ నుంచి ఆర్‌టిసి బస్టాండ్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ.. అదాని తన నియంత్రణలోని థర్మల్ విద్యుత్ స్టేషన్ల అభివృద్ధి కోసం కృష్ణపట్నం పోర్టును బొగ్గు మయంగా చేయాలని చూడడం సరికాదన్నారు. కృష్ణపట్నం పోర్టును ఆధారంగా చేసుకొని పలు విభాగాలలో వేల మంది కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. కంటైనర్ టెర్మినల్ తరలించడం ద్వారా పోర్టులో పని చేస్తున్న కార్మికులపై ఆ ప్రభావం పడుతుందన్నారు. వెంటనే ప్రభుత్వం ఈ ప్రయత్నాలను అడ్డుకొని ఆదాని సంస్థ దుష్టపన్నాగాలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు కృష్ణపట్నం పోర్టులో దిగుమతి అవుతున్న గ్రానైట్, ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతున్న గుంటూరు మిర్చి పూర్తిగా నిలిచిపోయాయన్నారు. దీనికి పోర్టులోని కంటైనర్ కార్గో పనులు నిలిపివేయడమే ప్రధాన కారణమని తెలిపారు. దీంతో కృష్ణపట్నం పోర్టుకు విదేశాల నుంచి వచ్చే షిప్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. పోర్టులోని కంటైనర్ టెర్మినల్‌ను కొనసాగించాలని, ఓడల రాకపోకల షెడ్యూల్‌ను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్, కృష్ణపట్నం పోర్టు సిఐటియు కార్మిక సంఘం నాయకులు ఎం.మోహన్‌రావు, గోగుల శ్రీనివాసులు, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.వి.వి. ప్రసాద్, కె.అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్మికులు

టిడిపి నేతలపై అక్రమ కేసులు

- గవర్నరుకు చంద్రబాబు లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి నేతలు, కార్యకర్తల అణచివేతే లక్ష్యంగా అక్రమ కేసులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేధిస్తున్నారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఈ మేరకు గవర్నరు అబ్దుల్ నజీర్‌కు శుక్రవారం ఆయన లేఖ రాశారు. ప్రభుత్వ వ్యవస్థలను రాజకీయ కక్షల కోసం వాడుకుంటూ తమ పార్టీ నేతలను వేధిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్షాలను వేధించేందుకు ఎపిఎస్‌డిఆర్‌ఐను ఆయుధంగా ప్రభుత్వం వాడుకుంటోందని విమర్శించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుపై కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారని వివరించారు. మళ్లీ ఇప్పుడు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌ను కేసులో ఇరికించి అరెస్టు చేశారని ఆరోపించారు. శరత్ పనిచేసిన సంస్థలో కేవలం 68 రోజులు మాత్రమే అడిషనల్ డైరెక్టరుగా విధులు నిర్వహించారని తెలిపారు. అయినా ఎపిఎస్‌ఆర్‌డిఐ డిప్యూటీ డైరెక్టరేట్ సీతారామ్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో జరిమానా విధించి విచారణ జరుపుతోందని పేర్కొన్నారు. కేంద్ర సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్ విచారణ చేస్తుండగానే మళ్లీ అదే అంశాన్ని ఎపిఎస్‌ఆర్‌డిఐ విచారణకు స్వీకరించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. అసలు ఈ సంస్థ ఎందుకు స్థాపించబడింది? దాని లక్ష్యాలు ఏమిటి? ఏర్పాటయ్యాక ఎన్ని కేసులు నమోదు చేసింది? అని ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్రంలో దీని వేధింపులు భరించలేక పలువురు వ్యాపారవేత్తలు న్యాయస్థానాన్ని ఆశ్రయించారని తెలిపారు. ఈ సంస్థను దుర్వినియోగం చేసే ప్రభుత్వ చర్యలను నిలువరించాలని కోరారు.

గుంటూరులో ఘోర రోడ్డు ప్రమాదం

- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి
- పెళ్లికి వెళ్లి వస్తుండగా ఘటన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు, మంగళగిరి (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లాలో గురువారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కంకర లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను కారు వేగంగా ఢీకొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృత్యువాత పడ్డారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఆరేళ్ల బాలుడు ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణంలోని 4వ వార్డు గండాలయపేటకు చెందిన గార్లపాటి సుబ్బమ్మ (50), గార్లపాటి శ్యామ్ (6), గార్లపాటి పావని (19), గార్లపాటి నాగలక్ష్మి, గార్లపాటి రాధ, శ్రీకాంత్ కలిసి పల్నాడు జిల్లా పిడుగురాళ్ల సమీపంలోని జూలకల్లులో జరిగిన ఓ వివాహానికి కారులో వెళ్లారు.

మృతులు సుబ్బమ్మ, పావని, శ్యామ్ (ఫైల్)

పెళ్లి ముగిసిన అనంతరం మంగళగిరికి తిరుగు ప్రయాణమయ్యారు. వీరి వాహనం బొంతపాడు వద్ద జాతీయ రహదారిపైకి చేరుకోగానే గుంటూరువైపు నుంచి కంకర లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు ముందుభాగం నుజ్జునుజ్జు అయ్యింది. కారులో ఉన్న సుబ్బమ్మ, శ్యామ్, పావని మృతి చెందగా, మరో ముగ్గురుకి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి వారిని చికిత్స నిమిత్తం గుంటూరు జిజిహెచ్‌కు తరలించారు. క్షతగాత్రుల్లో నాగలక్ష్మి తలకు గాయమవ్వడంతో ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు.

అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎక్కడా కలుషిత నీరు, పారిశుధ్యం లోపం కారణంగా డయేరియా, అంటు వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. గుంటూరు నగరంలో ప్రబలిన డయేరియా, అనంతరం తీసుకున్న చర్యలపై అధికారులతో సిఎస్ శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న మూడు నెలలు అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో తాగునీటి వనరులను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు డ్రైన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలను పూర్తి స్థాయిలో సన్నద్ధం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైద్యారోగ్యశాఖ కమిషనరు జె నివాస్, సిడిఎంఎ శ్రీకేష్ బాలాజీ హాజరయ్యారు. గుంటూరు జిల్లా కలెక్టరు వేణుగోపాల్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

రహదారి భద్రతా ఫండ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం

సచివాలయంలో సిఎస్ జవహర్‌రెడ్డి అధ్యక్షతన రహదారి భద్రతా ఫండ్ ఎగ్జిక్యూటివ్ సమావేశం జరిగింది. రహదారి భద్రతకు సంబంధించి తీసుకుంటున్న పలు అజెండా అంశాలపై సిఎస్ సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర టిఆర్ అండ్ కార్యదర్శి ప్రద్యుమ్న, సిడిఎంఎ శ్రీకేష్ బాలాజీ, రవాణాశాఖ కమిషనరు మణీష్‌కుమార్, ఐజి హరికృష్ణ పాల్గొనగా, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, కార్యదర్శి సత్యనారాయణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

ఎసిబి కేసుల్లో ప్రతి నాలుగు నెలలకి సమీక్ష

- ఏడాది సస్పెన్షన్ కాలపరిమితి దాటితే తిరిగి విధుల్లోకి
- రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఎన్నికల సమయంలో అవినీతి కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్న ఉద్యోగులకు ఊరట కలిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికీ సస్పెన్షన్‌లోనే కొనసాగుతున్న వారిని తక్కువ సమయంలోనే విధుల్లోకి తీసుకోవడానికి ఈ నిర్ణయం ఉపయోగపడుతుంది. 2008, 2012 సంవత్సరాల్లో జారీ చేసిన ఉత్తర్వుల్లోని నిబంధనల ప్రకారం ఎసిబి కేసుల్లో, శాఖాపరమైన దర్యాప్తుల్లో సస్పెన్షన్‌కు గురైన ఉద్యోగులు, అధికారులు రెండేళ్లకన్నా ఎక్కువగా సస్పెన్షన్‌లో ఉంటే, వారిని విధుల్లోకి తీసుకునే వెసులుబాటు ఉంది. ఇప్పుడు దీనిని ఒక ఏడాదికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే పాత ఉత్తర్వుల్లోని కొన్ని శాఖాపరమైన నిబంధనలకు అనుగుణంగానే ఈ కుదింపు ఉంటుందని తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే సస్పెన్షన్‌కు గురైన, శాఖాపరమైన దర్యాప్తులను ఎదుర్కొంటున్న వారి కేసులపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి సమీక్ష నిర్వహించాల్సి ఉంటుంది. ఇప్పుడు దీనిని నాలుగు నెలలకు కుదిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మార్పులను అన్ని శాఖల కార్యదర్శులు, శాఖాధిపతులు అమలు చేయాలని సాధారణ పరిపాలన శాఖ ఆదేశించింది.

బ్యాంక్‌లకు చేరని రూ.8,470 కోట్ల పెద్ద నోట్లు

ముంబయి : రూ.2వేల నోట్లను ఉపసంహరించుకుని తొమ్మిది నెలలు గడిచినా ఇప్పటికీ రూ.8,470 కోట్ల విలువైన నోట్లు బ్యాంక్‌లకు చేరలేదని ఆర్‌బిఐ తెలిపింది. ఫిబ్రవరి 29 నాటికి పెద్ద నోట్లలో 97.62 శాతం తిరిగి బ్యాంకులకు చేరినట్లు వెల్లడించింది. రూ.2 వేల నోటు ఇప్పటికీ లీగల్ టెండర్‌గా కొనసాగుతుందని మరోసారి స్పష్టం చేసింది. ఈ నోటును గతేడాది మే 19న ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే. బ్యాంక్‌ల్లో ఉపసంహరణకు అక్టోబర్ 7 వరకు గడువు ఇచ్చింది. ఆ తర్వాత నుంచి ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను స్వీకరిస్తున్నారు.

1.31 లక్షల కోట్లకు చేరిన లోటు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ఆర్థిక లోటు 1.31 లక్షల కోట్ల రూపాయలకు చేరింది. భారీగా పెరిగిపోతున్న లోటు ఆర్థికశాఖకు ఆందోళనకరంగా మారిపోతోంది. దీనిలో కొంత భాగాన్ని కేంద్రం నుంచి వచ్చిన నిధులతో, మరికొంత రుణాలుగా సేకరించిన నిధులతో భర్తీ చేస్తున్నారు. అయినప్పటికీ లోటు మాత్రం భారీగానే ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

2023-24 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి వరకు 74,582 కోట్ల రూపాయలు సొంత పన్నుల ద్వారా సమకూరింది. ఇది బడ్జెట్‌లో ప్రతిపాదించిన మొత్తం కన్నా చాలా తక్కువగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే వ్యయం మాత్రం 2.06 లక్షల కోట్ల వరకు రికార్డయింది.

రుణాలతోనే లోటు భర్తీ

ప్రభుత్వ సెక్యూరిటీలను రిజర్వ్‌బ్యాంకు వద్ద తనఖా పెట్టి దాదాపు 78 వేల కోట్లు రుణాలు సేకరించడం ద్వారా కొంత లోటును తగ్గించుకున్నట్లు అయిందని ఆర్థికశాఖ చెబుతోంది. మిలిగిన లోటులో కొంత భాగాన్ని కేంద్రం నుంచి వచ్చిన నిధులతో అధికారులు చెబుతున్నారు. ఇదే సమయంలో ఓవర్‌డ్రాఫ్ట్ కూడా కీలకంగా మారుతోంది. ప్రతి నెలా దాదాపు పది రోజులవరకు ఓడీలోనే ఉన్నట్లు కనిపిస్తోంది. మధ్య మధ్యలో వేస్ అండ్ మీన్స్ ద్వారా కూడా అవసరాలు భర్తీ చేసుకోవాల్సి వస్తోందని అధికారులు అంటున్నారు.

తొలి అర్థ వార్షికంలో ఆదాయ వ్యయాల వివరాలు (రూ. కోట్లలో)

నెల	ఆదాయం	వ్యయం	లోటు
ఏప్రిల్	8,147	20,320	12,173
మే	6,386	26,576	20,190
జూన్	6,826	24,913	18,087
జూలై	5,579	18,989	13,410
ఆగస్టు	6,299	15,515	9,215
సెప్టెంబర్	5,938	14,902	8,965
అక్టోబర్	5,491	14,578	9,086
నవంబర్	10,032	17,073	7,040
డిసెంబర్	5,928	13,174	7,246
జనవరి	6,848	17,661	10,813
ఫిబ్రవరి	7,108	22,047	14,939
మొత్తం	**74,582**	**2,05,748**	**1,31,164**

6న వెలిగొండ ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దదోర్నాల (ప్రకాశం జిల్లా)

వెలిగొండ ప్రాజెక్టును ఆరవ తేదీన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ప్రాజెక్టు రెండో టన్నెల్ లైనింగ్ పనులు పూర్తి కాకముందు ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. ఇంకా ఆరు కిలోమీటర్ల మేర లైనింగ్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. అయితే అధికారులు మాత్రం నీళ్లు వదలొచ్చిన చెబుతున్నారు. వెలిగొండకు నీళ్లివ్వాలంటే శ్రీశైలంలో 840 అడుగులకు పైగా నీళ్లు ఉండాలి..ప్రస్తుతం శ్రీశైలంలో 820 అడుగులు ఉన్నాయి. సిఎం పర్యటన నేపథ్యంలో వెలిగొండ టన్నెల్‌తో పాటు పైలాన్ ప్రాంతాన్ని పోలీసు అధికారులతో కలిసి ఎఎస్‌పి నాగేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.

రామవరంలో ఉద్రిక్తత

- అధికార, ప్రతిపక్ష నాయకుల సవాళ్లు, ప్రతిసవాళ్లు
- అనపర్తి మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అరెస్టు, విడుదల

ప్రజాశక్తి - బిక్కవోలు(తూర్పు గోదావరి)

అధికార, ప్రతిపక్ష నాయకుల సవాళ్లు ప్రతిసవాళ్లతో తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం రామవరంలో ఉద్రిక్తత నెలకొంది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి దంపతులు రూ.500 కోట్ల అవినీతి చేశారని, దీన్ని మార్చి ఒకటో తేదీన అనపర్తిలోని మీ హాస్పటల్ వద్దకే వచ్చి నిరూపిస్తానని, దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా? అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి గత నెల 27న సవాల్ చేశారు. బహిరంగ చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి ప్రతిసవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో రామకృష్ణారెడ్డి శుక్రవారం తన స్వగ్రామం రామవరం నుంచి ఉదయం తొమ్మిది గంటలకు బహిరంగ చర్చా వేదిక వద్దకు బయలుదేరేందుకు సిద్ధమయ్యారు. అప్పటికే అక్కడికి టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. అప్రమత్తమైన పోలీసులు రామకృష్ణారెడ్డిని ఇంటి వద్దే అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు కార్యకర్తలకు పోలీసులకు మధ్య తోపులాట, ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. రామకృష్ణారెడ్డికి పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోవడంతో ఆయనను అరెస్టు చేశారు. కొవ్వూరు పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నామని చెప్పి పోలీసు వాహనంలోనే ఆయన్ని తిప్పుతూ మధ్యాహ్నం మూడు గంటల సమయంలో తిరిగి రామవరంలో ఆయన ఇంటి వద్ద వదిలి వెళ్లారు. అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దంపతుల అవినీతిపై తన పోరాటాన్ని సాగిస్తానని తెలిపారు. అవినీతి బయటపడుతుందని పోలీసులతో ఎమ్మెల్యే నాటకమాడించారని ఆరోపించారు.

మందగించిన కీలక రంగాలు

- 15 నెలల కనిష్టానికి పతనం
- పడిపోయిన ఎఫ్‌డిఐలు
- అయినా.. జిడిపి జిగేల్..?

హైదరాబాద్ : భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని మోడీ ప్రభుత్వం ప్రకటించిన జిడిపి గణంకాలకు.. సర్కార్ ఇతర లెక్కలకు పొంతన లేకుండా ఉంది. ఆర్థిక వ్యవస్థలు అభివృద్ధి చెందుతున్న సమయంలో సాధారణంగా ఉపాధి అవకాశాలు పెరగాలి. తయారీ రంగం పుంజుకోవాలి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో వృద్ధి చోటు చేసుకోవాలి. కానీ.. వీటికి భిన్నమైన గణంకాలు చోటు చేసుకుంటున్నప్పటికీ.. దేశ జిడిపిని పెంచి చూపించడం గమనార్హం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో భారత జిడిపి 8.4 శాతం పెరిగిందని కేంద్ర గణంకాల శాఖ వెల్లడించింది. కాగా.. మరోవైపు కీలక మౌలిక వసతుల రంగాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పడిపోవడం గమనార్హం. ప్రతికూల పరిస్థితుల్లోనూ స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) పెరగడం విమర్శలకు దారి తీస్తోంది.

గడిచిన జనవరిలో ఎనిమిది ప్రధాన మౌలిక రంగాల వృద్ధి 3.6 శాతానికి పరిమితమై.. 15 నెలల కనిష్టాన్ని తాకింది. రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, విద్యుత్తు తదితర రంగాల్లో పనితీరు పేలవంగా చోటు చేసుకుందని స్వయంగా కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన గణంకాల్లో తేలింది. బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్తు తదితర 8 కీలక రంగాల్లో 2023 జనవరిలో వృద్ధి 9.7 శాతంగా ఉంది. 2023 డిసెంబర్‌లో 4.9 శాతంగా, నవంబర్‌లో 7.8 శాతంగా నమోదయ్యింది. స్థూలంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24 ఏప్రిల్-జనవరిలో కీలక రంగాల వద్ధిరేటు 7.7 శాతానికి తగ్గింది. కాగా గడిచిన 2022-23 ఇదే వ్యవధిలో 8.3 శాతంగా చోటు చేసుకుంది. ఏడాదికేడాదితో పోల్చినప్పుడు తగ్గుదల చోటు చేసుకుంది.

దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో ఏకంగా 40.27 శాతం వాటా కలిగిన ఎనిమిది అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగాలు పేలవ ప్రదర్శన కనబర్చుతుంటే.. మరోవైపు జిడిపి భారీగా పెరగడం వెనుక మోడీ ప్రభుత్వ మాయాజాలం స్పష్టమవుతుందని నిపుణులు విమర్శిస్తున్నారు.

ఎఫ్‌డిఐల్లోనూ 13% క్షీణత

దేశ ఆర్థిక వ్యవస్థ పెరుగుతున్న క్రమంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) తరలివస్తాయి. కానీ.. దీనికి భిన్నంగా గణంకాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి డిసెంబర్‌లో ఎఫ్‌డిఐల్లో ఏకంగా 13 శాతం పతనమై 32.03 బిలియన్ డాలర్లకే పరిమితమయ్యాయి. కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, ట్రేడింగ్, సేవలు, టెలికం, ఆటో, ఔషధ, రసాయన రంగాల్లో ఎఫ్‌డిఐలు దిగజారినట్టు తేలింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో 36.74 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. 2022-23లోనూ భారత్‌లోకి వచ్చిన ఎఫ్‌డిఐలు 22 శాతం క్షీణించి 46 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గతేడాది ఏప్రిల్-డిసెంబర్‌లో ఈక్విటీ మార్కెట్లు, ఇతరత్రా పెట్టుబడులు కలుపుకొని దేశంలోకి వచ్చిన మొత్తం ఎఫ్‌డిఐని పరిగణనలోకి తీసుకుంటే 51.5 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. 2022 ఏప్రిల్-డిసెంబర్‌తో పోల్చితే దాదాపు 7 శాతం తగ్గాయి. భారత్‌లోకి సింగపూర్ అమెరికా, బ్రిటన్, సైప్రస్, యుఎఇ దేశాల నుంచి వచ్చే ఎఫ్‌డిఐల్లో తగ్గుదల చోటు చేసుకుంది. ఎఫ్‌డిఐలు పెరగక పోగా.. పతనం కావడం.. మరోవైపు జిడిపి అమాంతం వృద్ధి చెందడం ప్రభుత్వ తప్పుడు లెక్కలకు నిదర్శనం.

బ్యాటరీ స్మార్ట్‌తో క్వాంటమ్ ఎనర్జీ ఒప్పందం

హైదరాబాద్ : నగర కేంద్రంగా పని చేస్తోన్న క్వాంటమ్ ఎనర్జీ తాజాగా బ్యాటరీ స్మార్ట్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపింది. తన ద్వి, త్రి చక్ర విద్యుత్ వాహనాల్లో వాహనాల్లో బ్యాటరీల మార్పునకు మద్దతు కోసం జట్టు కట్టినట్లు తెలిపింది. బ్యాటరీ స్మార్ట్‌కు 25 నగరాల్లో 900 పైగా నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. ఆయా సెంటర్లలో తమ వినియోగదారులకు రెండు నిమిషాల్లో బ్యాటరీ మార్చి ఇవ్వడానికి ఈ భాగస్వామ్యం దోహదం చేయనుందని క్వాంటమ్ ఎనర్జీ పేర్కొంది.

Quantum eScooters
Battery Smart

భారత కంపెనీలతో టిఐక్యు ఒప్పందాలు

హైదరాబాద్ : నగరంలో నిర్వహించిన బయో ఆసియా 2024లో భారత్‌లోని లైఫ్‌సైన్సెస్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ క్వీన్స్‌లాండ్ (టిఐక్యు) వెల్లడించింది. బయో ఆసియా సదస్సుకు గ్లోబల్ స్పాన్సర్‌గా వ్యవహరించనందుకు తమకు విశేష స్పందన లభించిందని పేర్కొంది. టిఐక్యు ఆధ్వర్యంలోని క్వీన్స్‌లాండ్ పరిశోధకులు, కంపెనీల నుంచి 8 మంది ప్రతినిధులు హాజరైనట్లు తెలిపింది.

భారత్, గ్లోబల్ సంస్థలతో ఆర్‌అండ్‌డి, ఇతర భాగస్వామ్యాలు కుదర్చుకున్నామని టిఐక్యు సౌత్ ఏసియా సీనియర్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమిషనర్ అభినవ్ భాటియా పేర్కొన్నారు.

కేంద్రానికి రూ.2441 కోట్ల ఎల్ఐసి డివిడెండ్

ముంబయి : దిగ్గజ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) కేంద్రానికి రూ.2441 కోట్ల భారీ డివిడెండ్‌ను ప్రకటించింది. శుక్రవారం న్యూఢిల్లీలలో రూ.2441,44,91,124 విలువ చేసే చెక్కును ఎల్ఐసి ఛైర్మన్ సిద్దార్థ మోహంతి ఇతర ఉన్నతాధికారులు కలిసి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఆర్థిక సేవల కార్యదర్శి వివేక్ జోషికి అందజేశారు. ఈ విషయాన్ని మంత్రి సీతారామన్ కార్యాలయం ఎక్స్‌లో పోస్ట్ చేసింది. గాంధీ నగర్‌లో గిఫ్ట్ సిటీలో ఏర్పాటు చేసిన ఎల్ఐసి ఇంటర్నేషనల్ బిజినెస్ సెంటర్‌ను మంత్రి వర్చ్యూవల్‌గా ప్రారంభించారు.

ఐసిఐసిఐ లంబార్డ్ రిటైల్ చీఫ్‌గా ఆనంద్ సింగ్

ముంబయి : జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఐసిఐసిఐ లంబార్డ్ తన రిటైల్, గవర్నమెంట్ బిజినెస్ చీఫ్‌గా ఆనంద్ సింగ్‌ను నియమించినట్లు ప్రకటించింది. ఆనంద్‌కు బిజినెస్ ఆపరేషన్స్, సేల్స్, మార్కెటింగ్, డిస్ట్రిబ్యూషన్‌లో విశేష అనుభవం ఉన్నట్లు పేర్కొంది. హెల్త్ మేనేజ్‌మెంట్ విభాగంలో దశాబ్దం పాటు అనుభవం కలిగి ఉన్నారని తెలిపింది. 2023 మార్చి ముగింపు నాటికి ఈ సంస్థకు దేశ వ్యాప్తంగా 305 శాఖలు, 12,865 మంది ఉద్యోగులు ఉన్నారు.

పిబిబిఎల్‌తో పేటియం ఒప్పందాలు రద్దు

న్యూఢిల్లీ : పేటియం పేమెంట్స్ బ్యాంకింగ్ లిమిటెడ్ (పిపిబిఎల్) నిబంధనల ఉల్లంఘనపై ఇటీవల ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో ఆ సంస్థతో పేటియం పలు ఒప్పందాలను రద్దు చేసుకుంది. పిపిబిఎల్‌తో తాము చేసుకున్న అంతర్గత ఒప్పందాలను ఉపసంహరించుకుంటున్నామని పేటియం మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్ శుక్రవారం పేర్కొంది. ఈ విషయమై తమ మధ్య పరస్పర అంగీకారం కుదిరిందని తెలిపింది. కాగా.. ఏ ఒప్పందాలను రద్దు చేసుకున్న విషయాన్ని స్పష్టంగా వెల్లడించలేదు. పేటియం యాప్, క్యూఆర్ కోడ్, సౌండ్ బాక్స్ కార్డ్ మెషిన్లు యధాతథంగా పని చేస్తాయని పేటియం తెలిపింది.

సంపాదకీయం

దిద్దుబాటు!

కేరళ లోకాయుక్త (సవరణ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారంనాడు ఆమోద ముద్ర వేయడం హర్షణీయం. కేరళ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులపై సంతకం చేయడానికి మొండిగా నిరాకరించి మోకాలడ్డిన గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ వైఖరికి ఇది చెంపపెట్టుగా భావించవచ్చు. ప్రజలెన్నుకున్న అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు ఆమోదం కోసం సుప్రీం కోర్టు గడపతొక్కి న్యాయ పోరాటం సాగించిన కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వానికిది ఘన విజయం. ఈ కేసు విచారణ సందర్భంగా గవర్నర్ తీరును సుప్రీం ధర్మాసనం తీవ్రంగా ఆక్షేపించడం, "రెండేళ్లుగా గవర్నర్ ఏం చేస్తున్నారు? బిల్లులు ఎందుకు నిలిపి ఉంచారు? ఇంతకాలం పాటు బిల్లులను తొక్కిపట్టడానికి కారణం ఎందుకు చెప్పలేదు? చట్టాలను రూపొందించే శాసనసభల అధికారాల్లో జోక్యం చేసుకునే విధంగా గవర్నర్ అధికారాలను దుర్వినియోగం చేయరాదు." అని సాక్షాత్తూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాల తరువాత కూడా గవర్నర్ ఖాన్ బిల్లులను ఆమోదించకుండా వాటిని రాష్ట్రపతికి పంపారు. మార్చి మూడోవారంలో సుప్రీం కోర్టులో ఆ కేసు విచారించనుండగా లోకాయుక్త బిల్లును రాష్ట్రపతి ఇప్పుడు ఆమోదించారు. కేంద్ర న్యాయ శాఖ క్లియరెన్స్ ఇవ్వడం ద్వారా ఆ బిల్లు రాజ్యాంగ విరుద్ధమన్న గవర్నర్ వాదన అసంబద్ధమని తేలిపోయింది. గవర్నర్ అపచారాన్ని రాష్ట్రపతి సరిదిద్దినట్టు అనుకోవచ్చు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు సాధ్యమైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలి. ద్రవ్య బిల్లులు మినహా మిగతావాటిని నిలుపుదల (విత్‌హోల్డ్) చేయడం, లేదా రాష్ట్రపతికి పంపడం చేయవచ్చు. నిలుపుదల చేస్తే ఏవైనా సెక్షన్లను సవరించడం గురించి లేదా బిల్లు మొత్తాన్ని పున:పరిశీలించాలంటూ వీలైనంత త్వరగా శాసనసభకు పంపాలి. శాసన సభ అదే బిల్లును తిరిగి ఆమోదించి పంపితే గవర్నర్ తప్పక ఆమోద ముద్ర వేయాలని ఈ ఆర్టికల్ స్పష్టంగా పేర్కొంది. అంటే ప్రజల చేత ఎన్నికైన శాసనసభ చేసిన బిల్లులను చట్ట రూపం దాల్చకుండా చేసే హక్కు, అధికారం గవర్నర్‌కు లేవని రాజ్యాంగం తేల్చి చెప్పింది. రాజ్యాంగ నిర్ణాయక సభ చర్చలను పరిశీలించినా రాష్ట్ర పాలనలో గవర్నర్ పాత్ర అలంకార ప్రాయమైనదనీ, ప్రజలెన్నుకున్న అసెంబ్లీ, ఆ ప్రాతిపదికన ఏర్పడిన ప్రభుత్వానిదే నిర్ణయాత్మక పాత్ర అని తేటతెల్లమవుతుంది. పంజాబ్, కేరళ, తమిళనాడు ప్రభుత్వాల కేసు విచారణ సందర్భంగా గవర్నర్లు ఎన్నికైన ప్రజా ప్రతినిధులు కారంటూ భారత ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్య ఎంతో అర్థవంతమైనది. తెలంగాణ గవర్నర్‌పై ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు 'సాధ్యమైనంత త్వరగా' అనేది రాజ్యాంగపరంగా చాలా ముఖ్యమైనదనీ, రాజ్యాంగబద్ధ పదవుల్లో వున్నవారు ఆ విషయాన్ని మరచిపోకూడదని పేర్కొన్న విషయం తెలిసిందే.

శాసనసభల ఎన్నికల్లో బిజెపియేతర పార్టీలకు మెజార్టీ వచ్చినా డబ్బు సంచులతో ఫిరాయింపులను ప్రోత్సహించి లేదా కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉసిగొలిపి బెదిరించడం, మరో అస్త్రంగా గవర్నర్లను ప్రయోగించి దొడ్డిదారిన తమ పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం కాషాయ పాలనలో సర్వసాధారణమైపోతోంది. ప్రతిపక్ష పాలిత రాష్ట్ర ప్రభుత్వాలకు గవర్నర్ల ద్వారా అడ్డంకులు కల్పించి, పాలన సాగనీయకుండా చేయడం మరో దుర్నీతి. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలు అక్కడి ప్రజలకందించాల్సిన అభివృద్ధి, సంక్షేమ చర్యలను అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే! రాజ్‌భవన్ ద్వారా రాజకీయాలు నడిపే విధానాలను బిజెపి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా విడనాడాలి. బరితెగించి వ్యవహరిస్తున్న కేరళ, తమిళనాడు, పంజాబ్, తెలంగాణ తదితర రాష్ట్రాల గవర్నర్లకు ముకుతాడు వెయ్యాలి. వారు చేసిన తప్పులను సరిదిద్దడం ఎంతో అవసరం. అలాగాకుండా ఏదో కంటి తుడుపు చర్యగానో లేక సుప్రీం ఆదేశాల నేపథ్యంలోనో ఈ బిల్లును మాత్రమే ఆమోదించి మిగతావాటిని తొక్కిపడితే ప్రజాస్వామ్య ప్రియులైన భారత ప్రజలు సహించబోరు కనుక అన్ని బిల్లులనూ త్వరగా ఆమోదించాలి.

మహనీయుల మాట



లాభాల కోసం జరిగే ఉత్పత్తి, సైన్సు యొక్క పూర్తి సామర్థ్యాన్ని ఎదగనివ్వదు. ఇక్కడ సైన్సు సామర్థ్యం మరింత ఎక్కువగా వినియోగించబడేది వినాశనకర కార్యకలాపాలకు మాత్రమే. మార్క్సిస్టు అవగాహన సైన్సును సమాజ సేవ కోసం వినియోగిస్తుంది.

- జె.డి. బెర్నాల్,
ఐరిష్ శాస్త్రవేత్త.

ప్రతిఘటనా స్వరం 'ప్రబీర్ పుర్కాయస్థ'

విశ్లేషణ

టి.కె. రాజాలక్ష్మి

ప్రజాస్వామ్యం తనంతట తానుగా స్వేచ్ఛకు హామీ ఇస్తుందా? లేక ఆ స్వేచ్ఛ కోసం పోరాడాల్సిన అవసరం ఉందా? భారత మీడియాలో ప్రగతిశీల వర్గాల వారు పరిమిత మీడియాను, పరిమిత ప్రజాస్వామ్యంగా భావిస్తారు. 2014లో నూతన ప్రభుత్వ ఏర్పాటు తర్వాత... రాజ్యాంగబద్ధంగా హామీ ఇవ్వబడిన స్వేచ్ఛను కూడా పొందలేక...దానిని రక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడిందని గడచిన దశాబ్దం రుజువు చేసింది. అత్యంత పరీక్షా సమయాలలో దేశంలోని జర్నలిస్టులు, విద్యావేత్తలు, కార్యకర్తలకు ఇదొక సవాల్‌గా తయారైంది.

వ్యక్తుల్ని, జర్నలిస్టుల్ని లక్ష్యంగా చేసుకోవడం కొత్తేమీ కాదు, అయితే ఎమర్జెన్సీ కాలంలో చేసిన విధంగా రాజ్యం పక్షపాత ధోరణితో ఉన్నప్పుడు, అలాంటి లక్ష్యం ఒక భిన్నమైన దృక్పథాన్ని తీసుకుంటుంది. అమాయకులపై నేరాలు మోపడం లేక ఆర్థిక నేర్పాల్ని ఆరోపించి అనాగరిక చట్టాల కింద ప్రజల్ని నిర్బంధంలో ఉంచే శిక్షాపూరిత ప్రక్రియగా మారింది.

ప్రబీర్ పుర్కాయస్థ సుశిక్షితుడైన ఇంజనీర్. పరిస్థితుల కారణంగా మీడియా వ్యక్తిగా మారిన ఆయన ఇటీవల వంద రోజుల జైలు నిర్బంధాన్ని పూర్తి చేశారు. "న్యూస్ క్లిక్" ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ వ్యవస్థాపకుడైన పుర్కాయస్థ దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద నిర్బంధంలో ఉంచారు. ఆయన అరెస్ట్ ద్వారా మీడియాలో, ముఖ్యంగా డిజిటల్ మీడియాలో పని చేస్తున్న వారికి అధికారులు ఒక హెచ్చరిక చేశారు.

రాజకీయ వేధింపులు, సమాజానికి ప్రమాదమనే పేరుతో చేసే గాలింపులు (విచ్ హంట్స్) పుర్కాయస్థకు కొత్తేమీ కాదు. స్వాతంత్ర్య భారత దేశానికి ఉన్నంత వయసు ఆయనది. డెబ్బై అయిదేళ్ల పుర్కాయస్థ రచించిన "కీపింగ్ అప్ ది గుడ్ ఫైట్: ఫ్రమ్ ది ఎమర్జన్సీ టు ది ప్రజంట్ డే" పుస్తకాన్ని లెఫ్ట్‌వర్డ్ వారు ప్రచురించారు. తన రాజకీయ ప్రస్థానాన్ని ఆ పుస్తకంలో వివరించారు. ఎమర్జెన్సీకి, "అప్రకటిత ఎమర్జెన్సీ"గా పిలువబడే ప్రస్తుత పరిస్థితికి మధ్య ఉన్న పోలికలను పుర్కాయస్థ తన మాటల్లో వివరించారు. అప్పుడూ, ఇప్పుడు కూడా అదే నిరంకుశత్వం ఉనికిలో ఉంది. అప్పుడు కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలను ఉపయోగించారు, ఇప్పుడు కూడా వాటిని కేంద్ర ప్రభుత్వం వినియోగించుకుంటోంది.



> **సమాజానికి ప్రమాదమనే పేరుతో చేసే గాలింపులు (విచ్ హంట్స్), రాజకీయ వేధింపులు పుర్కాయస్థకు కొత్తేమీ కాదు. స్వాతంత్ర్య భారత దేశానికి ఉన్నంత వయసు ఆయనది. డెబ్బై అయిదేళ్ల పుర్కాయస్థ రచించిన "కీపింగ్ అప్ ది గుడ్ ఫైట్: ఫ్రమ్ ది ఎమర్జన్సీ టు ది ప్రజంట్ డే" పుస్తకాన్ని లెఫ్ట్‌వర్డ్ వారు ప్రచురించారు. తన రాజకీయ ప్రస్థానాన్ని ఆ పుస్తకంలో వివరించారు. ఎమర్జెన్సీకి, "అప్రకటిత ఎమర్జెన్సీ"గా పిలువబడే ప్రస్తుత పరిస్థితికి మధ్య ఉన్న పోలికలను పుర్కాయస్థ తన మాటల్లో వివరించారు. అప్పుడూ, ఇప్పుడు కూడా అదే నిరంకుశత్వం ఉనికిలో ఉంది. అప్పుడు కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలను ఉపయోగించారు, ఇప్పుడు కూడా వాటిని కేంద్ర ప్రభుత్వం వినియోగించుకుంటోంది.**

నాటి ఎమర్జెన్సీ 1.0 'మీసా' (మెయింటెనెన్స్ ఆఫ్ ఇంటర్నల్ సెక్యూరిటీ యాక్ట్) చట్టాన్ని ఉపయోగిస్తే, కాంగ్రెస్ తీసుకొచ్చిన 'ఉపా' చట్టాన్ని ...మరింత తీవ్రతరం చేసి నేటి ఎమర్జెన్సీ 2.0లో కేంద్ర ప్రభుత్వం వినియోగంలోకి తీసుకొచ్చింది. 2019లో ఆ చట్టానికి చేసిన సవరణల ప్రకారం నేరం చేయలేదని రుజువు చేసుకునే భారాన్ని నిందితునిపై మోపుతూ బెయిల్‌ను కూడా మినహాయించింది.

ఎమర్జెన్సీని ప్రకటించిన 3 నెలల తర్వాత 1975 సెప్టెంబర్ 25న జెఎన్‌యు విద్యార్థిగా ఉన్న పుర్కాయస్థను ఢిల్లీ పోలీసులు లాక్కెళ్ళారు. అతడు విద్యార్థి సంఘం కార్యకర్త. జెఎన్‌యు విద్యార్థి సంఘం ఆఫీసు బేరర్‌కు (తరువాత ఆమెను పెళ్లి చేసుకున్నాడు) సన్నిహిత మిత్రుడు. పోలీసులు విద్యార్థి సంఘ అధ్యక్షుడు డి.పి.త్రిపాఠీ కోసం వెతుకుతూ పొరపాటున ప్రబీర్ పుర్కాయస్థను ఎత్తుకెళ్లారు. ఇదొక కిడ్నాపింగ్ కేసు. డి.పి.టి గా పిలువబడే త్రిపాఠీ, కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళడానికి, ఆ తరువాత నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించడానికి ముందు వామపక్ష విద్యార్థి రాజకీయాలకు సన్నిహితంగా ఉండేవాడు. ఆ తర్వాత పోలీసులు త్రిపాఠీని కూడా నిర్బంధించారు.

వామపక్ష రాజకీయాలకు జెఎన్‌యు పెట్టని కోటగా ప్రసిద్ధి. ముందు జాగ్రత్త చర్య పేరుతో నిర్బంధాలు, భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణకు, నిరసనల అణచివేతకు, ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా క్యాంపస్‌లో అన్ని రకాల వామపక్ష భావాలు కలిగిన విద్యార్థులు సమ్మెలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించేవారు. క్యాంపస్ లోపలికి పోలీసుల ప్రవేశం అంత తేలికేమీ కాదు. కానీ ఇతర విద్యార్థుల్ని తరగతులకు వెళ్ళనీయకుండా కొంత మంది విద్యార్థులు అడ్డుకుంటున్నారనే సాకుతో పోలీసులు క్యాంపస్ లోపలికి ప్రవేశించారు.

ఈ ప్రత్యేక కేసులో నాడు అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థినిగా ఉన్న మేనకా గాంధీ ఫిర్యాదుపైనే పోలీసులు క్యాంపస్ లోకి ప్రవేశించారు. త్రిపాఠీ అనుకొని పొరపాటుగా అరెస్ట్ చేసినప్పటికీ పుర్కాయస్థ 'మీసా' చట్టం కింద సంవత్సరం పాటు జైలుశిక్ష అనుభవించారు. అంతేకాక ఆయనను ఏకాంత కారాగారంలో ఉంచారు. నిర్బంధంలో ఉండడం ఆయనకిది మొదటి పర్యాయం. సురేంద్ర మోహన్ లాంటి సోషలిస్టుల నుండి జనసంఘ్ సభ్యుల దాకా ఒక స్థాయి రాజకీయ నాయకుల్ని కలిసే అవకాశం తనకెలా వచ్చిందో స్వీయ జ్ఞాపకాలలో వివరించారు పుర్కాయస్థ. జనసంఘ్‌కు చెందిన అరుణ్ జైట్లీ, మురళీ మనోహర్ జోషి లాంటి కొందరు నాయకులు కేంద్ర మంత్రులయ్యారు. ఒ.పి.కోహ్లీ లాంటి వారు రాజ్యసభ సభ్యులయ్యారు. తన కార్యకర్తల్ని ముందుగానే విడుదల చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వంతో ఆర్‌ఎస్‌ఎస్ రాయబారాలు, రాజీ ప్రయత్నాల గురించి తన రచనలో పుర్కాయస్థ వివరించారు.

సౌకర్యవంతమైన మధ్య తరగతి బెంగాలీ కుటుంబానికి చెందిన పుర్కాయస్థ ప్రయాణం స్వీయ పరివర్తనతో ప్రారంభమైంది. తన రాజకీయ ప్రస్థానం గురించి, సిపిఎం పార్టీలో కార్యకర్తగా మారడానికి తోడ్పడిన ప్రాపంచిక ఆలోచనల్ని ఈ పుస్తకం బహిర్గతం చేసింది. "మీరు ఎటువైపు ఉన్నారన్నదే అసలు ప్రశ్న" అంటారాయన. "నైతిక పోరాటం" అంటే ఏమిటి లేక నైతిక పోరాటాన్ని కొనసాగించాల్సిన అవసరం ఏమిటి, ఎవరు నైతిక పోరాటం చెయ్యాలనేది ఆయన వేస్తున్న కొన్ని ప్రశ్నలు. వార్తల్లో నిలిచిపోవాలనే కోరిక తనకు లేదనీ, "నైతిక పోరాటం" తనతోనే మొదలై, తనతోనే అంతం కాని విషయం స్పష్టమని అంటారు.

న్యాయం, శాస్త్రీయ ఆలోచన, సమ దృష్టి వంటి లక్షణాలు గల వ్యక్తిగా తన పరిణామ క్రమాన్ని, వ్యక్తిగత, రాజకీయ జ్ఞాపకాలతో కూడిన ఈ పుస్తకం మన ముందు వుంచుతుంది. పుస్తకం రెండు కాలాల మధ్య ఉన్న తేడాల్ని చూపించినప్పటికీ, "75 ఏళ్ళ లౌకిక, ప్రజాస్వామిక, రాజ్యాంగ నిర్దేశిత భారత గణతంత్ర సందర్భాన్ని" దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం ఉందని పుర్కాయస్థ పేర్కొంటారు.

హేతువాది నరేంద్ర దభోల్కర్, స్కాలర్ ఎంఎం కల్బుర్గి, కార్మిక సంఘ నాయకుడు, హేతువాది గోవింద్ పన్సారే, ప్రముఖ జర్నలిస్ట్ గౌరీ లంకేశ్ లాంటి వారి హత్యల్ని, భీమా కోరేగావ్ కేసులో 'ఉపా' చట్టం కింద జైలు నిర్బంధంలో ఉన్న మేధావులు, కార్యకర్తల అరెస్ట్‌ను ఆయన గుర్తు చేసుకుంటారు. నిర్బంధంలో ఉన్న వారు తమకు నచ్చిన మార్గంలో నిరసించే ప్రజాస్వామిక హక్కు, హేతుబద్ధత కోసం నిలబడి... ప్రతీఘాత, మతవాద, మితవాద హిందూత్వను సవాల్ చేశారు. ఈ మితవాద ఆధిపత్య కాలంలో, మతాంతర వివాహాలు చేసుకునే వారిపైన, గోరక్షణ పేరుతో మైనార్టీలపైన దాడులు సర్వసాధారణమయ్యాయి.

పుర్కాయస్థ 'న్యూస్ క్లిక్'ను 2009లో ప్రారంభించారు కానీ దానిని ఒక ప్రత్యేకమైన సంస్థగా భావించలేదు. ఇతర కొన్ని డిజిటల్ వేదికలు, ప్రధాన మీడియా స్రవంతి మాదిరిగా "ప్రజలపై దాడులు, జీవనోపాధి, హేతుబద్ధత"కు ముప్పు వాటిల్లినపుడు ప్రతిస్పందనగా వచ్చిన ప్రజల నిరసనలను 'న్యూస్ క్లిక్' కూడా ప్రపంచానికి తెలియజేస్తున్నది. ఇటువంటి ఘటనల కారణంగా రచయితలు, కళాకారులు, విద్యావేత్తలు, మేధావి వర్గానికి చెందిన అనేకమంది తమ సురక్షిత వలయాల నుండి బయటకి వస్తున్నారు. పుర్కాయస్థ భాగస్వామిగా ఉన్న శాస్త్ర విజ్ఞాన రంగం కూడా తన వంతు పాత్రను పోషించింది.

ప్రధాన స్రవంతి మీడియా అందించని నివేదికలు, అభిప్రాయాల్ని కూడా 'న్యూస్ క్లిక్' అందించింది. మీడియాలో కొన్ని రకాల నివేదికలు, బహుశా మీడియా వర్గ లక్షణాన్ని ఉద్దేశపూర్వకంగా మినహాయించడం గురించి వివరిస్తూ, కార్మికులు నగరంలో ప్రదర్శనలు చేస్తుంటే, ఆ కార్మికుల డిమాండ్ల గురించి కంటే కూడా ఆ ప్రదర్శనల వల్ల కలిగే ట్రాఫిక్ జామ్ గురించి వార్తలు ఎక్కువగా రాస్తుండడం తాను గమనించానని పుర్కాయస్థ పేర్కొంటారు.

గత ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ప్రధాన స్రవంతిలోని కొన్ని మీడియా వర్గాలు గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో కోవిడ్-19 వల్ల సంభవించిన అదనపు మరణాల గురించి నివేదించాయి. దాంతో, తమ కార్యాలయాలపై ఆదాయ పన్నుల శాఖ దాడులతో అవి భారీ మూల్యాన్ని చెల్లించాయి.

ఈ పుస్తకంలో 7 అధ్యాయాలు, 2 అనుబంధాలు, లలితా రామ్ దాస్ ముందుమాట ఉన్నాయి. పుర్కాయస్థ ఈ పుస్తకాన్ని రచిస్తున్నప్పటికే మనీ ల్యాండరింగ్ నిరోధక చట్టం కింద 'న్యూస్ క్లిక్'పై రెండు పర్యాయాలు దాడులు జరిగాయి. ఆరోపణలను సవాల్ చేస్తూ కోర్టుకు వెళ్ళారు. 2023 అక్టోబర్ 3న పుర్కాయస్థ తన సహచరునితో సహా అరెస్టయ్యారు. ఆ అరెస్ట్‌ను కూడా కోర్టులో సవాల్ చేశారు. రెండు వారాల అనంతరం, న్యూస్ క్లిక్ సిబ్బందికి జీతాలు అందనివిధంగా కంపెనీ ఖాతాల్ని స్తంభింపచేశారు.

పదేపదే జ్యుడీషియల్ కస్టడీని పొడిగించడంతో పుర్కాయస్థ ఇప్పటికీ జైల్లో ఉన్నారు. అనారోగ్య సమస్యలున్నప్పటికీ ఆయన స్ఫూర్తి ఏమాత్రం చెదరలేదు. 'న్యూస్ క్లిక్' సంస్థ నిధుల్ని స్తంభింపజేసినప్పటికీ వార్తల్ని అందించే పనిని కొనసాగిస్తున్నది. న్యూ ఢిల్లీలోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియాలో పుస్తకాన్ని ఆవిష్కరించిన రోజున, స్నేహితులు, సహచరులు, సానుభూతిపరులతో హాలు నిండిపోయింది.

1977 ఎమర్జెన్సీని తిరస్కరించిన వారిలో సాధారణ ప్రజలే ప్రధాన పాత్రధారులు. ప్రస్తుత సమయంలో దాడి తీవ్రత ఎక్కువగా ఉంటే అదే స్థాయిలో ప్రతిఘటన కూడా ఉంటుంది. "నాయకులు, అనుమతించిన దానికి మించి వ్యవహరిస్తే అదే ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్తార"ంటారు ప్రబీర్ పుర్కాయస్థ తన పుస్తకంలో.

("ఫ్రంట్ లైన్" సౌజన్యంతో)

బధిరులకు మెరుగైన సంకేత భాష అందేదెన్నడు?

సందర్భం

యం. అడివయ్య

మాటలు రావడానికి వినికిడి అత్యంత కీలకం. మనిషి మనుగడ సాగించాలంటే వినికిడి మూలమనే విషయాన్ని గుర్తించకపోవడం వలన పుట్టిన శిశువుల్లో అనేక మంది మూగ, చెవిటి పిల్లలుగా మారుతున్నారు. అందుకే వినికిడి లోపాన్ని గుర్తించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ 2007లో మార్చి 3ను అంతర్జాతీయ వినికిడి దినోత్సవంగా ప్రకటించింది. వినికిడి లోపానికి గురైన వారికి మెరుగైన చికిత్స, వినికిడి సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ప్రజలలో అవగాహన కల్పించడమే ప్రపంచ వినికిడి దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం.

ప్రపంచ జనాభాలో 20 శాతం కంటే ఎక్కువ మంది వినికిడి సమస్య కలిగి ఉన్నారు. 2050 నాటికి 700 మిలియన్ల మంది ప్రజలు వినికిడి లోపం కలిగి ఉంటారని అంచనా. 1000 మందిలో 1-3 మంది పిల్లలు వినికిడి లోపంతో పుడుతున్నారని, ప్రతి వెయ్యి మందిలో ఒకరిద్దరు బాల్యంలోనే శాశ్వత వినికిడి లోపంతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ప్రస్తుతం 110 కోట్ల మంది యువత వినికిడి లోపంతో బాధపడుతున్నారని అంచనా.

34 మిలియన్ల మంది పిల్లలు వినికిడి లోపం కలిగి ఉన్నారు. వినికిడి లోపం కలిగిన వారిలో 60 శాతం మందికి వినికిడి లోపం నివారించడానికి అవకాశం ఉంది. ప్రజల ఆరోగ్యాలను ప్రభావితం చేస్తున్న అనేక అంశాలలో వినికిడి సమస్య కూడా ఒక్కటి. పెద్ద శబ్దానికి గురికావడం, వృద్ధాప్యం, జ్వరాలు, చెవి ఇన్ఫెక్షన్లు వంటి కారణాలతో వినికిడి సమస్య ఏర్పడుతుంది. వినికిడి లోపం వలన అనేక మంది శారీరకంగా, మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. వినికిడి లోపం కలిగిన వారిలో 80 శాతం మందికి పైగా వినికిడి లోపం నివారణ కోసం ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు అందుబాటులో లేవు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వినికిడి లోపం కలిగిన విద్యార్థులకు పాఠశాలలు అందుబాటులో లేవు. పుట్టిన ప్రతి శిశువుకు వినికిడి పరీక్షలు చేయించాలి. ఆటోఎకోస్టిక్ ఎమిషన్ పరీక్ష చేసి వినికిడి సామర్థ్యాన్ని గుర్తించాలి. వినికిడి సామర్థ్యం 30 డిసిబెల్స్ కంటే ఎక్కువ ఉంటే భవిష్యత్తులో వినికిడి లోపం ఏర్పడే ప్రమాదం ఉంటుంది. బ్రెయిన్ స్టెమ్ ఎవకోడ్ రెస్పాన్స్ ఆడియోమెట్రి (బేరా) పరీక్ష ద్వారా వినికిడి లోపం ఎంత ఉందో తెలుస్తుంది. వినికిడి లోపాన్ని ముందే గుర్తిస్తే వినికిడి పరికరాలు వాడడం, కాక్లియర్ ఇంప్లాంట్ అమర్చడం వలన వినికిడి లోపం కలిగిన పిల్లలు కూడా అందరి పిల్లలతో సమానంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

ఇండియాలో వినికిడి లోపం సమస్య రోజురోజుకు తీవ్రమవుతున్నది. నేషనల్ శాంపిల్ సర్వే రిపోర్ట్ ప్రకారం ప్రతి లక్ష మందిలో 291 మంది తీవ్రమైన వినికిడి లోపం కలిగి ఉన్నారని, 14 ఏళ్ల లోపు చిన్నారుల్లో వినికిడి లోపం తీవ్రత ఎక్కువగా ఉందని అంచనా. దేశంలో ప్రతి సంవత్సరం సుమారుగా 30,000 మంది వినికిడి లోపంతో పుడుతున్నారని అంచనా. 50 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్న డయాబెటిక్ వ్యాధిగ్రస్థుల్లో 70 శాతం మందికి వినికిడి లోపం ఉంది. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వాహనాలు పెరగడం వలన, తీవ్రమైన శబ్ద కాలుష్యం వలన వినికిడి లోపం ఏర్పడడానికి మరో కారణం. వినికిడి లోపాన్ని గుర్తిస్తే తగ్గించడానికి అవకాశం ఉంది. పిల్లలు తల్లి కడుపులో ఉండగానే 16 వారాల గర్భ సమయంలోనే శబ్దాలను వినడం, పుట్టిన వెంటనే తల్లి గొంతును గుర్తుపట్టడం జరుగుతుంది. కొద్దిమంది పిల్లల్లో పుట్టుకతోనే వినికిడి లోపం ఉంటుంది. టీవీ సౌండ్ పెద్దగా పెట్టడం, దూరం నుండి పిలిస్తే పలకకపోవడం వంటి సమస్యలను పిల్లల వయస్సుతో పాటు వచ్చే మార్పులలో తేడా కన్పిస్తే వినికిడి లోపం ఉందో లేదో గమనించవచ్చు. వినికిడి లోపానికి మందు లేదు. వినికిడి పరికరాలు వాడడమే పరిష్కారం. ఇయర్‌ఫోన్స్ అతిగా వాడడం వలన వినికిడి శక్తి కోల్పోవడంతో పాటు మానసిక ఇబ్బందులు, అసహనం, జ్ఞాపకశక్తి కోల్పోవడం, నిద్ర లేకపోవడం, తలనొప్పి వంటి సమస్యల బారిన పడుతున్నట్లు అనేక సర్వేల్లో వెల్లడైంది.

మార్చి 3న అంతర్జాతీయ వినికిడి దినోత్సవం

2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం 40 శాతం వైకల్యం కలిగిన వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పొందేందుకు అర్హులు. కానీ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు మూగ, చెవిటి వికలాంగులకు 51 శాతం వైకల్య ధ్రువీకరణ పత్రం ఉంటేనే ప్రభుత్వ పథకాలు ఇస్తున్నాయి. అంటే 2016 ఆర్‌పిడబ్ల్యుడి చట్టాన్ని తుంగలో తొక్కుతున్నట్లే. 40 శాతం వైకల్యం కలిగిన మూగ చెవిటి వికలాంగులకు సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. బధిరుల కోసం సైన్ లాంగ్వేజ్ పాఠశాలలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాల సమాచారం, జీవోలు సైన్ లాంగ్వేజ్‌లో తేవాలి.

భారత ప్రభుత్వం 2000 ఫిబ్రవరిలో తీసుకువచ్చిన శబ్ద కాలుష్య చట్టం ప్రకారం పారిశ్రామిక ప్రాంతాల్లో పగటి పూట 75 డెసిబుల్స్, రాత్రి పూట 70 డెసిబుల్స్, వాణిజ్య ప్రాంతాల్లో పగటి పూట 65 డెసిబుల్స్, రాత్రిపూట 55 డెసిబుల్స్, నివాస ప్రాంతాల్లో పగటి పూట 55 డెసిబుల్స్, రాత్రి పూట 45 డెసిబుల్స్, నిశ్శబ్ద ప్రాంతాల్లో పగటి పూట 50 డెసిబుల్స్, రాత్రి పూట 40 డెసిబుల్స్ పరిమితి మాత్రమే ఉండాలి. కానీ విద్యాసంస్థలు, హాస్పిటళ్లు, కోర్టు భవనాలున్న ప్రాంతాల్లో 100 మీటర్ల దూరం వరకు నిశ్శబ్ద జోన్లుగా ప్రభుత్వం తీర్మానం చేసింది. వీటిని అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వాలది. 2000 సంవత్సరంలో ప్రభుత్వం ఆమోదించిన చట్టం అమలు, పర్యవేక్షణ లేకపోవడంతో శబ్ద కాలుష్యం తీవ్రత పెరగడం వలన వినికిడి లోపం ఏర్పడుతుంది. శబ్ద కాలుష్యాన్ని నియంత్రిన పెంచాల్సిన అవసరం ఉంది.

2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం 40 శాతం వైకల్యం కలిగిన వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పొందేందుకు అర్హులు. కానీ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు మూగ, చెవిటి వికలాంగులకు 51 శాతం వైకల్య ధ్రువీకరణ పత్రం ఉంటేనే ప్రభుత్వ పథకాలు ఇస్తున్నాయి. అంటే 2016 ఆర్‌పిడబ్ల్యుడి చట్టాన్ని తుంగలో తిక్కుతున్నట్లే. 40 శాతం వైకల్యం కలిగిన మూగ చెవిటి వికలాంగులకు సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. బధిరుల కోసం సైన్ లాంగ్వేజ్ పాఠశాలలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాల సమాచారం, జీవోలు సైన్ లాంగ్వేజ్‌లో తేవాలి. సామూహిక ప్రాంతాల్లో బాధిరుల కోసం సైన్ లాంగ్వేజ్ సహాయకులను ఏర్పాటు చేయాలి. 77 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో నేటికీ అమెరికన్ సైన్ లాంగ్వేజ్‌నే వాడుతున్నాం. ఇండియన్ సైన్ లాంగ్వేజ్ అభివృద్ధి పట్ల మన పాలకులకు చిత్తశుద్ధి లేదు. ఇండియన్ సైన్ లాంగ్వేజ్ అభివృద్ధితో దేశంలో ఉన్న మూగ, చెవిటి వికలాంగుల జీవితాల్లో వెలుగులు నిండుతాయి.

పెద్ద పెద్ద శబ్దాలు లేకుండా చూడడం, ఇయర్ ప్లగ్ వంటి రక్షణ పరికరాల వాడకం తదితర ప్రజారోగ్య చర్యలు చేపట్టడం వలన 50 శాతం వినికిడి లోపాన్ని నివారించవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. గర్భిణీ స్త్రీలలో సైటో మేఘలో వైరస్ ఇన్ఫెక్షన్ నివారించడం, గర్భధారణకు ముందు రుబెల్లా వ్యాక్సిన్ వాడడం, బాలికలు, స్త్రీలలో రోగనిరోధక శక్తిని పెంచేందుకు మందులు వాడకం ద్వారా పుట్టుకతో వచ్చే వినికిడి లోపాన్ని నివారించవచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, ప్రతిరోజు వ్యాయామం చేయడం, ధూమపానం, మద్యపానాన్ని నివారించడం వలన కూడా వినికిడి లోపాన్ని అరికట్టవచ్చు. సమాజంలో వినికిడి లోపం కలిగిన వారు ఒంటరి వారు కాదు. స్పీచ్ థెరపిస్ట్, వినికిడి సహాయ పరికరాలు అందుబాటులో ఉండడంతో పాటు సరైన చికిత్స తీసుకోవడం వలన వినికిడి లోపం కలిగిన వారు సాధారణ జీవితాన్ని కొనసాగించే అవకాశం ఉంది.

/వ్యాసకర్త ఎన్‌పిఆర్‌డి జాతీయ ఉపాధ్యక్షులు/

కవిత్వం

నాగళ్ళ పోరు దారిలో ...

అన్నదాతలపై గన్ను ఎక్కుపెట్టించేవు, నీవు తింటున్నది అన్నమేనా?
రాక్షసంగా రైతులను హింసపెట్టేవు, నీది ఒక మానవ జన్మమేనా?
కుక్కైన కరవదని అంటారు కదరా కూడుపెట్టిన చేతిని
మట్టిమనుషులు వాళ్ళు మాట తప్పి మూట గట్టుకోకపఖ్యాతిని !!

ఊసుపోక ఎవరు ఊరకే పనిమాలి ఉద్యమాలను చేయరు
పొద్దంత మట్టినే ముద్దులాడే వాళ్ళు యుద్ధాలను కోరరు
అపసవ్యమార్గాన అసలుకే ఎసరెడితె అంతు చూడక మానరు
-నాగళ్ళ-పొగరు చూపక ఆగరు !!

ఆకాశమార్గాన ఆమ్లవర్షాలను కురిపించి హింసించినా
బాధ్యతారహితంగ బాష్పవాయువులతో బాధించి భయపెట్టినా
శిక్షలకు జడిసి క్రమశిక్షణను మరచి తమ లక్ష్యాన్ని వదులుకోరు
-గమ్యాన్ని- చేరకా ఊరుకోరు !!

రోడ్లపై మేకులు దిగగొట్టి హీనంగ రహదార్లు బంధించినా
కళ్ళు మూసుకుపోయి బుల్లెట్లతో ఒళ్ళు జల్లెడగ మార్చేసినా
పంటభూములు వాళ్ళు ఫాలాక్షునైనను వెంటాడక మానరు
-మంటలై-ఎగిసి మండక మానరు !!

నాగేటిచాళ్ళలో నవ్వులై విరబూసి నేలనే నమ్మినోళ్ళు
నాగళ్ళ దారిలో నాదమై చిగురించి కాంతులై కమ్మినోళ్ళు
ధీశాలురూ మహా ధీరులు ధర్మమై దేశమంతా నిండినోళ్ళు
-కొందరు- చుక్కలై వెలిగినోళ్ళు !!

- గౌర్నాయుడు

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

నీటి కోసం రైతుల పోరాటం

- మళ్ళింపును అడ్డుకున్న పోలీసులు
- ఎంపి చెప్పినా వినని పోలీసులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

వేసవి సమీపిస్తున్న వేళ తెలుగుగంగ నీటి కోసం రైతన్నలు పోరుబాట పట్టారు. తాగునీటికే కాదు సాగు నీటికీ అవకాశం కల్పించాలంటూ తొట్టంబేడు మండలం లక్ష్మీపురం తెలుగు గంగ ఎస్కేప్ గేట్ల వద్ద శుక్రవారం నీటి మళ్ళింపుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న అధికారులు హుటాహుటిన పోలీసులను పంపి రైతులను అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సమయంలో అటుగా వెళ్తున్న తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తి విషయం తెలుసుకుని అక్కడకు వెళ్లారు. రైతులు తమ ఆవేదనను చెప్పారు. నీటి మళ్ళింపుకు రైతులకు అవకాశం ఇవ్వాలని పోలీసులను ఎంపి ఆదేశించారు. ఎంపి అటు వెళ్లగానే నీటిని మళ్ళిస్తున్న రైతులను పోలీసులుఅడ్డుకున్నారు. రైతులు ఎంత చెప్పినా వినకుండా దౌర్జన్యానికి దిగారు. తెలుగు గంగ ఎస్ఇ చెబితే తప్ప నీటిని మళ్ళించే ప్రసక్తి లేదని తెగేసి చెప్పడంతో చేసేది లేక రైతులు తిరుగుముఖం పట్టారు. తెలుగుగంగ నీటి ద్వారా తొట్టంబేడు, కేవీబీపురం మండలాల సరిహద్దుల్లోని కాలువ పరీవాహక ప్రాంతాల రైతులు పెద్ద ఎత్తున పంటలు సాగు చేశారు. కొందరు నేరుగా నీటిని వాడుకుంటుండగా, మరికొందరు చెరువులకు నీటిని మళ్ళించి తద్వారా ఆయకట్టు సాగుచేస్తున్నారు. అయితే కాలువలో నీటి ప్రవాహం తక్కువుగా ఉండడంతో సాగునీటి వినియోగానికి గంగ అధికారులు మోకాలడ్డుతున్నారు. దీంతో రైతులు తమ పంటలను కాపాడుకోవడం కోసం ఇలా సాగునీటి పోరాటానికి దిగారు

ఆర్‌బికెకు తాళం

- ఖాళీ సంచులు ఇవ్వడం లేదని రైతుల ఆగ్రహం
- జొన్నలు కొనుగోలు చేయడం లేదని నిరసన

ప్రజాశక్తి - గడివేముల (కర్నూలు)

సంచులు ఇవ్వడం లేదని గడివేల మండలం పెసరవాయి గ్రామంలోని రైతు భరోసా కేంద్రానికి రైతులు తాళం వేశారు. ఎకరాకు 20 క్వింటాలు చొప్పున ఐదు ఎకరాలకు 100 క్వింటాళ్ల చొప్పున రెండు వందల సంచులను రైతులకు ఇవ్వాలని ఆదేశాలు ఉన్న.. ఎకరాకు ఐదు సంచులు చొప్పున ఐదు ఎకరాలకు 25 సంచులు ఇస్తామని అధికారులు తెలిపారు. దీంతో ఆగ్రహించిన రైతులు రైతు భరోసా కేంద్రానికి తాళం వేసి నిరసన చేపట్టారు. పెసరవాయి గ్రామంలో 1300 ఎకరాల్లో జొన్న పంటను రైతులు సాగు చేశారు. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాకు రూ.3180 చొప్పున గిట్టుబాటు ధర ప్రకటించింది. ఒక్కొక్క రైతు నుంచి ఐదు ఎకరాలు చొప్పున 100 క్వింటాల జొన్నలను కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతులకు ఖాళీ సంచులు ఇవ్వకుండా, జొన్నలు కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆర్‌బికెకు తాళం వేసి నిరసన తెలిపారు. జొన్నలు కొనుగోలు చేయాలని, లేకుంటే కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపడతామని రైతులు హెచ్చరించారు.

జాతీయ క్వాంటమ్ మిషన్‌తో దేశ సాంకేతిక ప్రగతి

- గీతం ఐపిఎ సమావేశంలో ఎన్‌పిఎల్ డైరక్టర్ వేణుగోపాల్

ప్రజాశక్తి- మధురవాడ (విశాఖపట్నం)

గణిత భౌతిక శాస్త్రాలు, కంప్యూటర్ సైన్స్‌లోని మౌలిక అంశాల ఆధారంగా పనిచేసే క్వాంటమ్ టెక్నాలజీతో దేశ సాంకేతిక ప్రగతి భవిష్యత్తులో కొత్త పుంతలు తొక్కనుందని న్యూఢిల్లీలోని నేషనల్ ఫిజిక్స్ లేబోరేటరి (ఎన్‌పిఎల్) డైరక్టర్ ప్రొఫెసర్ అచంట వేణుగోపాల్ వెల్లడించారు. ఇందుకోసం భారత ప్రభుత్వం రూ.6వేల కోట్లతో నేషనల్ క్వాంటమ్ మిషన్ ఫండ్‌ను నెలకొల్పిందన్నారు. శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగం, ఐపిఎ విశాఖ శాఖ సంయుక్త ఆధ్వర్యాన యువ భౌతిక శాస్త్రవేత్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం కోసం ఇతర దేశాలపై ఆధారపడ కుండా పూర్తి స్వదేశీ పరిజ్ఞానం అభివృద్ధికి క్వాంటమ్ మిషన్ దోహదపడుతుందన్నారు. కొల్‌కత్తాలోని క్వాంటమ్ ఎకో సిస్టమ్స్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూఇటిసిఐ) డైరక్టర్ ప్రొఫెసర్ అరుణ్ కె.పతి, గీతం విశిష్ట ప్రొఫెసర్‌లు బి.ఆర్.టాటా, గురజాడ రవికుమార్. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కెఎస్.కృష్ణ మాట్లాడుతూక్వాంటమ్ కంప్యూటింగ్ పరిజ్ఞానం ద్వారా వివిధ రంగాలలో ప్రయోజనాలను వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

నెం.25/2023-24/టి2, నీట్ నెం.400 టు 402, తేది 29.02.2024
గుంటూరు జిల్లా పరిధిలోని వివిధ నియోజకవర్గములో ఎం.పి.లాడ్స్ నిధుల క్రింద మంజూరైన 3 పనులకు అంచనా విలువ : రూ.31.00 లక్షలకు టెండర్లు ది.04.03.2024 నుండి ఇ మార్కెట్ ప్లేస్ **www.apeprocurement.gov.in** ద్వారా కోరబడుచున్నవి.

సం/- కార్యనిర్వాహక ఇంజనీర్,
(పి.ఆర్) పి.ఐ.యు డివిజన్, గుంటూరు.
DIPRNo:13306/CL/ADVT/1/1/2021-22

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

PUBLIC NOTICE

Finkurve Financial Services LTD., through his **facilitated partner Augmont Gold Tech Pvt. Ltd.**, వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ: **06.03.2024** వ సమయం **10** గంటలకు **Augmont Gold For All, RSR Associates, D. No. : 5-37-52/A, 1st Floor, RCC building, 4/7 Brodipet, Ward-39, Guntur - 522002.** వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

RSR Associate : RSR-45766, RSRA-57480.

For More Details, Contact : Mr. Raju, Mob. : 9701920907

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

PUBLIC NOTICE

Finkurve Financial Services LTD. through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd. వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ: **06.03.2024** వ సమయం **10** గంటలకు **Augmont Gold For All, Door No. 26-25-29, 1st Floor, Gnavoluvari Street, Gandhi Nagar, BRTS Junction, Vijayawda - 520003.** వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

AUGMONT NELLORE BRANCH: AUGM-06367.
ONGOLE AUGMONT: ONGO-32172, ONGO-08118.
VIJAYWADA : VIJA-65727, VIJA-95753, VIJA-89800, VIJA-29137, VIJA-22238.

For More Details, Contact : Siva koteswar, Mob. : 9246750550

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
MANAPPURAM HOME FINANCE LTD.
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్: U65923K12010PIC039179

నమోదిత కార్యాలయం: IV/470A(పాతది)W/638A(కొత్తది) మణప్పురం హౌస్ వలపడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పోరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబాయి 400093, మహరాష్ట్ర. ఫోన్ నం.022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

స్వాదీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("యంఎహెచ్‌ఒఎఫ్ఐయన్") అధీకృత అధికారి అయిన దిగువసంతకందారుడు., సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను పిలుస్తు నోటీసులో పేర్కొన్న మొత్తం సదరు నోటీసు తేదీ నుండి 60రోజుల్లోగా మొత్తాన్ని చెల్లించవలసిందిగా డిమాండ్ నోటీసు జారీచేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని చెల్లంచుటలో విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 9తో చదవబడే సదరు చట్టం లోని సెక్షన్ 13 (4) క్రింద అతను/ఆమెకి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారుడు ఇందులో దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని జరిపే ఏవేని లావాదేవీలు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు లోబడి ఉంటాయని తెలియపరుచుచున్నాము.

క్ర. సం	రుణగ్రహీత/సహా-రుణగ్రహీతల పేరు/ ఎల్ఎఎన్/శాఖ	సృష్టింబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	డిమాండ్ నోటీసు పంపిన తేది మరియు మొత్తం బకాయి	స్వాధీనతా తేది
1	కొలకలూరి విక్టోరియ, కొలకలూరి సూర్యప్రకాశరావు/కొలకలూరి సంతోష్ కుమార్/ MHL00310002825/ విజయవాడ	డో.నం.2-135, ఆర్.ఎస్.నం.1224, నేషనల్ హైవే, తేలప్రోలు గ్రామ పంచాయతీ ఉంగూరు మండలం, వార్డు నం.2, పెనుయేలు ప్రేయర్ ప్రాదన మందిరం వద్ద, ఉంగుటూరు, పి.ఓ.తేలప్రోలు, కృష్ణ, ఆంధ్రప్రదేశ్, పిన్-521109.	11-12-2023 & Rs. 4,11,110/-	26-02-2024

తేది: 2 మార్చి, 2024
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా
Celebrating 100 Years of Trust 2024

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, 1వ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన, రుణదాతకు మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారిచే **ది.16.09.2023** తేదీన **భౌతికంగా స్వాధీనం** చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే ''ఎక్కడ ఉన్నది అక్కడే'' ''ఉన్నది ఉన్నట్లే'' మరియు ''యదాతథం'' ప్రాతిపదికపై **తేది.21.03.2024** అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని **ఋణగ్రహీతలు / హామీదారులు / సహపూచీదారులు: (1)** మెస్సర్స్ మద్దాల ఇండస్ట్రీస్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్స్ (i) శ్రీ వెంకట వీర రాఘవయ్య మద్దాల, (ii) శ్రీమతి విమల కుమారి మద్దాల, చిరునామా: బ్లాక్ నెం.43, ప్లాట్ నెం.5, ఆటోనగర్, ఆంధ్రప్రదేశ్-522001. **(2)** శ్రీ వెంకట వీర రాఘవయ్య మద్దాల, తండ్రి: శ్రీ యమ్.రామారావు, చిరునామా: డి.నెం.5-21-137/2, 2/14వ లైను, బ్రాడీపేట, గుంటూరు-522002. **(3)** శ్రీమతి విమల కుమారి మద్దాల, భర్త: శ్రీ వెంకట వీర రాఘవయ్య, చిరునామా: డి.నెం.5-21-137/2, 2/14వ లైను, బ్రాడీపేట, గుంటూరు-522002. **(4)** శ్రీ రామారావు మద్దాల, తండ్రి: శ్రీ వీర రాఘవయ్య మద్దాల, చిరునామా: డి.నెం. 5-21-194/1, 2/4వ లైను, బ్రాడీపేట, గుంటూరు-522002 నుంచి రుణదాత **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచి, ఫోన్: 0863-2222444 (G), 9985202444 (BM), 9676444469 (ABM)**, కు I) **PS (SSI) OD A/C NO. 2557000700085501** క్రింద బకాయిపడిన మొత్తం అగు **రూ.2,92,68,388.13/- (అక్షరాల రెండు కోట్ల తొంభై రెండు లక్షల అరవై ఎనిమిది వేల మూడు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మరియు పదమూడు పైసలు మాత్రమే) + 01.03.2024 నుండి** వడ్డీ మరియు ఖర్చులు మరియు II) **PSTL A/C NO. 2557001801151901** క్రింద బకాయిపడిన మొత్తం అగు **రూ.41,89,634/- (అక్షరాల నలభై ఒక్క లక్షల ఎనభై తొమ్మిది వేల ఆరు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) + 01.03.2024 నుండి** వడ్డీ మరియు ఖర్చులు వెరశి మొత్తము **రూ.3,34,58,022.13/- (అక్షరాల మూడు కోట్ల ముప్పై నాలుగు లక్షల యాభై ఎనిమిది వేల ఇరవై రెండు రూపాయలు మరియు పదమూడు పైసలు మాత్రమే)** మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు (లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరములు

గుంటూరు, పెదకాకాని మండలం, అగతవరప్పాడు, ఆటోనగర్, ఫేజ్-4, లక్ష్మీ స్టీల్ & లారీ స్టాండ్ దగ్గర, అసెస్మెంట్ నెం.2542, బ్లాక్ నెం.42, సర్వే నెం.189 నందు **మెస్సర్స్ మద్దాల ఇండస్ట్రీస్ మరియు ఇతరులకు చెందిన** 872.94 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.5 ఇండస్ట్రియల్ స్థలము మరియు అందులో నిర్మించిన భవనము ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.21; **దక్షిణం:** ప్లాట్ నెం.6; **పడమర:** 60 అ॥ వెడల్పుగల గ్రావెల్ రోడ్డు; **ఉత్తరం:** ప్లాట్ నెం.4. **అక్షాంశము: 16'10'50.07567"N మరియు రేఖాంశము: 80'28'57.48095"E.**

రిజర్వుధర: రూ.2,25,00,000/- (అక్షరాల రెండు కోట్ల ఇరవై ఐదు లక్షల రూపాయలు) (టిడియస్ 1% కలుపుకొని)
చెల్లించవలసిన బయానా: రూ.22,50,000/- (అక్షరాల ఇరవై రెండు లక్షల యాభై వేల రూపాయలు)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు / సహపూచీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించు కోగలరు.) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది) అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు **కర్ణాటక బ్యాంక్** యొక్క వెబ్‌సైట్ అనగా **www.karnatakabank.com** లో **"mortgaged assets for sale / Mega-E Auction"** హెడ్ క్రింద సందర్శించండి. **ఇ-వేలము 21.03.2024 తేదీన ఉ॥ 11.00 గం॥ నుండి ఉ॥ గం॥ 11.20 ని॥ల వరకు www.auctionbazaar.com** పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును **M/s.ARCA Emart Pvt. Ltd.** యొక్క వెబ్‌సైట్ **www.auctionbazaar.com** నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను **(తాత్కాలికంగా 20.03.2024న)** ఆన్‌లైన్ ద్వారా **M/s.ARCA Emart Pvt. Ltd.**, 7-1-28/1/A/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500016, సంప్రదించవలసిన నెం: **9603716999** (శ్రావణ్ జి), **9581498999** (హర్షిణి.ఎ), **8370969696** (బి.శివరామకృష్ణ), **Email-ID:- contact@auctionbazaar.com, support@auctionbazaar.com** నుండి పొందవచ్చును.

తేది: 29.02.2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్
మీ నమ్మకపు ఖాతా
(ఒక షెడ్యూలు వాణిజ్య బ్యాంక్)

జోనల్ ఆఫీసు: 07-01-58, కన్నోర్స్ హౌస్, లాల్‌బంగ్లా ఎదురుగా, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500 012.
రిజిస్టర్డు ఆఫీసు: ఉత్కర్ష్ టవర్, ఎన్‌హెచ్-31 (ఏయిర్‌పోర్టు రోడ్), సెహమల్‌పూర్, కాజీ సరాయి, హర్‌హువా, వారణాసి, ఉ.ప్ర.-221 105.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా దిగువ రుణగ్రహీతలకు ప్రకటన ఇవ్వడమేమనగా, వారిచేత బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయ అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెందారు మరియు రుణం నాన్-పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. వారిచే బ్యాంకుకు ఇచ్చిన వారి గతంలో తెలిసిన చిరునామా పై, ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి నోటీసులు జారీచేయబడినవి, దీనికి అదనంగా సదరు రుణగ్రహీతలకు వారికి సమాచారం నిమిత్తం ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేయబడుచున్నది.

క్ర. సం	బ్రాంచి పేరు	రుణ ఖాతా నం.	రుణగ్రహీత/ హామీదారు పేరు (ఆస్తి యజమాని)	ఎన్.పి.ఏ తేది	డిమాండ్ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తాలు
1	హైదరాబాద్	1542140000006596	పూలవర్తి జీవనంధం తండ్రి రమేష్ పూలవర్తి (తాకట్టుదారు) & పూలవర్తి కరుణ భర్త రమేష్ పూలవర్తి (సహ-రుణగ్రహీత)	03/11/2023	₹ 3,44,572/-

ఆస్తి/ల వివరణ: గురజ గ్రామం, ముదినెపల్లి (ఎండి) మండలం, కృష్ణా జిల్లా, ఎ.పి.-521325 వద్ద 121చ.గ.ల విస్తీర్ణంతో ఆర్.ఎస్.నం.215/1, పాత డోర్ నం.9-79 వద్దగల ఆస్తి యొక్క మొత్తం భాగం. ఆస్తికి సరిహద్దులు: తూర్పు: పూలవర్తి నాగేశ్వర రావు ఆస్తి, పడమర: పంచాయతి రోడ్డు, ఉత్తరం: సైటు ఆర్.సి.ఎం.చర్చి, దక్షిణం: పంచాయతి రోడ్డు.

పై రుణగ్రహీతలు మరియు వారి హామీదారులు (ఎవరైతే వర్తించునో వారు) సెక్షన్ 13(2) క్రింద, నోటీసు జారీచేసిన తేది నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇస్తున్నారు, విఫలం చెందిన ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ (సెక్యూరిటీ) ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల క్రింద నోటీసు జారీచేసిన తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకొంటారు.

తేది: 02.03.2024
ప్రదేశం: హైదరాబాద్

సం/-
(అధీకృత అధికారి)
ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.

భారత ప్రభుత్వం
రసాయనాలు & ఎరువుల మంత్రిత్వ శాఖ
రసాయనాలు మరియు పెట్రోకెమికల్ శాఖ

డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్స్ & పెట్రోకెమికల్స్ స్వల్పకాలిక ఒప్పంద ప్రాతిపదికతో సహా డిప్యూటేషన్‌పై పే మ్యాట్రిక్స్ **(రూ.67,700-2,08,700)** లెవల్ 11లో డిప్యూటీ ఇండస్ట్రియల్ అడ్వైజర్ రెండు పోస్టుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

వివరణాత్మక వివరాలు www.chemicals.gov.in వెబ్‌సైట్‌లో ఇవ్వబడ్డాయి. ఆసక్తిగల అభ్యర్థులు తమ సీవిని నిర్ణీత ఫార్మాట్‌లో సరైన విధానం ద్వారా ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు దిగువ పేర్కొన్న చిరునామాకు పంపవచ్చు:

మంజు సింగ్,
అండర్ సెక్రటరీ (అడ్మిన్),
డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్స్ & పెట్రోకెమికల్స్
రూమ్ నెం.434, సి-వింగ్, 2వ అంతస్తు,
శాస్త్రి భవన్, డా. ఆర్.పి.రోడ్, న్యూ ఢిల్లీ-110001.

cbc 02101/11/0002/2324

భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ
BHARATMALA ROAD TO PROSPERITY

జాతీయ రహదారుల చట్టం, 1956 లోని సెక్షన్ 3జి (3) క్రింద
కాంపిటెంట్ అథారిటీ, భూ సేకరణ ఎన్‌హెచ్-516 F మరియు సంయుక్త కలెక్టర్ వారి కార్యాలయం, కాకినాడ

రిఫ్.ఎల్6/118/2018 — తేదీ. 28.02.2024

బహిరంగ ప్రకటన

జాతీయ రహదారుల చట్టం 1956 లోని సెక్షన్ 3జి(3) క్రింద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో కాకినాడ జిల్లాలో కి.మీ. 0.000 - కి.మీ 40.621 వరకు జాతీయ రహదారి నెం. 16 నుండి కాకినాడ వాడరేవును కలుపుటలో భాగంగా జాతీయ రహదారి నెం.516F వాకలపూడి జంక్షన్ నుండి అన్నవరం బై పాస్ వరకు రహదారి (నాలుగు 4 లేనింగ్) నిర్వహణ మరియు ఆపరేషన్ కోసం.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో కాకినాడ జిల్లాలో కి.మీ. 0.000 - కి.మీ 40.621 వరకు జాతీయ రహదారి నెం.16 నుండి కాకినాడ వాడరేవును కలుపుటలో భాగంగా జాతీయ రహదారి నెం.516F లోని వాకలపూడి జంక్షన్ నుండి అన్నవరం బై పాస్ వరకు రహదారి నిర్మాణం (నాలుగు లేనింగ్) నిర్వహణ, మేనేజ్మెంటు మరియు ఆపరేషన్ కోసం భారత విశేష రాజపత్రంలో ప్రచురించబడిన S.O. నెం. 865 (ఇ) తేదీ: 26 ఫిబ్రవరి, 2024 భారత ప్రభుత్వం, రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ప్రకటన ప్రకారం జాతీయ రహదారుల చట్టం 1956 (48/1956) లోని సెక్షన్ 3డి (2) క్రింది తాకట్టు రుణభారాలు ఏవి లేకుండా దిగువ షెడ్యూలు లో తెలిపిన భూములు, కట్టడాలు మరియు చెట్లు మొదలగు వాటితో కేంద్ర ప్రభుత్వానికి సంక్రమించాయి. సదరు భూములలో ప్రయోజనం గల వ్యక్తులందరూ తమ భూములకు చెందిన డాక్యుమెంట్లు/పట్టాదారు పాసుపుస్తకాలు /టైటిల్ డీడ్స్ లేదా ఏవేనీ ఇతర సంబంధిత డాక్యుమెంట్లు యొక్క అసలు డాక్యుమెంట్లు మరియు జిరాక్స్ కాపీలతో వారికి ఏవేనీ కట్టడాలు ఉంటే ఆమోదిత ప్లాన్లు, పన్ను అసెస్మెంట్స్, పన్ను రసీదులతో స్వయంగా లేదా ఏజంట్లు ద్వారా లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా సమర్ధ ప్రాధికారి (NH-516F భూసేకరణ) మరియు సంయుక్త కలెక్టర్, కాకినాడ జిల్లా వారి సమక్షం లో దిగువ తెలిపిన విధముగా ప్రతి గ్రామానికి ఎదురుగా తెలిపిన తేదీలలో ఈ క్రింది తెలిపిన కార్యాలయంలో హాజరు కావలసిందిగా మరియు సదరు భూములలో వారి సంబంధిత ప్రయోజనం మరియు హక్కుల స్వభావాన్ని తెలియజేయవల్సిందిగా కోరబడుతున్నారు.

జిల్లా : కాకినాడ — రాష్ట్రం : ఆంధ్రప్రదేశ్

వ. నెం.	మండలం పేరు	గ్రామము పేరు	విచారణ కార్యాలయము పేరు	తేదీ మరియు సమయము
1		తొండంగి		
2		కోనా		
3		శృంగవృక్షం		
4	తొండంగి	ఏ. కొత్తపల్లి		
5		P.E.చిన్నయ్యపాలెం		
6		A.V. నగరం		
7		పొన్నాడ		
8		మూలపేట		
9		అమరవిల్లి	కలెక్టర్ వారి కార్యాలయం, కాకినాడ	12.03.2024 మంగళవారం ఉదయం 10.00 గం.లకు
10	యు. కొత్తపల్లి	ఎండపల్లి		
11		కొమరగిరి		
12		కొత్తపల్లి		
13		అమీనాబాద్		
14	కాకినాడ రూరల్	నేమం		
15		తమ్మవరం		
16	శంఖవరం	ఆరెంపూడి		
17		అన్నవరం		

Telugu
English

జిల్లా : కాకినాడ
సం/- కాంపిటెంట్ అథారిటీ, భూ సేకరణ ఎన్‌హెచ్-516 F మరియు సంయుక్త కలెక్టర్, కాకినాడ జిల్లా, కాకినాడ.

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
HDB FINANCIAL SERVICES
నమోదిత కార్యాలయం : రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
శాఖా కార్యాలయం : #76-8-10/1, ఫ్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

ఇ-వేలం విక్రయ నోటీసు

(రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/సాధారణ ప్రజలకు) (సర్ఫేసీ యాక్ట్, 2002 యొక్క రూల్ 9 (1)తో చదువుతూ రూల్ 8(6) క్రింద)
దిగువ సంతకందారు **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 క్రింద జారీచేయబడిన నోటీసు అనుసరించి దిగువ ఆస్తిని **స్వాధీనం చేసుకున్నారు,** దిగువ పేర్కొన్న రుణ ఖాతాలలో కంపెనీ బకాయిలను రియలైజేషన్ కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది మరియు అది అక్కడ అలాగే ప్రాతిపదికన"** వాటిని విక్రయించబడుతుంది.

దరఖాస్తుదారు మరియు సహ దరఖాస్తుదారు పేరు & చిరునామా: 1) గోల్డెన్ ఫ్లయి బ్రిక్స్, డో.నం.11/626, పొగాకు గోడౌన్ ఎర్రబాలెం రోడ్డు, మంగళగిరి, గుంటూరు జిల్లా, గుంటూరు-522503, ఆంధ్రప్రదేశ్. 2. షేక్ వలిజంద్, నం.2-249, మసీదు వీధి, నవులూరు, మంగళగిరి, నవులూరు, గుంటూరు-522503, ఆంధ్రప్రదేశ్. 3. షేక్.సాధిక్, నం.2-249, మసీదు వీధి, నవులూరు, మంగళగిరి, నవులూరు, గుంటూరు-522503, ఆంధ్రప్రదేశ్. 4. షేక్ ఆషా బేగం, డో.నం.2-249, మసీదు వీధి, నవులూరు, మంగళగిరి, నవులూరు, గుంటూరు-522503, ఆంధ్రప్రదేశ్.

ఖాతా నం.17444324 మరియు 4601999, పూర్తి బకాయి మొత్తాలు: 28 ఫిబ్రవరి,2024 నాటికి రూ.54,87,751/- (యాభై నాలుగు లక్షల ఎనభై ఏడు వేల ఏడు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే). **సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు: ..... నిల్.**

స్థిరాస్తి వివరాలు: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, నవులూరు గ్రామం డిఓ పంచాయతీ యొక్క డో.నం.192/1లో మూల్యాకనం నం.317, ఆర్‌సిసి భవనం అందులో బేరింగ్ డో.నం.2-249 తో సైట్ విస్తీర్ణం 83.88 చ.గ.లు. (70.13 చ.మీ.లు.) ఉన్న హద్దులు : ఉత్తరం : షేక్.మస్తాన్‌బీ ఆస్తి, దక్షిణం : విక్రేత అనగా.. షేక్ సిలార్ ఆస్తి, తూర్పు: షేక్ హుస్సేనిసా ఆస్తి మొదలైనవి, పడమర : పంచాయతీ బజార్.

గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, నవులూరు గ్రామం డిఓ పంచాయతీ యొక్క డో.నం.192/1 లో టాక్స్ రసీదు ప్రకారం మూల్యాంకనం నం.317, ఆర్‌సిసి భవనం బేరింగ్ డో.నం.2-249 తో పాటు సైట్ విస్తీర్ణం 77 చ.గ.లు. (64.37 చ.మీ.లు.) ఉన్న హద్దులు : ఉత్తరం : షేక్.వలిజాన్ ఆస్తి, దక్షిణం : పఠాన్ మస్తాన్ ఆస్తి, తూర్పు : షేక్ హుస్సేన్‌సా ఆస్తి మొదలైనవి., పడమర : పంచాయతీ బజార్.

రిజర్వు ధర	బయానా మొత్తం	బిడ్ పెంపుదల మొత్తాలు	వేలం తేదీ మరియు సమయం	ఇఎమ్‌డికు చివరి తేదీ మరియు సమయం
Rs.26,19,990/-	Rs.2,61,999/-	Rs.1,00,000/-	22-03-2024 at 11:00 AM to 12 Noon	21-02-2024 up to 06:00 PM

టెండరు కం వేలం అమ్మకపు నియమాలు మరియు నిబంధనలు:

1. 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్ https://www.vehicleduniya.com లేదా యాక్షన్ టైగర్ మొబైల్ ఆప్ ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ద్వారా వేలం అమ్మకం ఉంటుంది.

2. ఆసక్తిగల బిడ్డరుదారు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా https://www.vehicleduniya.com తో (https://www.vehicleduniya.com తో పేరును రిజిస్టర్‌చేయుటతో ఉచితంగా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును) పైన ఉన్న "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్"కి అనుకూలంగా డ్రా చేయబడిన రిజర్వ్ ధరలో 10% ఇఎమ్‌డి కోసం ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఇఎమ్‌డి చెల్లించబడుతుంది. వెబ్ పోర్టల్‌లో బిడ్డర్ నమోదు చేసిన తర్వాత (ఒకసారి), బిడ్ డాక్యుమెంట్‌లను సమర్పించే చివరి తేదీ మరియు సమయానికి ముందు వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలనుకుంటున్న బిడ్డర్/కొనుగోలుదారు కింది పత్రాల కాపీలను పొందవలసి ఉంటుంది. 1) ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ; 2) పాన్ కార్డ్ యొక్క కాపీ; 3) గుర్తింపు రుజువు/ చిరునామా రుజువు (కెవైసి) అనగా. ఓటరు ఐడి కార్డ్/ డ్రైవింగ్ లైసెన్స్/ పాస్‌పోర్ట్ మొదలైన వాటి యొక్క స్వీయ-ధృవీకరించబడిన కాపీ; అది లేకుండా బిడ్ తిరస్కరించబడుతుంది. అనుబంధం-2 మరియు 3 యొక్క స్కాన్ చేసిన కాపీని అప్‌లోడ్ చేయడం (వెబ్ పోర్టల్ https//www.vehicleduniya.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు: అప్పుడు సరిగ్గా పూరించిన తర్వాత మరియు సంతకం చేయడం కూడా అవసరం. లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ నెలకొల్పుట, డేటా అప్‌లోడింగ్‌చేయుట, బిడ్ పత్రాలు సమర్పించుట, ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్‌పై శిక్షణ/ డిమానుస్ట్రేషన్ మొ॥వాటిలో కావలసిన సహకారానికి సంప్రదించండి: **ఆర్ఎఫ్‌సి వెహికల్ దునియ ప్రైవేట్ లిమిటెడ్, 1వ అంతస్తు సరస్వతి ఛాయ దీన్‌దయాల్ చౌక్ జబల్‌పూర్, ఎమ్‌పి-482002, ఇమెయిల్ ఐడి:** www.vehicleduniya.com, **సంప్రదించాల్సిన వ్యక్తి పేరు/ మెయిల్ ఐడి సంప్రదించాల్సిన నం.1. యోగేష్ కుమార్/** yogesh@vehicleduniya.com, **ఫోన్.9109689799, 2. అలోక్ కుమార్/** auction@vehicleduniya.com **ఫోన్ : 9311958539**

3. వేలానికి ఉద్దేశించిన బిడ్డర్లు వ్యక్తిగతంగా హాజరు కావాలి మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అతను/ఆమె తన కోసం వేలం వేస్తున్నట్లు లిఖితపూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వాలి. అధీకృత వ్యక్తిని అనుమతించలేదు.

4. ఉద్దేశించిన బిడ్డర్లు మేనేజర్, మెసెర్స్. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, 76-8-10/1, ఎఫ్.నం-4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012, వేలం వేదిక : 76-8-10/1, ఎఫ్.నం-4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012 నుండి టెండర్ ఫారములను పొందగలరు.

5. ఉద్దేశించిన బిడ్డర్‌లు తమ బిడ్‌లను అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు సంబోధించిన సీల్డ్ ఎన్వలప్‌లలో సూచించిన టెండర్ ఫారమ్‌లో, రిజర్వ్ ధరలో 10 శాతం ఇఎమ్‌డి కోసం పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు సమర్పించాలి. "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్" కోసం 21.03.2024న సాయంత్రం 6 గంటలలోపు లేదా టెండర్-కమ్-వేలం విక్రయానికి అనుకూలంగా డ్రాని చేయడం ద్వారా తెలియజేయబడింది.

6. ఆస్తి మరియు ఇతర వివరాల తనిఖీ కొరకు, మెసెర్స్. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, 76-8-10/1, ఎఫ్.నం-4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012 - మహమ్మద్ ఖాసీం (7386748107) మరియు చింతపల్లి సతీష్ (9000249815) సంప్రదించగలరు "ఎక్కడ ఉన్నాయో" మరియు " ఏమి ఉన్నాయో" ఆధారంగా ఆస్తులు విక్రయించబడతాయి. టెండర్-కమ్-వేలం విక్రయం 22.03.2024న ఉదయం 10:30 గం.కు ఉద్దేశించిన బిడ్డర్‌ల సమక్షంలో సీలు చేయబడిన టెండర్‌లు తెరవబడతాయి. సాధారణంగా క్లోజ్డ్ టెండర్ల ద్వారా అదే జరిగినప్పటికీ, అధీకృత అధికారి తన స్వంత అభీష్టానుసారం, క్లోజ్డ్ టెండర్ ప్రక్రియలో అందుకున్న దానికంటే ఎక్కువ బిడ్‌ను కోట్ చేయాలనుకునే ఆసక్తిగల బిడ్డర్‌ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చు. ఒక ఈవెంట్, అత్యధిక బిడ్ చేసిన వ్యక్తికి విక్రయం ఇవ్వబడుతుంది. అయితే, విక్రయం హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క నిర్ధారణకు లోబడి ఉంటుంది.

7. విజయవంతమైన బిడ్డర్ సేల్ మొత్తంలో 25% (చెల్లించిన ఇఎమ్‌డితో సహా) వెంటనే అదే రోజున లేదా తర్వాత పని దినం కంటే అమ్మకం పూర్తయిన తర్వాత మరియు 75% బ్యాలెన్స్ మొత్తాన్ని ధృవీకరించిన అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు చెల్లించాలి. విఫలమైతే 25% ప్రారంభ డిపాజిట్ జప్తు చేయబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ అది తిరిగి చెల్లించబడదు. విజయవంతమైన బిడ్డర్, పైన పేర్కొన్న మొత్తం బిడ్ మొత్తంలో 25% చెల్లింపు చేయడంలో విఫలమైతే, తదుపరి విజయవంతమైన బిడ్డర్ పరిగణించబడతారు మరియు విక్రయాన్ని పూర్తి చేయడానికి అర్హులు.

8. ఇక్కడ నిర్దేశించిన కాల పరిమితిలోపు మొత్తం విక్రయ పరిశీలనను స్వీకరించిన తర్వాత మాత్రమే విజయవంతమైన కొనుగోలుదారుకు అనుకూలంగా అధీకృత అధికారి ద్వారా విక్రయ ధృవీకరణ పత్రం జారీ చేయబడుతుంది.

9. విజయవంతమైన కొనుగోలుదారు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము మొదలైనవి వంటి రవాణా కోసం చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులను చట్టం ప్రకారం వర్తించవచ్చు.

10. విజయవంతమైన బిడ్డర్ చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జిఎస్‌టి ఏదైనా ఉంటే, ప్రభుత్వం, ప్రభుత్వ బాధ్యతలు మరియు స్థానిక సంస్థలకు చెల్లించాలి.

11. అధీకృత అధికారికి టెండర్‌ను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను బిడ్ చేయడానికి మరియు ఏ కారణం చెప్పకుండానే వేలాన్ని మార్చడానికి/వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి మరియు ఎటువంటి కారణం చూపకుండా విక్రయానికి సంబంధించిన ఏవైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా అమ్మకానికి సంబంధించిన షరతులను సవరించడానికి సంపూర్ణ హక్కు ఉంటుంది.

ప్రదేశం : మంగళగిరి తేది : 28.02.2024 — సం/- అధీకృత అధికారి, మెసెర్స్. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ
ట్రాన్స్ పోర్ట్ భవన్, 1, పార్లమెంట్ స్ట్రీట్ , న్యూ ఢిల్లీ-110001
Letter No:Rc.L7/937/2022, Date: 14.08.2023
BHARATMALA ROAD TO PROSPERITY

బహిరంగ ప్రకటన

జాతీయ రహదారి పై నిర్మాణం కొరకు భూమి సేకరణ అందజేయుటకు అందులో ప్రయోజనం కలిగిన యజమానులు/వ్యక్తులందరికీ ప్రకటన.

కింద జారీ చేయబడిన నోటిఫికేషన్‌లో ప్రచురించబడిన పబ్లిక్ నోటీసును గమనించాల్సిందిగా భూమి యజమానులు/ప్రయోజనం కలిగిన వ్యక్తులందరినీ కోరడమైనది.

- అవార్డు ప్రకటన: కాంపిటెంట్ అథారిటీ భూ సేకరణ & జాయింట్-కలెక్టర్ ద్వారా సెక్షన్ గ్రీన్ ఫీల్డ్ అలైన్‌మెంట్. ఎన్టీఆర్ జిల్లా, విజయవాడకు సంబంధించి ఖమ్మం నుంచి విజయవాడకు నాలుగు లేనింగ్‌ల నిమిత్తం విజయవాడ రూరల్‌మండలం రాయనపాడు గ్రామంలో ఆర్.ఎస్.నెం.208/2బి మొదలైన వాటిలో 12181.04 చ.మీ.ల మేరకు అవార్డు నెం.05/2023, తేది. 30.06.2023 ఆమోదించబడింది.
- వారి పరిహారం మొత్తాన్ని 60 రోజుల కాల వ్యవధిలోపల వసూలు చేసుకోనుట కొరకు కొరడం మరియు
- సంతకందారునకు భూ అధిగ్రహణ చేయబడిన భూమిని స్వాధీనపరచవలసిందిగా లేదా ఆధీనం చేయవలసిందిగా కోరడమైనది.

క్ర. సం	ప్రచురించబడిన వార్తా పత్రికల పేర్లు	వార్తా పత్రికల తేది
1	ది హిందు (ఇంగ్లీషు)	06.12.2023
2	ప్రజాశక్తి (తెలుగు)	06.12.2023

నిర్దేశిత 60 రోజుల గడువు ది. 21.02.2024 ముగిసినది.
తమ బ్యాంకు ఖాతా వివరాలను అందించిన భూ యజమానులకు సంబంధించి పరిహారం మొత్తం వారి సంబంధిత ఖాతాలకు జమ చేయబడును. ఇంకా, ఆ సమయంలో సంబంధిత కార్యాలయాన్ని సంప్రదించిన వారికి కూడా చెల్లింపులు చేయబడును. మిగిలిన భూ యజమానులకు పరిహారం మొత్తం చెల్లింపుకు సంబంధించి, 06.12.2023 నాటి పబ్లిక్ నోటీసు ప్రకారం మొత్తం ఇప్పటికే టెండర్ చేయబడినందున వీలైనంత త్వరగా వారి చెల్లింపులను పొందడానికి ఈ కార్యాలయాన్ని సంప్రదించాలని వారిని మళ్లీ కోరడమైనది.
తదనుగుణంగా, భూయజమానులు/ఆసక్తిగల వ్యక్తులందరూ సేకరించిన భూమిని వెంటనే కింద సంతకం చేసిన వారికి అప్పగించవలసిందిగా కోరుతున్నారు, లేని పక్షంలో జాతీయ రహదారుల చట్టం 1956 లోని సెక్షన్ 3ఇ లోని సబ్-సెక్షన్ (2) ప్రకారం పోలీసు వారి సహకారంతో స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది.

సం./- కాంపిటెంట్ అథారిటీ భూ సేకరణ & జాయింట్-కలెక్టర్,
ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ

రోడ్లను మాత్రమే కాదు, జాతిని నిర్మిస్తుంది

రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
RELIGARE Values that bind | HOME LOANS
सपने आपके साथ हमारा

రిజిస్టర్డు ఆఫీసు: 1407, 14వ అంతస్తు, చిరంజీవ్ టవర్, 43, నెహ్రూ ప్లేస్, న్యూ ఢిల్లీ-110019.
కార్పొరేట్ ఆఫీసు: 8వ అంతస్తు, మాక్ష్ హౌస్, బ్లాక్-ఎ, డా॥ ఝా మార్గ్, ఓఖ్లా ఫేజ్-3, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఎస్టేట్, న్యూ ఢిల్లీ-110020, సిఐఎన్ నం. యు74899డిఎల్1993పిఎల్‌సి054259, వెబ్‌సైట్: www.religarehomeloans.com

స్వాధీనతా ప్రకటన ((అనుబంధం-4) రూల్ 8(1))

ఏదైతే, క్రింది సంతకందారు **మెసర్స్ రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్), నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (పూర్తిగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే స్వంతమైనది)తో నమోదిత ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) (ఇందు తదుపరి "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్"గా పేర్కొనబడును) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే, సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని తేది: **21.11.2022** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, **సాధు వెంకట శ్రీధర్ తండ్రి వెంకట సుబ్బారావు మరియు వసుంధర ఎం. తండ్రి రావు మల్లికార్జున మజేటి, నివాసం: డోర్ నం.1-4-74/3ఎఫ్, అరవింద వీధి, విధ్యాదరపురం, విజయవాడ అర్బన్, కామకోటినగర్, కృష్ణా, విజయవాడ, ఆం.ప్ర., మరియు: డోర్ నం.1-4-74/3ఎ, అరవింద రావు రోడ్, విధ్యాదరపురం, విజయవాడ, ఆం.ప్ర.-520012** అనువారిని, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా **18.11.2022** నుండి వడ్డీతోపాటు నోటీసులో పేర్కొనిన మొత్తాలు **రూ.14,68,273.53 పై.లు (రూపాయలు పద్నాలుగు లక్షల అరవై ఎనిమిది వేల రెండు వందల డెబ్బై మూడు మరియు యాభై మూడు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

"రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **27 ఫిబ్రవరి, 2024న** స్వాధీనంచేసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్"కు మొత్తాలు **రూ.14,68,273.53 పై.లు (రూపాయలు పద్నాలుగు లక్షల అరవై ఎనిమిది వేల రెండు వందల డెబ్బై మూడు మరియు యాభై మూడు మాత్రమే)** మరియు దానిపై **18.11.2022** నుండి వడ్డీ& ఇతర చార్జీలతోసహా చెల్లించుటకు లోబడి ఉంటుంది.

"అమ్మకం లేదా బదిలీచేయుట కొరకు నిర్ణయించిన తేదీకి ముందు ఏ సమయమునైనా, వెచ్చించిన అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోపాటు "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్" యొక్క బకాయిలను ఒకవేళ రుణగ్రహీత క్లియర్ చేసినట్లైతే, "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్" ద్వారా సెక్యూర్డ్ అసెట్స్‌ఉ అమ్మకం లేదా బదిలీ చేయబడదు మరియు "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్" చేత సెక్యూర్డ్ అసెట్స్ బదిలీ లేదా అమ్మకం కొరకు తదేరి చర్య తీసుకోబడదు. చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

ఆస్తి యొక్క షెడ్యూలు:
ఎస్ఎస్‌సి కాలనీ, గొల్లపూడి, విజయవాడ రూరల్ మండలం, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. వద్ద ఆర్.ఎస్.నం.89/1, సాయి ఎంక్లేవ్, డోర్ నం.3-19 లోగల 21చ.అ.ల పార్కింగ్ ఏరియా, 149చ.అ.ల ఉమ్మడి ఏరియా, 746.60చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన 940చ.గ.ల విస్తీర్ణంతో మూడవ అంతస్తులోని ఫ్లాట్ నం.306గల ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: మెట్లు, దక్షిణం: ఒపెన్ టు స్కై, తూర్పు: ఉమ్మడి కారిడార్& లిఫ్టు, పడమర: ఒపెన్ టు స్కై.

ప్రదేశం: విజయవాడ
తేది: 27.02.2024

అధీకృత అధికారి,
రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్.

జెఎన్‌టియు వసి శ్రీనివాసరావుతో మాట్లాడుతున్న అమెరికా పెన్‌స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధులు

జెఎన్‌టియులో అమెరికా పెన్‌స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధులు

- డిగ్రీ ప్రోగ్రాం, పరిశోధన సహకారంపై చర్చ

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు ఉపకులపతి ఆచార్య జివిఆర్.శ్రీనివాసరావు వర్సిటీ ఉన్నతాధికారులతో కలిసి అమెరికా పెన్‌స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధులతో శుక్రవారం నాడు కాన్ఫరెన్స్ హాల్లో భేటీ అయ్యారు. అనంతపురం జెఎన్‌టియులో జరిగిన ఈ భేటీలో డిగ్రీ ప్రోగ్రాం, పరిశోధనలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా జెఎన్‌టియు వసి మాట్లాడుతూ డిగ్రీ ప్రోగ్రాం, పరిశోధన సహకారం, ప్రాజెక్ట్ ఎక్స్ఛేంజ్ తదితర అంశాలపై చర్చించినామన్నారు. ఈ కార్యక్రమంలో పెన్ స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధులు డాక్టర్ హమీద్ అన్వార్, డాక్టర్ వెంకటరామన్, డాక్టర్ సాయి రామ్, డాక్టర్ టాడ్ ఫర్స్, టిపి.రెడ్డి, యూనివర్సిటీ రెక్టార్ ఎ.విజయ కుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, ఫారెన్ అఫైర్స్ డైరెక్టర్ పి.సుజాత, వి.సుమలత, ఇ.కేశవరెడ్డి, సి.శోభాబిందు నగరు, ఎస్.వి.శాలి, వి.బి.చిత్ర, కళాశాల ప్రిన్సిపాల్ ఎవి.సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఇ.అరుణ కాంతి, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపిస్ట్ పోస్టుల భర్తీ

ప్రజాశక్తి-పాడేరు టౌన్

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఆయా మండలాల్లో భవిత కేంద్రాలలో ఫిజియోథెరపీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సమగ్ర శిక్ష జిల్లా అదనపు పథక సమన్వయకర్త (ఎపిసి) పి.బ్రహ్మాజీరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ తో పాటు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం, కళాశాలలో బ్యాచ్ లర్ ఆఫ్ ఫిజియోథెరపీ డిగ్రీలో ఉత్తీర్ణత కలిగి ఉండాలని తెలిపారు. దరఖాస్తులను గడువులోపు పాడేరు పిఎంఆర్‌సిలోని సమగ్ర శిక్ష కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో ఆశాల ఆందోళన

కోల్‌కతా : తమ డిమాండ్ల సాధన కోసం పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఆశా వర్కర్లు శుక్రవారం భారీ ఆందోళనకు దిగారు. రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలని, కార్మికులు, ఫెసిలిటేటర్లకు ప్రభుత్వ ఉద్యోగి హోదా ఇవ్వాలని, పదవీ విరమణ ప్రోత్సాహకంలో భాగంగా పెన్షన్, పారదర్శకంగా నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆశాల ఆందోళనకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎమ్‌డి సలీం మద్దతు తెలిపారు. వారినుద్దేశించి మాట్లాడారు. ఆశాల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు మధుజా సేన్‌రాయ్, గార్గి చటర్జీ తదితరులు పాల్గొన్నారు.

కోల్‌కతాలో ఆందోళన చేస్తున్న ఆశాలను అడ్డుకుంటున్న పోలీసులు

వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రూ.25 పెంపు

న్యూఢిల్లీ : వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రూ.25 పెరిగింది. పెరిగిన ధరలు శుక్రవారం నుంచే అమల్లోకి రానున్నట్లు చమురు సంస్థలు ప్రకటించాయి. తాజా ధరల పెంపుతో .. ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ రిటైల్ ధర రూ.1,795కి చేరింది. ముంబయిలో సిలిండర్ ధర రూ.1,749, చెన్నై, కోల్‌కతాల్లో వరుసగా రూ.1,960, 1,911కి చేరింది. నెలరోజుల వ్యవధిలో రూ. 39 పెరిగింది. గతేడాది డిసెంబర్‌లో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను రూ.21 పెంచింది. నూతన సంవత్సరం సందర్భంగా 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను సిలిండర్‌కు రూ.39.50 తగ్గించినట్లు ప్రకటించింది. ఫిబ్రవరి 1న గ్యాస్ సిలిండర్‌పై రూ.14 పెంచుతున్నట్లు ప్రకటించింది. శుక్రవారం నుంచి రూ.25 పెంచుతున్నట్లు చమురు సంస్థలు ప్రకటించాయి. దీంతో నెలరోజుల వ్యవధిలో రెండు సార్లు పెంచుతూ సరిసమానం చేశాయి. గృహ వినియోగ ఎల్‌పిజి సిలిండర్ (14.2) ధర యథాతథంగానే కొనసాగుతుందని చమురు సంస్థలు తెలిపాయి.

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India Relationship beyond banking
అరండల్‌పేట బ్రాంచి, డి.నెం.4-12-40, పి.యస్.కాంప్లెక్స్, కొరిటెపాడు మెయిన్ రోడ్డు, గుంటూరు-522007. ఫోన్: 0863-2271005

సంక్షిప్త డిమాండ్ నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద-జారీచేయబడిన నోటీసు)

ఋణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు తనఖాదారు (లు) యొక్క పేర్లు మరియు చిరునామా: 1) M/s.SS డిజిటల్స్, యజమాని: శ్రీమతి నెల్లూరి ప్రమీల, భర్త: కొండలరావు, డి.నెం.6-4-94/C, 5/2, అరండల్‌పేట, గుంటూరు-522002. ఫోన్: +91 7661089992. 2) శ్రీమతి నెల్లూరి ప్రమీల, భర్త: కొండలరావు, డి.నెం.4-8-125, సాకేతపురం, గుంటూరు-522002. ఫోన్: +91 7661089992. హామీదారు(లు)/తనఖాదారు(లు): శ్రీమతి కాశిన ఆదిలక్ష్మి, భర్త: రామకృష్ణారెడ్డి, హెచ్.నెం.25-16-48ఎ, శ్రీనివాసరావుతోట, 12/3వ లైను, టుబాకో బోర్డు ఎదురు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004. ఫోన్: +91 8143538683.
లోన్ ఖాతా : Term Loan 567970410000017
మంజూరైన పరిధి : రూ.15,00,000/-,
బకాయిసొమ్ము : రూ.11,98,428/- + 30-11-2022 తేదీ నుండి వడ్డీ.
పైన పేర్కొనబడిన ఋణసౌకర్యములు ఈ క్రింద తనఖావుంచబడిన ఆస్తులపై మంజూరు చేయడమైనది. (బ్యాంకుకు తనఖావుంచబడిన ఆస్తులు / ఆస్తి యొక్క వివరములు):
ఆస్తి వివరములు: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా యొక్క లిమిట్స్, శ్రీనివాసరావుతోట, 12/3వ లైను, డి.నెం.4/1బి, ఆర్.అగ్రహారం గ్రామము, బ్లాక్ నెం.20 & 21, పట్టా నెం.1053, అసెస్‌మెంట్ నెం.3-73-77/DN/1, డోర్ నెం.25-16-48/A నందు హామీదారురాలు శ్రీమతి కాశిన ఆదిలక్ష్మికి చెందిన 82.8 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందలి ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: యస్‌కె.మొహమ్మద్ హుస్సేన్ యొక్క ఆస్తి-39 అ॥; దక్షిణం: ఈగ అనసూయ యొక్క ఆస్తి-19 అ॥; పడమర: షేక్ ఫాతిమాబీ యొక్క ఆస్తి-39.6 అ॥; ఉత్తరం: 20 అ॥ వెడల్పుగల రోడ్డు-19 అ॥.
పైన చెప్పబడిన ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులు బ్యాంక్ ఆఫ్ ఇండియా, అరండల్‌పేట బ్రాంచి వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చి యున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి ఋణగ్రహీత/ హామీదారు/ తనఖాదారులు సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము తేది.29-12-2022 న నిరర్థక ఖాతాగా పరిగణించబడినది. బ్యాంకు పైన పేర్కొనబడిన తనఖావుంచిన ఆస్తులపై చర్య తీసుకొనుటకు ఉపక్రమించి ఋణగ్రహీతకు తేది.26-05-2023న రిజిష్టర్ పోస్టు ద్వారా పంపించిన డిమాండ్ నోటీసు చిరునామాలో లేరని బట్వాడా కాకుండా తిరిగి వచ్చినందున ఈ ప్రకటన జారీచేయడమైనది. సదరు ఋణగ్రహీత/ హామీదారు/ తనఖాదారులు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం ఋణగ్రహీత/ హామీదారు/ తనఖాదారులు పైన తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.
ప్రదేశం: గుంటూరు, తేది: 01-03-2024 సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
అంగలూరు బ్రాంచ్ (1313) డో.నెం.3/116, అంగలూరు-521330, కృష్ణా జిల్లా, ఎ.పి. ఫోన్:8331015684

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు
టు:
(1) శ్రీ మన్నెం మోహన రావు (తనఖాదారు & ఋణగహీత), తండ్రి: యం. బసవయ్య, డి.నెం. 2/75, కాకర్ల వారి వీధి, గుడివాడ మండలం, గుడివాడ-521301.
డియర్ సర్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, అంగలూరు (1313) బ్రాంచ్ నుండి శ్రీ మన్నెం మోహనరావు, తండ్రి: యం. బసవయ్య పొందిన లోన్స్ / ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	వడ్డీతో కలిపి ఈ తేది నాటికి బకాయి మొత్తం	వడ్డీ రేటు
CROP LOAN A/c No. 1313840007943	రూ. 15,00,000/- తేది: 29/05/2018	రూ. 16,61,363/-	15.15%
MSME TERM LOAN A/c No. 1313768000363	రూ. 9,00,000/- తేది: 16/11/2020	రూ. 4,52,483.45	13.75%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 14.02.2024 న నిరర్ధక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.21,13,846.45/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల పదమూడు వేల ఎనిమిది వందల నలభై ఆరు రూపాయలు మరియు నలభై ఐదు పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది. SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.
తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి
కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రీ, గుడివాడ మండలం, మల్లాయపాలెం గ్రామ పంచాయతి ఏరియాలోని ఆర్.ఎస్.నెం.లు 78/1, 401/1, ఎల్.పి. నెం.38/86, ప్లాట్ నెం.లు 44, 45, 46 మరియు 47 (భాగం) లోని 500 చ॥గ॥లు లేదా 418 చ॥మీ॥ల విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు: ఉత్తరం: 40'-0'' వెడల్పు గల బజారు - 60'.00'', దక్షిణం: కొల్లి మంగమ్మ & బేతనపల్లి అనూరాధలు అమ్మిన స్థలం - 60'.00'', తూర్పు: మాలిరెడ్డి రాజశేఖర రెడ్డి యొక్క స్థలం 75'.0'', పడమర: ఉమ్మడి దారి 75'.0'', టైటిల్ హోల్డర్: శ్రీ మన్నెం మోహన రావు, తండ్రి: యం. బసవయ్య.
తేది: 15.02.2024, ప్రదేశం : అంగలూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సమ్మర్ అలవెన్స్‌కు మంగళం

- కేంద్ర ప్రభుత్వ విధానాలతో రెండేళ్లుగా చెల్లింపులు నిల్
- ఉపాధి కూలీలకు తప్పని పని భారం
- ఈ ఏడాదైనా అందించాలని వినతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉపాధి హామీ కార్మికులకు వేసవిలో అందించే సమ్మర్ అలవెన్సులకు కేంద్ర ప్రభుత్వం రెండేళ్లుగా మంగళం పలికింది. ప్రతియేటా వేసవి నేపథ్యంలో నాలుగు నెలల పాటు ఉపాధి హామీ కూలీలకు సమ్మర్ అలవెన్సులు చట్టం ప్రకారం అందించాలని ఉంది. వేసవి నేపథ్యంలో పనిగంటలు తగ్గించి వేసవి అలవెన్స్‌ను ప్రభుత్వం అందిస్తుంది. ఆ విధంగా ఫిబ్రవరిలో 20 శాతం, మార్చి 25 శాతం, ఏప్రిల్, మే 30 శాతం, జూన్‌లో 20 శాతం సమ్మర్ అలవెన్స్ అందించేవారు. అయా రాష్ట్రాలు ఏర్పాటు చేసుకున్న సాఫ్ట్‌వేర్ ద్వారా అలవెన్స్ వివరాలు పొందుపర్చేవారు. కేంద్ర ప్రభుత్వమే స్వయంగా రూపొందించిన ఎన్‌ఐసి సాఫ్ట్‌వేర్ ద్వారా పనులు చేపడుతున్న క్రమంలో సమ్మర్ అలవెన్స్ ఆప్షన్ లేదు. కార్మిక సంఘాల నాయకులు అధికారులను ప్రశ్నిస్తే ఉదయం 6 గంటలకే పనులు ప్రారంభించి 11 గంటలకు ముగిస్తామని సమాధానం చెప్పుకొచ్చారు. అయితే ఆచరణలో భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఫొటో అప్‌లోడ్ సమస్యల కారణంగా ఉపాధి కూలీలు పని ముగించుకుని తిరిగి ఇంటికి చేరుకునే నాటికి మధ్యాహ్నం 2 గంటలవుతుంది. వేసవిలో పనులు చేస్తున్నప్పటికీ సమ్మర్ అలవెన్స్‌లు అందించడంలేదని కార్మికులు వాపోతున్నారు. ఉపాధి పనుల కల్పన లో కేంద్ర ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల ఫలితమేనని స్పష్టమవుతుంది.

జిల్లాలో ఆరు లక్షల పైగా జాబ్ కార్డులు

జిల్లాలో 1.89 లక్షల జాబ్ కార్డులు ఉన్నాయి. గ్రామాల్లో వ్యవసాయ కార్మికులతో పాటు పట్టభద్రులైన నిరుద్యోగులైన యువత కూడా ఈ పథకం ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఉపాధి పనులకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ 2022 నుంచి కేంద్ర కనుసన్నల్లోకి వెళ్లిన విషయం విదితమే. ఉపాధిపనులు గుర్తించడం నుంచి మార్పులు, చేర్పుల వరకు కేంద్ర ప్రభుత్వమే స్వయంగా పర్యవేక్షిస్తోంది. అప్పటి వరకూ వినియోగించిన టిజిఎ సాఫ్ట్ వేర్ స్థానంలో నేషనల్ ఎన్‌ఫర్‌మెటిక్ సెంటర్ (ఐఎన్‌ఐసి) సర్వర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీని ద్వారానే ఉపాధిహామీ పనులు వివరాలు పొందుపరుస్తూ పనులు నిర్వహిస్తున్నారు. కరోనా నియంత్రణలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన లాక్ డౌన్ జన జీవనాన్ని పూర్తిగా స్తంభింప చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో గడిచిన రెండేళ్లలో గ్రామాలలో కూలీలకు ఉపాధి పనులు కల్పించడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఈ పనులే కీలక భూమికను పోషించాయి.

ఉపాధి చట్టానికి తూట్లు

గ్రామీణ ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించాలని వామపక్ష పార్టీలు పోరాడి సాధించిన ఉపాధి చట్టానికి గత కాంగ్రెస్ ప్రభుత్వ, ప్రస్తుత బీజేపీ అమలులో తూట్లు పొడుస్తున్నాయి. కేంద్ర బడ్జెట్లో నిధుల కోత ప్రతియేటా పరిపాటిగా మారింది. అధికార యంత్రాంగం నిర్లక్ష్యం మరో కారణంగా తెలుస్తుంది. అవినీతి అక్రమాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. ఉపాధి హామీ చట్టం ప్రకారం ఎవరైనా కూలీ పని అడిగిన 14 రోజుల్లో పని కల్పించాల్సి ఉంటుంది. లేని పక్షంలో నిరుద్యోగ భృతి చెల్లించాలి. కానీ గ్రామాల్లో నిబంధనలు సక్రమంగా అమలు కావడం లేదు. నూతన విధానం ద్వారా ప్రతీ పనికి జియోట్యాగింగ్ చేసిన తర్వాత నే పనులను ప్రారంభిస్తున్నారు. ఉపాధిహామీలో వస్తున్న మార్పులు, అలవెన్సులు ఆప్షన్ లేకపోవడంతో ఉపాధి కూలీలు నిరాశ చెందుతున్నారు.

ఏజెన్సీ ఉత్పత్తులకు అధిక ధర వచ్చేలా చర్యలు

- ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే

ప్రజాశక్తి-రంపచోడవరం

ఏజెన్సీలోని ఉత్పత్తులు తక్కువ ధరకు కొనుగోలు చేసి, మైదాన ప్రాంతంలో చాలా ఎక్కువ రేట్లకు అమ్మి అధిక లాభాలు పొందుతున్నారని, ఈ ఉత్పత్తులకు ఏజెన్సీలోనే ఎక్కువ ధర వచ్చే విధంగా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే ఆదేశించారు. తాటిచెట్లు, పనస పండులు, కర్ర పెండ్లం ద్వారా వివిధ రకాల ఆహార పదార్థాలు తయారీకి సంబంధించి మండలంలోని పందిరి మామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో ఏడు మండలాలకు సంబంధించిన వ్యవసాయ, ఉద్యానవన మండల అధికారులు, ఆయా శాఖల సచివాలయ అసిస్టెంట్లతో శుక్రవారం సమావేశం జరిగింది. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐటిడిఎ పిఒ మాట్లాడుతూ తాడిచెట్టు నుండి వచ్చే నీరా ఒక లీటర్ రూ.25కు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో నీరా ద్వారా తాటిబెల్లం కూడా తయారు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఏజెన్సీలోని చదువుకున్న గిరిజన యువతీ యువకులకు చిన్న చిన్న యూనిట్లు ఏర్పాటు చేసుకునే విధంగా సబ్సిడీపై ఆర్థిక సాయం అందించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర కో-ఆర్డినేటర్ లలిత కామేశ్వరి, కెవికె సీనియర్ సైంటిస్టులు కె.రాజేంద్రప్రసాద్, పిసి వెంకయ్య ప్లాంట్‌ను సందర్శించారు.

కాంట్రాక్టు పద్ధతిలో 71 ఎటిఒ పోస్టులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని వివిధ పారిశ్రామిక శిక్షణ సంస్థల్లో (ఐటిఐ) ఖాళీగా ఉన్న 71 అసిస్టెంట్ ట్రెనింగ్ ఆఫీసరు (ఎటిఒ) పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఉపాధి శిక్షణశాఖ డైరెక్టరు బి నవ్య తెలిపారు. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను వెబ్‌సైట్ ద్వారా ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. https//employment.ap.gov.in పోర్టల్ ద్వారా ఈ నెల 20 వరకు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. రాత పరీక్ష మే 6న ఉంటుందన్నారు. పరీక్షల షెడ్యూల్ పోర్టల్‌లో పొందుపరచనున్నట్లు తెలిపారు.

ఎన్నికలకు వలంటీర్లను దూరంగా పెట్టాలి : హైకోర్టులో పిల్

ప్రజాశక్తి-అమరావతి

గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్లు రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనకుండా ఉత్తర్వులు జారీ చేయాలని హైకోర్టులో పిల్ దాఖలైంది. కడప జిల్లా, రాజంపేటకు చెందిన షేక్ అబుబాకర్ సిద్ధిఖి పిల్ దాఖలు చేశారు. ఇందులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిఎడి, పంచాయతీరాజ్, పురపాలక, ఆర్థిక, గ్రామ, వార్డు వలంటీర్ల శాఖల ముఖ్యకార్యదర్శులు, వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కేంద్ర ఎన్నికల సంఘం, ఎపి చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును చేర్చారు.

పార్లమెంట్ సెక్యూరిటీ చీఫ్‌గా అనురాగ్ అగర్వాల్

న్యూఢిల్లీ : ఐపిఎస్ అధికారి అనురాగ్ అగర్వాల్ పార్లమెంట్ సెక్యూరిటీ చీఫ్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం సిఆర్‌పిఎఫ్‌లో ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా పనిచేస్తున్న ఆయనను మూడేళ్ల పాటు జాయింట్ సెక్రటరీ (సెక్యూరిటీ)గా నియమించారు. లోక్‌సభ సెక్రటేరియట్ ఆయన నియామక ఉత్తర్వులను జారీ చేసినట్లు శుక్రవారం ఓ అధికారిక ప్రకటన పేర్కొంది. అనురాగ్ అగర్వాల్ అస్సాం-మేఘాలయకు చెందిన 1998 బ్యాచ్ అధికారి.

గతేడాది డిసెంబర్ 13న సందర్శకుల గ్యాలరీ నుంచి ఇద్దరు వ్యక్తులు లోక్‌సభ ఛాంబర్‌లోకి దూకిన ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. పార్లమెంట్ భద్రత పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఈ నియామకం జరిగింది. జాయింట్ సెక్రటరీ రఘువీర్‌లాల్ తిరిగి తన కేడర్‌లోకి వెళ్లడంతో గతేడాది అక్టోబర్ 20 నుండి జెఎస్ (సెక్యూరిటీ) పోస్టు ఖాళీగా ఉంది.

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ nido HOME FINANCE
(గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది) (నిడో)
నమోదిత కార్యాలయం: టవర్ 3, 5వ అంతస్తు, వింగ్ 'బి', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్డు, కుర్లా (పశ్చిమం), ముంబై-400 070.
రీజినల్ కార్యాలయం చిరునామా:- నం.7-1-24/ఆర్‌టి/04వ అంతస్తు, రోక్సాన టవర్స్- బ్లాక్-బి, గ్రీన్‌ల్యాండ్స్ సిగ్నల్, బేగంపేట్, హైదరాబాద్-500016

SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు
ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా దిగువ రుణగ్రహీత/లు నిడో నుండి వారి ద్వారా పొందిన రుణ సౌకర్యం యొక్క అసలు మరియు వడ్డీ తిరిగిచెల్లించుటలో విఫలం చెందినారు మరియు రుణాలను నాన్-పర్‌ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించడమైనది. వారిచే కంపెనీకి తెలిపిన చివరి చిరునామాలకు సెక్షన్ 13(2) ఆఫ్ సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI చట్టం) క్రింద వారికి డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. ఆ డిమాండ్ నోటీసుకు అదనంగా, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా సదరు తెలియజేయబడుతుంది.
సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలు, సెక్యూరిటీలు, మిగిలిన బకాయిలు, పంపిన డిమాండ్ నోటీసు వివరాలు మరియు ఆక్కడ క్రింద దావావేసిన మొత్తం దిగువన ఇవ్వబడినాయి:
3. రుణగ్రహీత, సహా-రుణగ్రహీత, హామీదారుని పేరు, చిరునామా మరియు లోను మొత్తం:
దూపాటి శ్రీకాంత్ (రుణగ్రహీత) దూపాటి అనూష (సహ రుణగ్రహీత),
డో.నం.40-16-1/39 జార్జిపేట, లబ్బీపేట, ప్రశాంతి హాస్పిటల్ వద్ద, వెంకటేశ్వరపురం, విజయవాడ-520010.
LAN.NO.: LVIJSBI000009592 **లోను అగ్రిమెంట్ తేది:** 09.02.2023 **లోను మొత్తం: రూ.14,40,000/-** (పద్నాలుగు లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే) **ఎన్‌పిఎ తేది:** 04.01.2024 **డిమాండ్ నోటీసు తేది:** 30.01.2024
మొత్తం బకాయిలు: రూ.14,95,362.48/- (పద్నాలుగు లక్షల తొంభై ఐదు వేల మూడు వందల అరవై రెండు రూపాయల నలభై ఎనిమిది పైసలు మాత్రమే) 30.01.2024 డిమాండ్ నోటీసు తేది నుండి తదుపరి వడ్డీతో.
ఆస్తి షెడ్యూల్ : విజయవాడ 520010, లబ్బీపేట, బ్లాక్ 4, ఎన్‌టిఎస్ సం.80, మున్సిపల్ వార్డు సం.27, కొత్త మూల్యాంకనం సం.216188 మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ బేరింగ్ గ్రౌండ్ ఫ్లోర్ జి 2, డో.నం.40-1-145/1, తో విస్తీర్ణం 35 చ.గ.లు. **హద్దులు : ఉత్తరం :** నందిగామ్ సమాధానం ఆస్తి, **దక్షిణం :** దూపాటి అబ్రహాం ఆస్తి, **తూర్పు :** 6.0 అ.లు. వెడల్పు బజారు, **పడమర :** నందిగామ విల్లిమ్ ఆస్తి.
మీరు పై రుణగ్రహీత/లు ఈ నోటీసు 60 రోజులలోపట పైన పూర్తిగా పేర్కొన్న మిగిలిన బకాయిలు తిరిగిచెల్లించుటకు పిలువడమైనది విఫలమైనయెడల పైన పేర్కొన్న సెక్యూరిటీలు అమలుచేయుటకు SARFAESI చట్టం క్రింద దిగువసంతకందారుడు చర్యలు తీసుకొనబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం దయచేసి గమనించవలసింది ఏమనగా మమ్మల్ని సంప్రదించకుండా పైన సూచించిన సెక్యూరిటీలు వేలం, లీజు లేదా వేరే ఇతరత్రములుగా బదిలీచేయుట నుండి నిర్బంధించడమైనది.
ప్రదేశం: తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి,
తేది: 02.03.2024 నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున,(గతంలో ఈడల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడింది)

'గామి' డిఫరెంట్ సినిమా : సందీప్ రెడ్డి

విశ్వక్ సేన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'గామి' షో రీల్ ట్రైలర్ శుక్రవారం ప్రసాద్‌ల్యాబ్స్‌లో పిసిఎక్స్ స్క్రీన్‌లో విడుదల చేశారు. ఈ ఫార్మాట్‌లో తొలిసారిగా విడుదల చేసిన ఈ ట్రైలర్‌ను డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా లాంచ్ చేశారు. ఈ చిత్రంలో చాందినీ చౌదరి కథానాయికగా నటించారు. అభినయ, హారిక పెడాడ, మహ్మద్ సమద్ కీలక పాత్రలు చేశారు. మార్చి 8న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ కార్యక్రమంలో సందీప్ రెడ్డి మాట్లాడుతూ.. 'ట్రైలర్ చాలా బావుంది. ఆరేళ్ళు పాటు ఒక సినిమాని అంకితభావంతో చేయడం మామూలు విషయం కాదు. యాక్టర్స్, డైరెక్టర్, నిర్మాతలకు చాలా పాషన్ వుంటేనే ఇది సాధ్యమౌతుంది. మేకప్ అందుబాటులో లేనప్పుడు విశ్వక్ స్వయంగా మేకప్ చేసుకున్న సందర్భాలు వున్నాయి. థియేటర్స్‌లో చూసేటప్పుడు మంచి ఎక్స్ పీరియన్స్ వస్తుంది. చాలా డిఫరెంట్ మూవీ ఇది. ఈ సినిమా గొప్పగా ఆడాలని కోరుకుంటున్నాను' అని చిత్రబృందానికి శుభాకాంక్షలు చెప్పారు.

'కల్కి'లో రాజేంద్రప్రసాద్

హీరో ప్రభాస్-నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో రానున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ'లో సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ కూడా నటిస్తున్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ప్రకటించారు. 'వందల కోట్లతో సినిమాలు తెరకెక్కిస్తున్నారు. నేను 'పాజెక్ట్ కె'లో కూడా నటిస్తున్నాను. అలాగే మహేష్‌బాబుతో కూడా నటిస్తున్నాను'అని ఓ వీడియో ద్వారా వెల్లడించారు.

రాజకీయాల్లోకి వచ్చేది లేదు : ప్రశాంత్

ఇప్పట్లో తనకు రాజకీయాల్లోకి రావాలన్న ఉద్దేశ్యం లేదని హీరో ప్రశాంత్ స్పష్టంచేశారు. గత కొన్ని రోజులుగా ఆయన తిరునెల్వేలి, తూత్తుక్కుడి జిల్లాలో పర్యటించి అభిమానులను కలుసుకున్నారు. ద్విచక్ర వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని ఆయన అవగాహన కల్పిస్తూ ప్రచారం కూడా చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ రాజకీయాల సంగతి పక్కని పెడితే నటుడిగా ప్రజలకు ఏమి చేయగలనో అదే చేస్తానన్నారు. హెల్మెట్ ధరించకపోవటంతో చాలామంది ప్రమాదాల్లో చనిపోతున్నారన్నారు. ప్రస్తుతం 'గోట్' సినిమాలో నటిస్తున్నానని చెప్పారు.

పా రంజిత్ నిర్మాణంలో శివానీ

తమిళ దర్శకుడు పా రంజిత్ శిష్యుడు అకిరన్ మోసెస్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రాన్ని పా రంజిత్ నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం ఇటీవలే ప్రారంభమైంది. ఇందులో హీరోయిన్‌గా శివానీ రాజశేఖర్ నటిస్తున్నారు. శ్రీనాథ్ బాజీ, లింగేష్, విశ్వంత్ తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. దీనికి సంబంధించి కథ, తదితర వివరాలు త్వరలోనే వెలువడే అవకాశం ఉంది.

'ఓదెలా-2'లో తమన్నా

అశోక్ తేజ్ దర్శకత్వంలో 2022లో వచ్చిన 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ రాబోతోంది. 'ఓదెలా-2' టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో తమన్నా నటిస్తున్నారు. మొదటి భాగంలో హెబ్బా పటేల్, పూజిత పొన్నాడ, వశిష్ఠ ప్రధాన పాత్రల్లో నటించారు. హెబ్బా పాటిల్ డీ గ్లామర్ పాత్రలో నటించి మెప్పించారు. ప్రస్తుతం షూటింగ్ పనులు ప్రారంభించిన ఈ మూవీ నుంచి చిత్రబృందం పోస్టర్‌ను విడుదల చేసింది. అయితే.. ఈ చిత్రం 'ఓదెల రైల్వేస్టేషన్' కు సీక్వెల్ కాదని చిత్రబృందం పేర్కొంది.



టోక్యోకు రష్మిక

క్రంచీరోల్ అనిమీ అవార్డ్స్‌లో భారత్ తరపున పాల్గొనేందుకు జపాన్‌లోని టోక్యోకు హీరోయిన్ రష్మిక మందన్నా వెళ్లారు. శనివారంనాడు ఈ అవార్డుల వేడుక జరగనుంది. గ్లోబల్ ఈవెంట్‌గా ఈ అవార్డుల కార్యక్రమం జరగనుంది. భారతదేశం నుంచి రష్మికకు మాత్రమే ప్రాతినిధ్యం లభించింది. టోక్యో ఎయిర్‌పోర్టులో అక్కడి జపాన్ ఫ్యాన్స్ ఆమెకు పూలబొకేలతో స్వాగతం పలికారు.

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం. 203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్ రోడ్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070
రీజనల్ కార్యాలయము: ఇంటి నెం.54-1/2, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, NH-5 రోడ్డు, విజయవాడ-520008

వస్తువులు తొలగించుటకు ప్రకటన
మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MRHFL") వారు 2002 SARFAESI చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలు మరియు అందు నిర్దేశించిన నియమావళి ప్రకారం గుంటూరు జిల్లా, ఫిరంగిపురం సబ్-రిజిస్ట్రార్, మేడికొండూరు గ్రామం, D. నెం.315, బ్లాకు నెం.4, డోరు నెం. 4-26 వద్ద నున్న ఎ.30.06 సెంట్లు నందలి నివేశన భవనం గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ మరియు సెకండ్ ఫ్లోర్ కలిగినది మరియు సరిహద్దులు **తూర్పు :** నేలకుడితి సాంబశివరావు s/o శేషగిరి రావు గారికి చెందిన ఆస్తి, **దక్షిణం :** నేలకుడితి ముళ్ళ మురయ్య గారికి చెందిన ఇల్లు, **పడమర :** నేలకుడితి వీరాంజనేయులు మరియు ముళ్ళ మురయ్య గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం :** బజారు రోడ్డు కలిగిన సరిహద్దులు మధ్యనున్న సెక్యూర్డ్ ఆస్తి ఎ.0.07 సెంట్లు లేదా 337 చ.గజాలు విస్తీర్ణం స్థలంలోని నివేశన భవనం గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ మరియు సెకండ్ ఫ్లోర్ కలిగినది అధీకృత అధికారి వారి ద్వారా 10.03.2023 న భౌతికంగా స్వాధీనపరచుకోవటమైనది. 2002 SARFAESI చట్టం 13 (2) విభాగం పరిధిలో జరీ చేసిన డిమాండ్ నోటీసు తేదీ 01.07.2022 ప్రకారం క్రింది చిరునామాదారులు వారి బకాయి మొత్తము 05.06.2022 నాటికి **రూ.12,13,782/- (పన్నెండు లక్షల పదమూడు వేల ఏడు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రం)** మరియు అందు పైన పూర్తి చెల్లింపు చేయు వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులను నియమ నిబంధనలు ప్రకారం చెల్లించుటలో విఫలమైనందున సదరు ఆసి స్వాధీనం చేసుకోవటమైనది.
రుణగ్రహీత, సహా-రుణగ్రహీత, హామీదారు & తనఖాదారు పేరు మరియు చిరునామా : (1) కాశీవిశ్వనాథ్ ఇడుపులపాటి - D. నెం.315, బ్లాకు నెం. 04, డోరు నెం. 4-26, రామాలయం దగర, మేడికొండూరు గ్రామం, మరియు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522438 (2) శివ పార్వతి ఇడుపులపాటి, ఇంటి నెం.4-25, మేడికొండూరు గ్రామం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522438 (3) కొప్పుల మాధవి, ఫ్లాట్ నెం.402, ఎమరాల్డ్ హౌస్, జీడిమెట్ల, కుతుబుల్లాపూర్, న్యూ లిటిల్ ఫ్లై హై స్కూల్ దగ్గర, సికింద్రాబాద్, తెలంగాణ-500056.
ఆ ప్రకారంగా, మేము సెక్యూర్డ్ ఆస్తులు అమ్మకం కొరకు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్ మెంట్) రూల్స్ 8 (6) మరియు 9 (1) రూలు ననుసరించి ముందస్తు అమ్మకం నోటీసు తేదీ 31.03.2023 మరియు 03.12.2023 కలిగినని మీకు పంపటమైనది. 2002 SARFAESI చట్టం యొక్క నిబంధనలు మరియు అందలి నియమావళి ననుసరించి రుణ **ఖాతా నెం. XSEMGUN00477155** నందలి బకాయిలు వసూలు నిమిత్తం సదరు ఆస్తి వేలం అమ్మకం 20.12.2023 విజయవంతంగా పూర్తి చేయటమైనదని ఇందు మూలంగా మీకు తెలియచేయటమైనది.
అటుతర్వాత, సెక్యూర్డ్ ఆస్తి నందలి చర ఆస్తులును తొలగించి విజయం పొందిన వేలం కొనుగోలుదారునికి సెక్యూర్డ్ ఆస్తిని ఖాళీగా అప్పగించావలసినడిగా మీకు వస్తువులు **ఆర్టికల్స్ తొలగింపు నోటీసులు** తేదీ 28.12.2023 మరియు 17.01.2024 మీకు పంపటమైనది. అయినప్పటికీ, మీరు సదరు సెక్యూర్డ్ ఆస్తి నందలి చర ఆస్తులు తొలగించుటకు చర్యలు చేపట్టలేదు. అందువలన సెక్యూర్డ్ ఆస్తి ని భౌతికంగా మరియు ఖాళీగా ఉన్న ఆస్తిని విజయం పొందిన వేలం కొనుగోలుదారునికి అప్పగించుటకు అందలి మీ చర ఆస్తులను తొలగించి వేరొక చోట మీ స్వంత ఖర్చు పైన నిల్వ చేయటమైనది.
ఇది చివరి నోటీసు, కనుక మీరు పైన తెలిపిన రీజినల్ ఆఫీసు వారి చిరునామాను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 10 దినములు లోగా సంప్రదించి మీ వ్యక్తిగత వస్తువులు/ సామగ్రిని తొలగించవలసినదిగా కోరుచున్నాము. అట్లు చేయనిచో, మీకు పైన తెలిపిన రుణగ్రహీతలకు తదుపరి ఎలాంటి నోటీసు లేకుండా సెక్యూర్డ్ క్రెడిటర్ వారు సదరు వస్తువులను మార్కెట్ నందు సరసమైన ధరలకు విక్రయించుటకు ఎలాంటి అవరోధం ఉండదు.
దయచేసి ఇది చివరి రిమైండర్ నోటీసుగా గమనించగలరు మరియు మీకు చెందినా వ్యక్తిగత వస్తువులు /సామగ్రిని తొలగించుటలో విఫలమైతే వాటికి జరిగే ఎలాంటి నష్టానికి / పాడవటానికి MRHFL బాధ్యతా వహించదు.
స్థలం : విజయవాడ సం /- అధీకృత అధికారి
తేదీ : 02-03-2024 M/S. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇజ్రాయిల్ హత్యాకాండపై

ప్రపంచ దేశాల ఆగ్రహం

గాజా : ఆకలితో అలమటిస్తున్న పిల్లలను, మహిళలతో సహా 112 మందిని అమానుషంగా పొట్టనబెట్టుకున్న ఇజ్రాయిల్ పాశవిక చర్యను ప్రపంచ దేశాలు ఖండించాయి. పాలస్తీనీయులను ఊచకోత కోసిన ఇజ్రాయిల్ దాష్టీకం పట్ల ఐరాస ప్రధానకార్యదర్శి ఆంటోనియా గుటెరస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పాలస్తీనీయులకు మానవతా సాయం అందించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఖతార్, యూరోపియన్ యూనియన్, సౌదీ అరేబియా ఈ దాడిని తీవ్రంగా ఖండించాయి.

ఇజ్రాయిల్ మారణకాండపై చైనా దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. సాయం కోసం ఎదురుచూస్తున్న వారిని చంపడాన్ని తీవ్రంగా పరిగణించాలని చైనా విదేశాంగ ప్రతినిధి మావో నింగ్ అన్నారు.ఇజ్రాయిల్ ఆర్మీ సాగించిన హత్యాకాండ మానవాళిపై జరిగిన మహా నేరమని టర్కీ వ్యాఖ్యానించింది. "మానవతా సాయం కోసం క్యూలైన్లలో ఎదురుచూస్తున్న అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకోవడం, వారిని ఉద్దేశపూర్వకంగా సామూహికంగా అంతం చేయాలన్నదాంతో చేసిందేనని టర్కీ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. గాజాలో ఇజ్రాయిల్ మారణహోమాన్ని కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ఖండించారు. "ఆహారం అడిగిన 100 మందికి పైగా పాలస్తీనియన్‌లను ఇజ్రాయిల్ అధ్యక్షుడు నెతన్యాహూ చంపేశారు. ఇది నరమేధం, మారణహోమం" అని ఎక్స్‌లో ఆయన ట్వీట్ చేశారు. ఇజ్రాయిల్ నుండి ఆయుధాల కొనుగోళ్లను రద్దుచేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కాల్పుల విరమణ ఆవశ్యకతను ఈ ఘటన నొక్కి చెబుతోందని స్పానిష్ విదేశాంగ మంత్రి జోస్ మాన్యుయెల్ ఆల్బరెస్ పేర్కొన్నారు. తక్షణమే కాల్పుల విరమణ కోసం పిలుపునివ్వాలని ఇటలీ డిమాండ్ చేసింది. అమెరికా అధ్యక్షుడు బైడెన్ తేలికగా స్పందించారు. కాల్పుల విరమణ చర్చలను ఇది క్లిష్టతరం చేస్తుందని ఆయన అన్నారు. సాయం కోసం ఎదురుచూస్తున్న పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ సైన్యం జరిపిన కాల్పులు సమర్థనీయం కాదని ఫ్రాన్స్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇజ్రాయిల్ అంతర్జాతీయ చట్టాలకు కట్టుబడి ఉండాలని, పౌరులకు సాయం అందించేందుకు రక్షణ కల్పించాలని ప్రకటనలో పేర్కొంది.

మానవతా సాయం కోసం వచ్చి తీవ్రంగా గాయపడిన వారికి గాజాలోని అల్‌షిఫా ఆసుపత్రిలో నేలపైనే వైద్యం అందిస్తున్న సిబ్బంది

ఐదేళ్ల నిర్బంధం నుంచి విడుదలైన
రెండు రోజుల్లోనే మళ్లీ అరెస్టు

- కాశ్మీరీ జర్నలిస్టు ఆసిఫ్‌పై పోలీసుల కక్షసాధింపు

శ్రీనగర్ : ఐదేళ్ల నిర్బంధం నుంచి విడుదలైన రెండు రోజుల్లోనే కాశ్మీరీ జర్నలిస్టు ఆసిఫ్ సుల్తాన్‌ను పోలీసులు మరొక కేసులో మళ్లీ అరెస్టు చేశారు. గురువారం ఆసిఫ్ సుల్తాన్‌ను అరెస్టు చేసిన పోలీసులు శుక్రవారం శ్రీనగర్‌లోని కోర్టులో హాజరుపరిచారు. కోర్టు అతనికి ఐదు రోజుల పోలీసు కస్టడీ విధించింది. ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలతో ఉపా చట్టం కింద 2018 సెప్టెంబరులో ఆసిఫ్‌ను అరెస్టు చేశారు. ఏ ఉగ్రవాద సంస్థలతో గానీ, ఉగ్రవాదులతో కానీ సుల్తాన్‌కు సంబంధాలు ఉన్నట్లు పోలీసులు ఎటువంటి ఆధారాలు చూపకపోవడంతో జమ్ముకాశ్మీర్ హైకోర్టు ఏప్రిల్ 5, 2022లో బెయిల్ మంజూరు చేసింది. పోలీసు అధికారులు సుల్తాన్‌ను విడుదల చేయకుండా ప్రజా భద్రతా చట్టం (పిఎస్ఎ) కింద నిర్బంధంలో ఉంచారు. ఉత్తరప్రదేశ్‌లోని అంబేద్కర్ నగర్ జిల్లా జైలుకు తరలించారు. అప్పటి నుంచి ఆయన అక్కడే ఉన్నారు. మంగళవారం విడుదలైన సుల్తాన్ గురువారమే శ్రీనగర్‌లోని ఇంటికి చేరుకున్నారు. గురువారం రాత్రి పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కొద్ది సేపు విచారించిన తరువాత మళ్లీ సుల్తాన్‌ను అరెస్టు చేశారు.

ఆసిఫ్ సుల్తాన్‌పై కొత్తగా నమోదు చేసిన కేసు 2019లో శ్రీనగర్ సెంట్రల్ జైల్లో ఖైదీలకు మధ్య జరిగిన ఘర్షణలకు సంబంధించినదిగా తెలుస్తోంది. శ్రీనగర్‌లోని కాశ్మీర్ నెరేటర్ ఆంగ్ల మాస పత్రికలో జర్నలిస్టుగా పనిచేసిన సుల్తాన్ 2019లో జాన్ అబుచోన్ ప్రెస్ ఫ్రీడం అవార్డును గెలుచుకున్నారు.

జెఎన్‌యులో
ఎబివిపి గూండాల దాడి

- ఖండించిన ఎస్ఎఫ్ఐ, పోలీసులకు ఫిర్యాదు
- ఎయిమ్స్‌కు క్షతగాత్రుల తరలింపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ (జెఎన్‌యు)లో విద్యార్థులపై ఎబివిపి గూండాలు దాడికి పాల్పడ్డారు. ఎబివిపికి చెందిన కన్నయ్య కుమార్ వెదురు కర్రతో విద్యార్థులపై దాడి చేశాడు. తలపై కొట్టడంతో సిఎస్ఎల్‌జి విద్యార్థి శౌర్య తీవ్రంగా గాయపడి ఎయిమ్స్ ట్రామా సెంటర్‌లో చికిత్స పొందుతున్నాడు. దాడిని ఎస్ఎఫ్ఐ జెఎన్‌యు కమిటీ ఖండించింది. కాషాయ బీభత్సాన్ని ప్రతిఘటించాలని పిలుపునిచ్చింది.

గురువారం రాత్రి స్కూల్ ఆఫ్ లాంగ్వేజెస్ వద్ద ఎలక్షన్ కమిటీ సమావేశం జరుగుతుండగా, ఎబివిపి గూండాలు గొడవ చేసి, దాడికి ఒడిగట్టారు. ఈ దాడిలో కొందరు గాయపడ్డారు. ఘటనకు చెందిన వీడియోలు వెలుగుచూశాయి. ఓ వ్యక్తి గుంపుపై భారీ వెదురు కర్రతో దాడి చేయగా, మరో వ్యక్తి విద్యార్థులపైకి సైకిల్ విసిరేసిన వీడియో కూడా బయటకు వచ్చాయి. ఈ దాడిపై వామపక్ష విద్యార్థి సంఘాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఎబివిపి గూండాలు కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరు పక్షాల నుంచి ఫిర్యాదులు అందాయని, ఆ ఘటనలో దర్యాప్తు మొదలుపెట్టామని పోలీసులు చెప్పారు. ఇటీవల జెఎన్‌యు ఎస్‌యు జనరల్ బాడీ సమావేశం జరిగినప్పుడు కూడా ఎబివిపి గూండాలు దాడికి యత్నించగా, విద్యార్థులు ప్రతిఘటించారు.

రైతుల డిమాండ్లను పట్టించుకోని కేంద్రం

- ఎస్‌కెఎం నేత సర్వన్ సింగ్ పంధేర్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందడంపైనే అధికార బిజెపి దృష్టి సారించిందని, రైతుల డిమాండ్లపై శ్రద్ధ చూపడం లేదని ఎస్‌కెఎం నేత సర్వన్ సింగ్ పంధేర్ విమర్శించారు. పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కు చట్టపరమైన హామీ ఇవ్వాలని, నిరసన తెలిపిన రైతుల ఇతర డిమాండ్లను నెరవేర్చాలని ఆయన కోరారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డిమాండ్లను నెరవేరే వరకు రైతుల ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎస్‌కెఎం, కిసాన్ మజ్దూర్ మోర్చా ఆధ్వర్యాన యువ రైతు శుభకరన్ సింగ్‌కు నివాళులర్పించేందుకు ఈ నెల 3న భటిండాలోని ఆయన గ్రామమైన బల్లోహ్‌లో సంతాప సభను నిర్వహిస్తామని చెప్పారు. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ నుండి పెద్ద సంఖ్యలో రైతులు దీనికి హాజరవుతారని పేర్కొన్నారు.

18వ రోజు కొనసాగిన రైతు ఆందోళన

మరోవైపు రైతులు పండించిన అన్ని పంటలకు సి2ప్లస్50 శాతంతో కూడిన ఎంఎస్‌పి హామీతో పంట సేకరణ చట్టం తీసుకురావాలని, రైతులకు రుణ విముక్తి కోసం రైతు రుణమాఫీ చేయాలని, బీమా సదుపాయం కల్పించాలని, పెన్షన్ ఇవ్వాలని, ఇన్‌పుట్ సబ్సిడీ పెంచాలని, విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలని తదితర డిమాండ్ల సాధన కోసం రైతులు చేపట్టే ఆందోళన శుక్రవారానికి 18వ రోజుకు చేరుకుంది. హర్యానా-పంజాబ్ సరిహద్దులు శంభూ, ఖానౌరీ ప్రాంతాల్లో రైతుల ఆందోళన కొనసాగుతుంది. రైతులు టెంట్లు, ట్రాలీ వాహనాల్లో రోడ్లపైనే రాత్రింబవళ్లు ఆందోళన చేస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినా తమ ఆందోళన కొనసాగుతుందని రైతు నేతలు స్పష్టం చేశారు.

విద్యాహక్కు అమలులో దారుణ వైఫల్యం

- ఉత్తర ప్రదేశ్‌పై సుప్రీం ఆగ్రహం
- 15న సమీక్ష

న్యూఢిల్లీ : ముజఫర్‌నగర్‌లో ఏడేళ్ల ముస్లిం చిన్నారిని తోటి విద్యార్థులతో చెంప దెబ్బలు కొట్టించిన కేసులో ఉత్తరప్రదేశ్ బిజెపి ప్రభుత్వంపై సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటన చాలా తీవ్రమైన అంశమని, విద్యా హక్కు చట్టం అమలులో యోగి ప్రభుత్వం దారుణంగా విఫలమైందని విమర్శించింది. ఉత్తరప్రదేశ్‌లో విద్యాహక్కు చట్టం అమలుపై ఈ నెల 15న ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తామని తెలిపింది. ఈ చట్టం అమలుకు సంబంధించి ఇప్పటి వరకూ తీసుకున్న చర్యలపై వివరణాత్మక అఫిడవిట్‌ను దాఖలు చేయాలని యోగి ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదులో ఉత్తరప్రదేశ్ పోలీసులు తీవ్రమైన జాప్యం చేశారని, టీచర్ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలపై చిన్నారి తండ్రి చేసిన ఫిర్యాదును కూడా పోలీసులు పరిగణనలోకి తీసుకోలేదని సుప్రీంకోర్టు మండిపడింది. ముజఫర్‌నగర్‌లో ఒక ప్రైవేటు పాఠశాలలో టీచర్ ఆదేశాల మేరకు ఏడేళ్ల ముస్లిం చిన్నారిని తోటి విద్యార్థులు వరుస చెంప దెబ్బలు కొట్టిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై మహాత్మాగాంధీ మునిమనవడు తుషార్ గాంధీ పిటీషన్ వేశారు. ఈ పిటీషన్‌ను శుక్రవారం జస్టిస్ ఎఎస్ ఓకా నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరపున అదనపు అడ్వకేట్ జనరల్ గరిమా ప్రసాద్ ధర్మాసనం ముందు హాజరయ్యారు. బాధిత ముస్లిం చిన్నారికి కౌన్సిలింగ్ ఇచ్చేందుకు చైల్డ్‌లైన్, ముస్కాన్, హెచ్ఎక్యూ వంటి బాలల హక్కుల పరిరక్షణ ఏజెన్సీలను నియమించినట్లు తెలిపారు. చెంప దెబ్బలు కొట్టిన సహ విద్యార్థులకు కూడా కౌన్సిలింగ్ ఇవ్వాలని ధర్మాసనం సూచించింది. బాధిత విద్యార్థికి, సహచర విద్యార్థులకు కౌన్సిలింగ్ ప్రారంభించనందుకు జనవరి విచారణలోనే సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా, విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రభుత్వం చిన్నారులకు సురక్షితమైన వాతావారణం, గుర్తింపు పొందిన పాఠశాలలు, అర్హత కలిగిన ఉపాధ్యాయులను అందించాలి. కులం, మతం, లింగం ఆధారంగా ఎలాంటి వివక్ష లేకుండా 14 ఏళ్ల వయసు వరకూ పిల్లలకు నాణ్యమైన, ఉచిత, నిర్బంధ విద్యను ప్రభుత్వం అందించాలి.

పెగాసస్ కోడ్‌ను వాట్సాప్‌కు ఇవ్వండి

- స్పైవేర్ తయారీ సంస్థ ఎన్ఎస్ఓ గ్రూపునకు అమెరికా కోర్టు ఆదేశం

న్యూయార్క్ : స్పైవేర్ పెగాసస్ కోడ్‌ను సోషల్ మీడియా సంస్థ వాట్సాప్‌కు అప్పగించాలని దాని తయారీదారులైన ఎన్ఎస్ఓ గ్రూపును అమెరికాలోని ఒక జిల్లా కోర్టు ఆదేశించింది. ఇజ్రాయిల్ సంస్థ ఎన్ఎస్ఓ గ్రూపునకు, అమెరికా చెందిన వాట్సాప్‌కు కొన్నేళ్లుగా న్యాయపోరాటం జరుగుతోంది. తమ వినియోగదారులు 1,400 మందిపై పెగాసస్ స్పైవేర్‌ను ప్రయోగించారని వాట్సాప్ 2019 మే నుంచి ఆరోపిస్తోంది. ఈ వివాదాన్ని విచారణ చేస్తున్న కాలిఫోర్నియాలోని నార్తర్న్ డిస్ట్రిక్‌కోర్టు పెగాసస్‌తో పాటు ఇతర స్పైవేర్ ఉత్తత్పుల కోడ్‌ను వాట్సాప్‌కు రెండు వారాల్లోగా అందించాలని ఆదేశించింది. ప్రస్తుతానికి ఎన్ఎస్ఓ గ్రూపు తన ఖాతాదారుల పేర్లను వెల్లడించాల్సి అవసరం లేదని తెలిపింది. అమెరికా విదేశాంగ విధానం, జాతీయ భద్రతా ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తుందనే ఆరోపణలతో అమెరికా ప్రభుత్వం 2021 నవంబర్‌లో ఎన్ఎస్ఓ గ్రూపును బ్లాక్‌లిస్టులో పెట్టింది.

భారత్‌తో సహా అనేక దేశాల్లోని రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తల ఫోన్లలో పెగాసస్ స్పైవేర్‌ను ప్రయోగిస్తున్నారని 2021 జులైలో 17 మీడియా సంస్థలు, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రకటించడం తీవ్ర సంచలనం సృష్టించింది. పెగాసస్‌ను ప్రభుత్వాలకే విక్రయిస్తామని ఎన్ఎస్ఓ గ్రూపు సమర్థించుకుంది. దేశంలోని అనేక మంది ప్రముఖులపై పెగాసస్‌ను ప్రయోగిస్తున్నట్లు వచ్చిన ఆరోపణలపై 2022 ఆగస్టులో సుప్రీంకోర్టు ఒక నిపుణుల కమిటీని నియమించింది. ఈ కమిటీ 29 మంది ప్రముఖుల ఫోన్లను పరిశీలించి, వీటిలో ఐదు ఫోన్లలో కొన్ని మాల్‌వేర్‌లు ఉన్నట్లు సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించింది. ఆ మాల్‌వేర్లు పెగాసస్‌నా? కాదా? అనే విషయాన్ని నిపుణుల కమిటీ స్పష్టం చేయలేదు. విచారణకు కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదని కూడా సుప్రీంకోర్టు దృష్టికి కమిటీ తీసుకెళ్లింది.

ఢాకాలో ఘోర అగ్నిప్రమాదం

- 44 మంది మృతి

ఢాకా : ఢాకాలో గురువారం రాత్రి సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో 44 మంది మరణించారు. మరో 40 మందికి పైగా గాయపడ్డారు. ఢాకా బెయిలీ రోడ్డులోని ఏడంతస్తుల రెస్టారెంట్‌లో గురువారం రాత్రి మంటలు చెలరేగాయని, అగ్నిమాపక సిబ్బంది రెండు గంటల సేపు శ్రమించి వీటిని అదుపులోకి తెచ్చాయని అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో రెస్టారెంట్లు, వస్త్ర దుకాణాలు, మొబైల్ ఫోన్ల విక్రయ కేంద్రాలు ఎక్కువగా ఉండటంతో మంటలను అదుపు చేయడం కొంత కష్టతరమైందని అన్నారు. గ్యాస్ సిలిండర్ పేలడం వల్లనే ఈ మంటలు చెలరేగినట్లు భావిస్తున్నారు.

గోధుమ, వరి అపరిమిత సేకరణ వద్దు : నీతి ఆయోగ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నిర్ణీత పరిమితి లేకుండా గోధుమ, వరి పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడం సరికాదని నీతి ఆయోగ్ పరిధిలోని వ్యవసాయ వర్కింగ్ గ్రూప్ తెలిపింది. పంటల పెంపకం, వ్యవసాయం ఇన్‌పుట్‌లు, ప్రధాన ఆహార ఉత్పత్తుల డిమాండ్, సప్లయ్‌ను విశ్లేషించి ప్రభుత్వానికి తగిన సిఫార్సులు చేసేందుకు 2022లో నీతి ఆయోగ్ ఏర్పాటు చేసిన 23 మంది సభ్యులతో కూడిన వర్కింగ్ గ్రూప్ తాజాగా నివేదికను సమర్పించింది. ప్రభుత్వం కనీస మద్దతు ధరల వద్ద వరి, గోధుమల సేకరణ కోసం ఓపెన్-ఎండ్ ప్రొక్యూర్‌మెంట్ పాలసీపై పునరాలోచన చేయాలని సూచించింది. రైతులను ఈ పంటలను పండించకుండా నిరోధించడానికి బదులుగా పోషక తృణధాన్యాలు, పప్పుధాన్యాలు, ఎడిబుల్ ఆయిల్ వంటి ఇతర పంటలకు వెళ్లాలని, దీంతో డిమాండ్ 2047 నాటికి ఉత్పత్తిని అధిగమించగలవని పేర్కొంది. 'బహిరంగ సేకరణ విధానం గురించి పునరాలోచించడం చాలా ముఖ్యం. దేశంలోని ఆహార భద్రత, ఇతర సంక్షేమ పథకాల అవసరాలకు సరిపడా మాత్రమే బియ్యం, గోధుమల సేకరణను పరిమితం చేయాలి' అని సిఫార్సు చేసింది. మార్కెట్‌లో మిగులు ధాన్యం ఉన్నా, లేదా వరి, గోధుమ నుంచి రైతులు ఇతర పంటలకు మళ్లాల్సి వచ్చినా వారికి పరిహారం అందించవచ్చని కమిటీ పేర్కొన్నది.

కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ పంజాబ్, హర్యానాలోని రైతన్నలు చలో ఢిల్లీ మార్చ్ నిర్వహిస్తున్న వేళ తాజా నివేదిక బయటకు రావడం గమనార్హం. కార్పొరేట్ల ప్రణాళికకు అనుగుణంగా ఉన్న ఈ సిఫార్సులు రైతులతోపాటు దేశంలోని ప్రజల ఆహార అవసరాలకు తీవ్ర నష్టం చేస్తాయని వ్యవసాయ నిపుణులు విమర్శిస్తున్నారు.

వ్యవసాయం, మత్స్య సబ్సిడీలపై కొనసాగుతున్న ప్రతిష్టంభన

- డబ్ల్యుటిఓ చర్చలు ఒక రోజు పొడిగింపు

అబూదాబి : వ్యవసాయం, మత్స్యపరిశ్రమకు సబ్సిడీలతో పాటూ కీలకమైన అంశాలపై ఐదవ రోజైన శుక్రవారం కూడా డబ్ల్యుటిఓ చర్చలు కొనసాగాయి. వీటిపై నెలకొన్న విభేదాలను పరిష్కరించుకునే క్రమంలో భారత్, అమెరికా, ఇయు సహా కీలక సభ్య దేశాలు చర్చల్లో పాల్గొన్నాయి. గురువారంతో డబ్ల్యుటిఓ 13వ మంత్రిత్వ స్థాయి సమావేశాలు ముగియాల్సి వుంది. ఈ అంశాలపై నెలకొన్న ప్రతిష్టంభనను సంపన్న, వర్ధమాన దేశాలు పరిష్కరించుకోలేకపోవడంతో శుక్రవారం వరకు పొడిగించాల్సి వచ్చింది. ఎలాగైనా పరిష్కారాన్ని సాధించాలని డబ్ల్యుటిఓ చీఫ్ నగోజి ఒకొంజోవాలా పట్టుబట్టడంతో చర్చలను పొడిగించినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం బ్రెజిల్, చైనాతో సహా చర్చల్లో తొమ్మిది దేశాలు పాల్గొన్నాయి. చర్చలు సాఫీగా జరిగి, విభేదాలను పరిష్కరించుకుని, ఒక డిక్లరేషన్ వెలువరించే పరిస్థితి కనబడడం లేదని అధికారులు పేర్కొంటున్నారు. ఆహార భద్రతా ప్రయోజనాల కోసం ఆహార ధాన్యాలను బహిరంగంగా నిల్వ చేసుకోవడానికి ఒక శాశ్వత పరిష్కారం కావాలని భారత్ స్పష్టంగా చెబుతోంది. వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ సౌలభ్యానికి సంబంధించిన అంశాలపై కూడా దేశాల మధ్య విభేదాలు వున్నాయి. రైతులు, మత్స్యకారుల ప్రయోజనాల విషయంలో రాజీ పడేది లేదని భారత్ స్పష్టం చేసింది.

రూ.39,125.39కోట్ల విలువైన ఆయుధ ఒప్పందాలు

- రక్షణ మంత్రిత్వ శాఖ సంతకాలు

న్యూఢిల్లీ : త్రివిధ దళాల కోసం రూ.39,125.39కోట్ల విలువైన ఐదు ప్రధాన ఒప్పందాలపై రక్షణ మంత్రిత్వ శాఖ శుక్రవారం సంతకాలు చేసింది. మిగ్-29 విమానాలకు అవసరమైన ఏరో ఇంజన్లను సమకూర్చుకునేందుకు హెచ్ఎఎల్‌తో కుదిరిన ఒప్పందం ఈ అయిదు కాంట్రాక్టుల్లో ఒకటి. లార్సెన్ అండ్ టుబ్రో (ఎల్ అండ్ టి)తో రెండు ఒప్పందాలు కుదిరాయి. క్లోజ్ ఇన్ వెపన్ సిస్టమ్ (సిఐడబ్ల్యుఎస్), హై పవర్ రాడార్ (హెచ్‌పిఆర్)లను సమకూర్చుకోవడం ఈ రెండు ఒప్పందాల లక్ష్యం. బ్రహ్మోస్ క్షిపణులు, ఓడపై నుండి ప్రయోగించే బ్రహ్మోస్ క్రూయిజ్ క్షిపణి వ్యవస్థల కోసం బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ (బిఎపిఎల్)తో రెండు ఒప్పందాలు జరిగాయి.

మిగ్-29 విమానాలకు అవసరమైన ఏరో ఇంజన్లను కోరాపుట్ హెచ్ఎఎల్ డివిజన్‌లో తయారుచేస్తారు. రష్యా సంస్థ నుండి సాంకేతికత బదిలీ లైసెన్స్ కింద ఇవి తయారవుతాయి. అత్యంత విలువైన, కీలకమైన పరికరాలను దేశీయంగా వృద్ధి చేయడంపైనే ఈ కార్యక్రమం ప్రధానంగా దృష్టి పెట్టినట్లు రక్షణ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆధునీకరించబడిన మిగ్-29 విమానాలతో కూడిన మూడు స్క్వాడ్రన్లు భారత వైమానిక దళానికి వున్నాయి.

ఉత్తరప్రదేశ్ నుంచి తెలంగాణకు నకిలీ మందులు

- డ్రగ్ కంట్రోల్ అధికారుల అదుపులో అంతర్రాష్ట్ర ముఠా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో సరఫరా అవుతున్న కల్తీ మందుల కూపీ లాగితే ఉత్తరప్రదేశ్‌లో తయారీ కేంద్రం బయటపడింది. ఎలాంటి అనుమతులు లేకుండా మెడిసిన్స్ తయారు చేసి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (టిడిసిఎ) అధికారులు అదుపులోకి తీసుకున్నారు. గత నెల 27న మలక్‌పేటలోని పలు డ్రగ్స్ కంపెనీలపై అధికారులు దాడులు నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే, అక్కడ లభించిన ఆధారాల మేరకు తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అధికారులు ఉత్తర ప్రదేశ్‌లోని కోట్ద్వారలో తనిఖీ చేపట్టారు. 'ఆపరేషన్ జై' పేరుతో టాస్క్‌ఫోర్స్, మలక్‌పేట పోలీసుల సహకారంతో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పలు రకాల మందులు, మిషనరీని స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు ఇక్కడి నుంచే మందులు సరఫరా అవుతున్నాయని అధికారులు గుర్తించారు. ఈ మేరకు యుపికి చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

తాగునీటి సరఫరా కొన్ని నగరాల్లోనే

- 485 సిటీల్లో 46 నగరాల్లోనే సరఫరా
- ప్రభుత్వ సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ : స్వచ్ఛమైన తాగునీరు నగర ప్రజలకు సైతం అందడం లేదు. దేశవ్యాప్తంగా 485 నగరాల్లో (మునిసిపాలిటీ ప్రాంతాలు) 46 సిటీల్లోనే ఈ నీటి సరఫరా జరుగుతున్నది. ఈ విషయాన్ని ప్రభుత్వం ఒక జాతీయస్థాయి సర్వేలో కనుగొన్నది. ఈ సర్వేలో భాగంగా మునిసిపాలిటీ ప్రాంతాల్లో 25 వేల శాంపిళ్ల ఆధారంగా, 5.2 లక్షల పట్టణ గృహాల నుంచి స్పందనను తీసుకున్నారు. దీని ఆధారంగా నగరాలకు కేటాయించిన ర్యాంకులు వచ్చే వారంలో విడుదల కానున్నది. ఈనెల 5న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా 'పె జల్ సర్వేక్షన్' అవార్డుల ప్రదానం జరగనున్నదని కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల సెక్రెటరీ మనోజ్ జోషి తెలిపారు. నగరాల మధ్య ఆరోగ్యకరమైన పోటీని పెంపొందించటమే ఈ సర్వే లక్ష్యమని ఆయన చెప్పారు. పూరీ, పూణే, నవీ ముంబయి, నాగ్‌పూర్, సూరత్, కోయంబత్తూర్ వంటి నగరాల్లోని కొన్ని వార్డులు 24 గంటల నీటి సరఫరాలో ముందున్నాయని మనోజ్ జోషి అన్నారు.

ఇజ్రాయిలీ ఆర్మీ హత్యాకాండపై
సిపిఎం పొలిట్‌బ్యూరో దిగ్భ్రాంతి

- అమెరికాకు వంతపాడే వైఖరిని మోడీ ప్రభుత్వం వీడాలని డిమాండ్

న్యూఢిల్లీ : గాజా నగరంలో ఇజ్రాయెల్ సేనలు జరిపిన కాల్పుల్లో 112 మంది పాలస్తీనియన్లు మరణించడం, అనేక మంది గాయపడడం పట్ల సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ దాడిని తీవ్రంగా ఖండించింది. ఆకలితో మలమలమాడుతున్న ప్రజలు ఆహార ప్యాకెట్ల కోసం ఆ ప్రాంతంలోకి ప్రవేశించిన సహాయక ట్రక్కుల వద్ద గుమికూడినప్పుడు, వారిపై ఇజ్రాయిల్ సేనలు కాల్పులు జరిపి నెత్తుటేరులు పారించడం అత్యంత హేయమైన చర్య అని పొలిట్‌బ్యూరో వ్యాఖ్యానించింది. గాజాపై ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణహెూమంలో ఇప్పటివరకు 30,000 మందికిపైగా పాలస్తీనియన్లు మరణించారని పొలిట్‌బ్యూరో శుక్రవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొంది. .ఇంతటి ఘోర మారణకాండ జరిగినా భారత ప్రభుత్వం నోరు మెదపకపోవడం అత్యంత శోచనీయమని పేర్కొంది. గాజాపై జరుగుతున్న ఇజ్రాయెల్ యుద్ధంపై అమెరికాకు వంతపాడే వైఖరిని మోడీ ప్రభుత్వం విడనాడాలని పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది. భారత ప్రభుత్వం దక్షిణాఫ్రికా, బ్రెజిల్ అరబ్ దేశాల వంటి గ్లోబల్ సౌత్ దేశాలతో సమన్వయం చేసుకుని గాజాలో తక్షణ , శాశ్వత కాల్పుల విరమణ కోసం తగు యత్నాలు వెంటనే చేపట్టాలని పొలిట్‌బ్యూరో కోరింది.

కుల, మత ఆధారంగా రాజకీయాలు చేయొద్దు : ఎన్నికల కమిషన్

న్యూఢిల్లీ : ఎన్నికల ప్రచారం సమయంలో మర్యాద పాటించాలని, కుల, మత ఆధారంగా రాజకీయాలు చేయడం, ఓట్ల కోసం విజ్ఞప్తులు చేయడం కూడదని రాజకీయ పార్టీలు, వాటి నాయకులకు భారత ఎన్నికల కమిషన్ శుక్రవారం విజ్ఞప్తి చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించకూడదని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఎదుర్కొనాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం ఒక అడ్వైజరీని ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. లోక్‌సభ, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల్లో షెడ్యూల్ వస్తుందనే అంచనాలు ఉన్న సమయంలో ఇసి నుంచి అడ్వైజరీ రావడం విశేషం. కులాలు, మతాలతో సహా ఎలాంటి విభేదాలను రెచ్చగొట్టకూడదని, ఉద్రిక్తతలకు కారణమయ్యే ఎలాంటి కార్యాచరణకు ప్రయత్నించకూడదని ఇసి సూచించింది. ఓటర్లను తప్పుదోవ పట్టించకూడదని, వ్యక్తిగత దూషణలకు పాల్పడకూడదని తెలిపింది. ప్రార్థనా స్థలాలను ఎన్నికల ప్రచారానికి ఉపయోగించకూడదని తెలిపింది. మీడియాలో వార్తలుగా భ్రమించేవిధంగా ప్రకటనలు ఇవ్వవద్దని కూడా రాజకీయ పార్టీలకు స్పష్టం చేసింది. గతంలో నోటీసులు అందుకున్న స్టార్ క్యాంపెయినర్లు, అభ్యర్థులు తప్పులను పునరావృతం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇసి హెచ్చరించింది.

బెంగళూరు కెఫేలో పేలుడు
తొమ్మిది మందికి తీవ్ర గాయాలు

బెంగళూరు : కర్ణాటక రాజధాని బెంగళూరులోని ఒక కెఫేలో శుక్రవారం జరిగిన పేలుడులో తొమ్మిది మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ఆరుగురిని చికిత్స కోసం వైదేహి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విఐఎంఎస్)కు, మిగిలిన ముగ్గురిని బ్రూక్‌ఫీల్డ్ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒక మహిళ కూడా ఉన్నారని, ఆమెకు 40 శాతం గాయాలయ్యాయని బ్రూక్‌ఫీల్డ్ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదం గురించి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ ప్రాథమిక సమాచారం ప్రకారం తూర్పు బెంగళూరులోని రామేశ్వరం కెఫేలోకి మధ్నాహ్నం ఒక వ్యక్తి ఒక బ్యాగ్‌తో వచ్చాడని, టిఫెన్ చేసి బిల్లు చెల్లించిన తరువాత బ్యాగ్‌ను అక్కడే వదిలివేసి వెళ్లిపోయాడని చెప్పారు. ఈ బ్యాగ్‌లో ఉన్న ఐఇడిలతో పేలుడు సంభవించిందని భావిస్తున్నట్లు తెలిపారు.

పేలుడులో ధ్వంసమైన కెఫే

హసన్ ఇల్లు కూల్చివేత దారుణం

(మొదటిపేజీ తరువాయి)

అండగా ఉంటామని సిపిఎం ప్రతినిధి బృందం హామీ ఇచ్చింది. హసన్ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం కింద కొంత మొత్తాన్ని ఈ బృందం ఇచ్చింది. సిపిఎం ప్రతినిధి బృందంలో పార్టీ ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి కెఎం తివారీ, కార్యదర్శి వర్గ సభ్యురాలు, ఐద్వా ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి ఆశా శర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు పుష్పేంద్ర తదితరులు ఉన్నారు.

హసన్ నివాసం కూల్చివేతపై సర్వత్రా ఆగ్రహం

ఉత్తరాఖండ్‌లోని సిల్క్యారా టన్నెల్‌లో చిక్కుకున్న 41 మంది కార్మికులను రక్షించిన ర్యాట్ హోల్ మైనర్ల బృందానికి నాయకత్వం వహించిన వకీల్ హసన్ నివాసాన్ని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ కూల్చివేయడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ర్యాట్ హోల్ మైనర్లతో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన హసన్ మూడు నెలల క్రితం జాతీయ హీరోగా నిలిచాడు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీ సహా పలువురు ప్రముఖులు ఆ ఆనాడు అభినందనలతో ముంచెత్తారు.

ఫిబ్రవరి 28న వకీల్ హసన్, ఆయన భార్య షబానా ఇంట్లో లేని సమయంలో ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ (డిడిఎ) అధికారులు వారి ఇంటిని కూల్చివేశారు. తమ తల్లిదండ్రులు ఇంట్లో లేరని చెప్పినప్పటికీ వినకుండా అసభ్యంగా మాట్లాడారని వకీల్ కుమార్తె అలీజా కంటతడిపెట్టారు.. తన సోదరుడిని, తనను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారని, కూల్చివేతను అడ్డుకోవడానికి ప్రయత్నించిన తన బంధువును కొట్టారని ఆమె ఫిర్యాదు చేశారు. "చట్టబద్ధంగా ఉన్న ఇంటిని డిడిఎ బుల్డోజర్‌తో కూల్చేసింది. వృద్ధుడైన తండ్రి, ముగ్గురు పిల్లలు ఉన్న కుటుంబంతో నేను ఇప్పుడు ఎక్కడికెళ్లాలి. చనిపోవడం మినహా మరో దారి కనపడడం లేదు,. మేము సిల్క్యారా టన్నెల్‌లో 41 మందిని రక్షించాము. అందుకు ఇదా ప్రతిఫలం అని ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇంటిని ఎందుకు కూలగొట్టారో కారణం అడిగినా చెప్పలేదు. అందరినీ పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి రాత్రి ఎనిమిది గంటల దాకా ఉంచారు. నా కుమార్తెను, భార్యను అక్కడే ఉంచారు. నా కొడుకును కొట్టారని హసన్ చెప్పారు. 2012లో 33 లక్షలకు ఇల్లు కొన్నానని, దానిపై ఇంకా రూ.12 లక్షల అప్పు ఉందని అన్నారు. ఇంటిని కూల్చివేసి కుటుంబాన్ని రోడ్డున పడేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఉద్రిక్తంగా 'హోదా' నిరసన

(మొదటిపేజీ తరువాయి)

శివారెడ్డి తదితరులు ఉన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పరామర్శ

ప్రత్యేక హోదా, విభజన హామీల చట్టం అమలుపై వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు వారి విధానం ఏమిటో ప్రజలకు తెలియజేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అరెస్టయి మంగళగిరి పోలీసుస్టేషన్లో ఉన్న ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు వి.వి.లక్ష్మీనారాయణతో పాటు మరో 12 మందిని, గృహ నిర్బంధంలో ఉన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణను వి.శ్రీనివాసరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు బిజెపికి వంతపాడుతున్నాయన్నారు. బిజెపితో రాజీపడకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం, అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు. ఢిల్లీకి అఖిలపక్ష బృందాన్ని తీసుకువెళ్లాలని కోరిన నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రత్యేక హోదా, విభజన చట్టం అమలు చేయకుండా మోసం చేసిన బిజెపిని రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నించకపోవడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. అరెస్టులు పిరికిపంద చర్యని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ వేరొక ప్రకటనలో ఖండించారు. హోదా అడిగితే గృహ నిర్బంధం చేయడం ఏమిటని ప్రశ్నించారు.

ప్రభుత్వానివి చేతగాని పనులు: చలసాని శ్రీనివాసరావు

వైసిపి ప్రభుత్వానివి చేతగాని పనులని, టిడిపి, జనసేన కూడా బిజెపితో కలిసిపోయాయని, ఈమూడు పార్టీలు రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నాయని ప్రత్యేకహోదా సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు అన్నారు. ఆ పార్టీలు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెడుతున్నాయని విమర్శించారు. తనను గెలిపిస్తే ప్రత్యేక హోదా తీసుకొస్తానన్న సిఎం ఎందుకు తేలేకపోయారని ప్రశ్నించారు.

ఇచ్చిన మాట తప్పడమే రామరాజ్యమా: లక్ష్మీనారాయణ

రామరాజ్యం అంటే ఇచ్చిన మాట తప్పడమా? అని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు వివి లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. . తిరుపతి వెంకన్న సాక్షిగా ఆంధ్రప్రదేశ్‌కు పది సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామని ప్రధాని నరేంద్ర మోడీ మాట ఇచ్చి తప్పారని విమర్శించారు. విభజన హామీల సాధన కోసం ప్రజలు సన్నద్ధం కావాలని కోరారు.

చెట్లు

చెట్లు ఉంటే అందరికీ ఇష్టం
చెట్లతో ఆక్సిజన్ వస్తుంది
చెట్లతో పుస్తకాలు తయారవుతాయి
చెట్లు ఉంటే వర్షాలు వస్తాయి
చెట్ల పండ్లు తియ్యగా ఉంటాయి
చెట్లను పెంచితే ఆరోగ్యం
చెట్లను నరికితే అనారోగ్యం
అందుకే పుట్టినరోజు మొక్క నాటాలి
మొక్క పెరిగినట్లుగా మనం ఎదుగుతాము
అందుకే చెట్ల అంటే మనందరికీ ఇష్టం

- గొల్ల నవ్య,
8వ తరగతి,
జెడ్‌పిహెచ్ఎస్ హవేలీ ఘనపూర్, మెదక్ జిల్లా,
96665 91708.



దారి చూపండి

పిల్లలూ, చింటూ దగ్గర ఉన్న బాల్‌ని గోల్‌లో వేయాలి. ఏ దారి గుండా కొడితే బాల్, గోల్‌కి చేరుతుందో కాస్త దారి చూపరూ..

నేను గీసిన బొమ్మ

జి. సాక్షిత,6వ తరగతి,
పెద్ద గొట్టి ముక్కల, మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలు పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

చెత్త సేకరణ వృత్తి.. సివిల్స్‌పై ఆసక్తి ...

శారీరక శ్రమ పట్ల చిన్నచూపు ఉన్న సమాజం మనది. పైగా కొన్ని వృత్తులంటే చాలా ఏవగింపు కూడా ఉంటుంది. అలాంటి వాటిలో పారిశుధ్య నిర్వహణ ఒకటి. కానీ, ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించటమే వృత్తిగా ఉన్న ఆ కుటుంబంలో పిల్లలెవరూ ఆ పనిని తక్కువగా చూడడం లేదు. అమ్మానాన్నలతో పాటు చెత్త సేకరణలో భాగస్వాములై, ఉన్నత చదువులు చదువుతున్నారు. అలాంటి కుటుంబానికి చెందిన జయలక్ష్మి కథ అందరూ తెలుసుకోదగ్గది.

తెలంగాణ దిల్‌సుఖ్ నగర్ సింగరేణి కాలనీకి సమీపంలో తాత్కాలికంగా నిర్మించుకున్న బస్తీ అది. ఉపాధి కోసం ఉన్న ఊరును విడిచిపెట్టి పిల్లాపాపలతో ఆ కుటుంబాలు అక్కడకి చేరుకున్నాయి. తాత్కాలికంగా ఏర్పడ్డ ఆ కాలనీలో ఎక్కువ కుటుంబాలకు చెత్త సేకరణ పని ఉపాధి మార్గం. మొత్తం 20 కుటుంబాలు ఈ పనిలో ఉంటే వాళ్లల్లో సగం కుటుంబాల్లో పిల్లలు ఉన్నత చదువులు చదువుకుంటున్నారు. వారిలో గ్రూప్1 కోసం సిద్ధమయ్యేవారు కొందరైతే, ఉన్నత లక్ష్యాల కోసం అహర్నిశలు శ్రమపడుతున్న వారు మరికొందరు. అలాంటి వారిలో ఒక అమ్మాయే జయలక్ష్మి. ప్రస్తుతం డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది.

'చెత్త బండి వచ్చిందమ్మా..'

జయలక్ష్మి దినచర్య చెత్త సేకరించడంతో మొదలౌతుంది. ఉదయం 5 గంటలకే ఆమె కుటుంబం చెత్త సంచులతో ఆటోలో బయలుదేరి సలీమ్ కాలనీకి చేరుకుంటుంది. అక్కడ ఇంటింటికీ తిరిగి 400 ఇళ్లల్లో చెత్త సేకరిస్తారు. 'చెత్త బండి వచ్చిందమ్మా' అని కేకలేస్తూ జయలక్ష్మి వీధులన్నీ తిరుగుతుంది. ఈ పనిలో ఆమెతో పాటు అమ్మానాన్న, గ్రూప్1 పరీక్షలకు సిద్ధమవుతున్న అన్నయ్య, ఇంటర్ చదువుతున్న చెల్లి నిమగ్నమై ఉంటారు. ఆటో నడపడం, సంచుల్లో చెత్త వేసుకురావడం, ఆటోలో సర్దడం ఇలా ప్రతి పనీ అందరూ చేస్తారు.

మేమెప్పుడూ సిగ్గు పడలేదు..

'నేను కాలేజీ టైం వరకు పనిచేసి, ఇంటికి వచ్చేస్తాను. అన్నయ్య మాత్రం మధ్యాహ్నం వరకు ఉండి, రూమ్‌కి వెళ్లి గ్రూప్-1కి సిద్ధమవుతాడు. మా కాలనీలో మాలాగా చాలామంది పిల్లలు ఉన్నత విద్య చదువుకుంటున్నారు. మేమంతా మా అమ్మానాన్న పనుల్లో సాయంగా వెళతాం. నేనైతే 8వ తరగతి నుంచే వెళుతున్నాను. మేం చేసే పని గురించి మేమెప్పుడూ సిగ్గుపడలేదు. ఈ పని మాకు అన్నం పెట్టింది. చదువు చెప్పిస్తోంది. మా అవసరాలు తీరుస్తోంది. ఎక్కడికి వెళ్లినా నేను చెత్త ఏరుకుని చదువుకుంటున్నాను అని గర్వంగా చెబుతాను' అంటూ జయలక్ష్మి చెబుతున్నప్పుడు ఆమె మాటల్లో ఎంతో ఆత్మవిశ్వాసం కనిపించింది.

'చెయ్యి కింద పెట్టు..'

చెత్త సేకరిస్తున్న ఈ కుటుంబాలకు స్థిర ఆదాయం ఉండదు. ఇళ్లిళ్లూ తిరుగుతూ డబ్బులు సేకరించుకుంటారు. 'రూ.50 నుంచి, రూ.150 ఇవ్వడానికి కూడా కొంతమంది నానాయాగీ చేస్తార'ని జయలక్ష్మి చెబుతోంది. 'అమ్మగారు, చెత్త డబ్బులు ఇవ్వండి..', 'అయ్యగారూ, చెత్త డబ్బులు ఇవ్వండి.. 'ఆంటీ.. అంకుల్, చెత్త డబ్బులు ఇవ్వండి..' పలుకు ఏదైనా చేయి చాచి డబ్బులు అడగాల్సిందే. ఉన్నత విద్య చదువుతున్న ఈ పిల్లలు తాము చేసిన పనికి డబ్బులు అడిగేందుకు ఏమాత్రం సిగ్గుపడరు. కానీ.. 'మేం ఉదయమే చెత్త సేకరణకు వెళ్లిపోతాం. ఇళ్లల్లో నుంచి చెత్త సేకరించేటప్పుడు, మమ్మల్ని ముట్టుకోకుండా దూరంగా చేయి వుంచి సంచులు అందిస్తారు. డబ్బులు ఇచ్చేటప్పుడు కూడా 'చెయ్యి కింద పెట్టు' అని పడేసినట్లు డబ్బులు ఇస్తారు. మేము స్నానం చేయలేదని, శుభ్రంగా లేమని అలా చేస్తున్నారని నేను అనుకోను. మాలాంటి వాళ్లపై అనాదిగా పేరుకుపోయిన వివక్షే ఇది' అంటున్న జయలక్ష్మి చదువులోనే కాదు, సామాజిక అంశాలపై పోరాడడంలోనూ ముందుంటుంది.

అమెరికా పర్యటనలో..

సామాజిక చైతన్యంలో చురుకైన పాత్ర

చెత్త సేకరణ, కాలేజీకి వెళ్లడంతో పాటు కాలనీలో నీళ్లు రాకపోయినా, వీధి దీపాలు వెలగకపోయినా, రోడ్లు బాగోలేకపోయినా పోరాడేందుకు జయలక్ష్మే ముందుంటుంది. బస్తీ పిల్లలు చదువుకోవాలని అధికారులతో మాట్లాడి, తమ కాలనీతో పాటు ఓ ఇరవై కాలనీల్లో అంగన్వాడీ కేంద్రాలను సాధించుకుంది. 'బస్తీలో పిల్లలకు చదువు విలువ తెలియాలి. నాకు మా నాన్న చెప్పాడు కాబట్టే ఎంత కష్టమైనా చదువుకున్నాను. మరి ఆ పిల్లలకు ఎవరు చెబుతారు? అందుకే వాళ్ల కోసం పోరాడాను.. సాధించాను' అంటున్న జయలక్ష్మి సాయంత్రాలు బస్తీ పిల్లలకు ట్యూషన్లు చెబుతూ విద్యతో పాటు బాలల హక్కులు, నెలసరి శుభ్రత, పర్యావరణ పరిశుభ్రత వంటి అంశాలపై చైతన్యం కలిగిస్తోంది.

కుటుంబ సభ్యులతో జయలక్ష్మి

జయలక్ష్మి చొరవ చూసి స్థానికంగా ఉండే ఓ స్వచ్ఛంద సంస్థ తమ కార్యాకలాపాల్లో భాగం చేసింది. అలా ఆ సంస్థ ఇచ్చిన ప్రోత్సాహంతో జయలక్ష్మి ప్రపంచ స్థాయిలో ఆ సంస్థ నిర్వహించే చిల్డ్రన్ పార్లమెంట్‌కు హైద్రాబాద్ విభాగ ప్రధానిగా కూడా పనిచేసింది. ఆన్‌లైన్ సమావేశాల్లో పాల్గొని దేశ, విదేశీ చిన్నారులతో ముచ్చటించేది. సమస్యలపై చర్చించేది.

చెత్త బండి వర్సెస్ అమెరికా

జయలక్ష్మి స్ఫూర్తి గాథ ఇంకా వుంది. గతేడాది యునైటెడ్ స్టేట్స్- ఇండియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (యుఎస్ఐఇఎఫ్) వారి 'గాంధీ-కింగ్ ఎక్స్ఛేంజ్ ఇనిషియేటివ్' స్కాలర్‌షిప్ పొందిన ప్రతిభావంతురాలు జయలక్ష్మి. మన దేశం నుంచి 4 వేల అప్లికేషన్లు వెళితే అందులో 10 మందిని మాత్రమే ఎంపిక చేశారు. వారిలో జయలక్ష్మి ఉంది. ఈ అవకాశంతో అమెరికా వెళ్లి రెండు వారాల పాటు మార్టిన్ లూథర్ కింగ్ మార్గంలో ప్రజా ఉద్యమాలు ఎలా నిర్వహించాలో అధ్యయనం చేసి వచ్చింది.

అవార్డులు, ప్రశంసలు..

ఆనోటా ఈనోటా జయలక్ష్మి ప్రతిభ వ్యాపించి ఆమెకు ఎన్నో అవార్డులు, ప్రశంసలు తీసుకొస్తోంది. 2022లో మహిళా దినోత్సవ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నుంచి శక్తివంత మహిళ అవార్డును అందుకుంది. 2021లో బ్రిటీష్ హై కమిషన్ నుంచి 'డే ఆఫ్ ద గర్ల్' అవార్డులో ద్వితీయ స్థానంలో నిలిచింది. అదే సంవత్సరం ఢిల్లీకి చెందిన 'టేల్ ఆఫ్ హ్యూమన్ కైండ్' నుంచి 'ఛేంజ్ మేకర్' అవార్డును అందుకుంది. భవిష్యత్తులో సివిల్స్ రాసి, ఐఎఎస్ కావాలన్న ఉన్నత లక్ష్యంతో ముందుకెళుతున్న జయలక్ష్మి, తన ప్రయాణంలో విజయం సాధించాలని మనమూ కోరుకుందాం.

- జ్యోతిర్మయి

Branch/Cadre	Vacancies*	Gender
General Service [GS (X)]	50	Men and Women (maximum of 15 vacancies for women)
Pilot	20	Men and Women (maximum of 06 vacancies for women)
Naval Air Operations Officer(NAOO)	18	Men and Women (maximum of 05 vacancies for women)
Air Traffic Controller(ATC)	08	Men and Women
Logistics	30	Men and Women (maximum of 09 vacancies for women)
Naval Armament Inspectorate Cadre(NAIC)	10	Men and Women
Education	18	Men and Women
Engineering (General Service)	30	Men and Women (maximum of 09 vacancies for women)
Electrical (General Service)	50	Men and Women (maximum of 15 vacancies for women)
Naval Constructor	20	Men and Women

విజేత పుణేరి పల్టన్స్

- ఫైనల్లో హర్యానా స్టీలర్స్‌పై గెలుపు
- ముగిసిన ప్రో కబడ్డీ సీజన్-10 పోటీలు
- 12వ స్థానంలోనే తెలుగు టైటన్స్

హైదరాబాద్: ప్రో కబడ్డీ సీజన్-10 టైటిల్‌ను పుణేరి పల్టన్స్ తొలిసారి కైవసం చేసుకుంది. గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శుక్రవారం ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్లో పుణేరి జట్టు 28-25పాయింట్ల తేడాతో హర్యానా స్టీలర్స్‌పై విజయం సాధించింది. పుణేరి కెప్టెన్ అస్లామ్ ముస్తఫా(4పాయింట్లు) ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చగా.. పంకజ్ మోహిత్(9పా) ?, మోహిత్ గోయట్(5) రైడ్‌లో సత్తా చాటారు. ఇక గౌరవ్ ఖత్రి(4) ట్యాకిల్స్‌లో రాణించాడు. హర్యానా జట్టులో శివమ్(6)రైడ్‌లో సత్తా చాటగా.. వినయ్(3), ఆశీశ్(2) ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచారు. పుణేరి జట్టు ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చగా.. హర్యానా జట్టు ట్యాకిల్స్‌లో ఆశించినస్థాయిలో రాణించలేకపోయింది. సీజన్-10లో పుణేరి జట్టు ఆడిన 22మ్యాచుల్లో 17గెలిచి కేవలం 2మ్యాచుల్లో మాత్రమే ఓటమిపాలైంది. మరో మూడు మ్యాచ్‌లను టై చేసుకొని 96పాయింట్ల అగ్రస్థానంలో నిలిచింది. సెమీస్‌లో దబాంగ్ ఢిల్లీ, జైపూర్ జట్లు నిష్క్రమించగా.. డిఫెడింగ్ ఛాంపియన్ జైపూర్ జట్టును 5వ స్థానంలో నిలిచి నాకౌట్‌కు చేరి హర్యానా జట్టు చిత్తుచేసి ఫైనల్‌కు చేరింది. ప్రో కబడ్డీ సీజన్-10 గతేడాది డిసెంబర్ 2న ప్రారంభమై, మార్చి 1న జరిగిన ఫైనల్‌తో ముగిసింది. మొత్తం 70 రోజులపాటు 132 మ్యాచ్‌లు జరిగాయి. ఈ సీజన్‌లో మొత్తం 12జట్లు పాల్గొనగా.. ఒక్కో టీమ్ లీగ్ స్టేజ్‌లో 22 మ్యాచ్‌లు ఆడింది. అందులో 11 సొంత మైదానంలో, 11మ్యాచ్‌లు ప్రత్యర్థుల మైదానాల్లో జరిగాయి. ఇక తెలుగు టైటాన్స్ జట్టు ఈ సీజన్‌లోనూ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. కెప్టెన్ పవన్ షెహ్రావత్‌పై గంపెడాశలు పెట్టుకున్నా ప్రయోజనం లేకపోయింది. ఈ సీజన్‌లో ఆడిన 22 మ్యాచుల్లో 19 ఓడి, కేవలం రెండు మ్యాచుల్లో గెలిచింది. చివరి మ్యాచ్‌ను టై చేసుకొని 12వ స్థానంలో నిలిచింది.

ప్రైజ్‌మనీ..

విజేత(పుణేరి పల్టన్స్) : రూ.3కోట్లు
రన్నరప్(హర్యానా స్టీలర్స్): రూ.1.80కోట్లు
3, 4స్థానాలు : రూ.90లక్షలు(ఒక్కో జట్టుకు)
5, 6 స్థానాలు : రూ.45లక్షలు(ఒక్కో జట్టుకు)

గ్రేస్ హారిస్ ధనా ధన్..

- గుజరాత్ జెయింట్స్ మహిళలపై యుపి వారియర్స్ ఘన విజయం
- మహిళల ప్రిమియర్ లీగ్

బెంగళూరు: మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో యుపి వారియర్స్ మహిళల జట్టు మరో విజయాన్ని నమోదు చేసుకుంది. శుక్రవారం గుజరాత్ జెయింట్ నిర్దేశించిన 143పరుగుల లక్ష్యాన్ని కేవలం 4వికెట్లు కోల్పోయి 15.4ఓవర్లలోనే ఛేదించింది. గ్రేస్ హారిస్(60నాటౌట్; 33బంతుల్లో 9ఫోర్లు, 2సిక్సర్లు) ధనాధన్ ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్‌ను ముగించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన యుపి వారియర్స్ బ్యాటర్స్ మరోసారి నిరాశపరిచారు. గత రెండు మ్యాచ్‌ల్లో 120పరుగులు తంటాలు పడ్డ ఆ జట్టు శుక్రవారం యుపి వారియర్స్‌పై నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్లు కోల్పోయి 142పరుగులే చేసింది. 26 బంతుల్లో 4 బౌండరీలు, ఓ సిక్సర్ సాయంతో 35 పరుగులు చేసిన ఫొబె లిచ్‌ఫీల్డ్ ఆ జట్టులో టాప్ స్కోరర్. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్‌కు శుభారంభమే దక్కింది. లారా వోల్వార్ట్ (26 బంతుల్లో 28, 4 ఫోర్లు) రాణించడంతో 5 ఓవర్లలోనే 40 పరుగులు చేసింది. వోల్వార్ట్ ధాటిగా ఆడినా కెప్టెన్ బెత్ మూనీ(16) మాత్రం ఆచి తూచి ఆడింది. వన్ డౌన్‌లో వచ్చిన హర్లీన్ డియోల్.. 24 బంతులాడి 18 పరుగులే చేసింది. 13 ఓవర్లలో 83 రన్స్‌కు 3 వికెట్లు కోల్పోయిన గుజరాత్‌ను ఆష్లే గార్డ్‌నర్ (17 బంతుల్లో 30, 4 ఫోర్లు, సిక్సర్) , ఫొబె లిచ్‌ఫీల్డ్ ఆదుకున్నారు. నాలుగో వికెట్‌కు వీరిద్దరూ 52 పరుగులు జోడించారు. ఆఖర్లో స్కోరును పెంచే క్రమంలో వీరిద్దరూ ఔటవ్వడంతో నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 142 పరుగులకే పరిమితమైంది. యూపీ స్పిన్నర్ సోఫీ ఎక్లేస్టోన్‌కు మూడు, గైక్వాడ్‌కు ఒక వికెట్ దక్కాయి. ఛేదనలో యుపి ఓపెనర్, కెప్టెన్ హీలీ(33), దీప్తి(17)కి తోడు హారీస్ అర్ధశతకంతో మెరిసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ హారిస్‌కు లభించింది.

స్కోర్‌బోర్డు(సంక్షిప్తం)..

గుజరాత్ జెయింట్స్: 142/5(20 ఓవర్లలో)
లిచ్‌ఫీల్డ్ 35, గార్డినర్ 30; ఎక్లేస్టోన్(3/20), గైక్వాడ్(1/33)
యుపి వారియర్స్:143/4 (15.4ఓవర్లలో)
హారిస్(60నాటౌట్), హీలీ(33); తనూజ(2/23)

ఐర్లాండ్ ఆరేళ్లకు...

టెస్టుల్లో తొలి విజయం

ఆఫ్ఘన్‌తో ఏకైక టెస్ట్‌లో గెలుపు

అబుదాబి: ఆరేళ్ల క్రితం టెస్టు హోదా పొందిన ఐర్లాండ్ జట్టుకు ఊరట లభించింది. రెడ్‌బాల్ క్రికెట్‌లో తొలి విజయాన్ని అందుకుంది. ఆఫ్ఘనిస్తాన్‌తో అబుదాబిలోని టోలరెన్స్ ఓవల్ వేదికగా జరిగిన ఏకైక టెస్టులో ఆండ్రూ బల్బిర్నీ సారథ్యంలోని ఐర్లాండ్ జట్టు ఆరు వికెట్ల తేడాతో ఆఫ్ఘనిస్తాన్‌పై ఘన విజయాన్ని సాధించింది. ఆఫ్ఘనిస్తాన్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 218పరుగులకు ఆలౌట్ కావడంతో ఐర్లాండ్ జట్టు 111పరుగుల లక్ష్యాన్ని ఛేదించాల్సి వచ్చింది. ఆ లక్ష్యాన్ని ఐర్లాండ్ జట్టు కేవలం 4వికెట్లు కోల్పోయి ఛేదించి సరికొత్త చరిత్ర సృష్టించింది. అబుదాబి వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో ఆఫ్ఘన్ 155 పరుగులు చేయగా.. ఐర్లాండ్ 263 పరుగులు చేసింది. దీంతో ఐర్లాండ్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 108 పరుగుల ఆధిక్య లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ 218 పరుగులకే పరిమితమవడంతో ఐర్లాండ్ 111 పరుగుల లక్ష్యం ఛేదించాల్సి రాగా.. 13 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన ఐర్లాండ్‌ను బల్బిర్నీ (56నాటౌట్; 96 బంతుల్లో, 5ఫోర్లు) వికెట్ కీపర్ బ్యాటర్ లొర్కన్ టక్కర్ (27నాటౌట్, 57 బంతుల్లో, 2ఫోర్లు) విజయతీరానికి చేర్చారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68